# ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com

## నిజామాబాద్

గురువారం 24 ఆగస్టు 2017




20



ఆంధ్రజ్యోతి ఫోకస్

# నీలి విప్లవానికి.. వరుణ గండం

ఈ యేడు నీలి విప్లవానికి నీటి గండం ఏర్పడింది. వర్షాలు కురువక నేటికీ చెరువుల్లోకి నీరు రానందునా.. చేపపిల్లలు వదిలే కార్యక్రమానికి బ్రేక్ పడింది. సగం వర్షాకాలం గడిచిపోయినా, జిల్లాలో ఇప్పటి వరకు ఒక్క చెరువులో కూడా చేపపిల్లలను వదలలేదు. అదును దాటిపోతుండడంతో మత్స్యకారుల్లో ఆందోళన మొదలైంది. జిల్లాలోని ఆర్మూర్, నిజామాబాద్, డివిజన్‌లో ఒక్క చెరువులో కూడా నీరు లేదు. గత శనివారం కురిసిన వర్షం వల్ల బోధన్ డివిజన్‌లోని కొన్ని చెరువుల్లోకి మాత్రమే నీరు వచ్చింది.

.7లో



- వర్షాల్లేక నిండని చెరువులు
- చెరువుల్లో వదలని చేపపిల్లలు
- అదునుదాటుతోందని మత్స్యకారుల ఆందోళన



10

# గ్రిడ్ ప్రారంభానికి.. త్వరలో కేసీఆర్ రాక

డిచ్‌పల్లి మండలంలోని మిట్టాపల్లి గ్రామ శివారులో 765 కేవీ పవర్‌గ్రిడ్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు 99 శాతం పూర్తయ్యాయి. సెప్టెంబర్ 2వవారంలో సబ్‌స్టేషన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావ్, కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి పియూష్‌గోయల్ ప్రారంభించనున్నారు. ఇప్పటికే పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా గ్రిడ్ అనుసంధాన ప్రక్రియను పూర్తిచేసింది.



20

# గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కృషి

- టీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తోంది
- చెరకు రుణమాఫీ రూ. కోటి 25లక్షలు అందేలా చూస్తా
- జిల్లా పర్యటనలో ఎంపీ కల్వకుంట్ల కవిత

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కవిత

# పెద్దాసుపత్రికి ఖాళీల జబ్బు!

ఆంధ్రజ్యోతి విజిట్

పెద్దాసుపత్రికి ఖాళీల జబ్బు పట్టింది. రోగులకు మెరుగైన వైద్యసేవలందించేందుకు కోట్లు ఖర్చు పెట్టినా ఫలితం లేకుండా పోతోంది. ఆస్పత్రికి రోజురోజుకూ రోగుల తాకిడి ఎక్కువవుతూనే ఉంది. కానీ ఆస్పత్రిలోని కీలక విభాగాల్లో సిబ్బంది కొరత ఉండడంతో ఉన్న సిబ్బందికి పనిభారం పెరుగుతోంది. దీంతో రోగులకు సరైన సేవలు అందక అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఏడంతస్తుల మేడలో అన్ని వసతులు కల్పించినా ఖాళీలు భర్తీ కాక పరికరాలు మూలన పడుతున్నాయి. చివరకు సెంట్రల్ ఆక్సిజన్ యూనిట్ కూడా పనిచేసే పరిస్థితులు లేవు. సీఎం కేసీఆర్ దగ్గర నుంచి ఆరోగ్య శాఖ మంత్రి వరకు హామీలు ఇచ్చినా.. ఖాళీలు భర్తీ కావడం లేదు. రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు.






- జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సిబ్బంది కరువు
- పోస్టులు భర్తీ కాక రోగులకు ఇబ్బందులు
- ఉన్న సిబ్బందిపై పెరిగిన పనిభారం
- కోట్లు ఖర్చుపెట్టినా ఉపయోగపడని పరికరాలు
- రోగులు పెరుగుతున్నా కీలక విభాగాల్లో అందని సేవలు

7

## ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

# సేవా మార్గమే లక్ష్యం..

● సురేష్ ఆత్మరాం మహరాజ్,
చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు,
సంజీవని హనుమాన్ ఆశ్రమ వ్యవస్థాపకుడు



ప్రజల్లో కనుమరుగవుతున్న భక్తిభావాన్ని పెంపొందించేందుకు సంజీవని ఆశ్రమాన్ని స్థాపించాం. జీవితం మనిషి సాధించేవి మంచి, చెడు మాత్రమే. అందుకని నేను సంపాదించే సంపాదన లో కొంతభాగం సేవ కార్యక్రమాలకు వినియోగిస్తున్నాను. సేవా మార్గమే లక్ష్యంగా కృషి చేస్తున్నాను. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని సంజీవని హనుమాన్ ఆశ్రమ వ్యవస్థాపకుడు, చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సురేష్ ఆత్మరాం మహరాజ్ 'ఆంధ్రజ్యోతికి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

**ఆంధ్రజ్యోతి:** బోధన్ పట్టణ శివారులో సంజీవని హనుమాన్ ఆశ్రమాన్ని ఏ ఉద్దేశ్యంతో ప్రారంభించారు? మందిరంలో ఎన్ని అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ఉంది?

**అర్చకుడు:** బోధన్ పట్టణ పరిసరాలే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో కనుమరుగవుతున్న భక్తిభావాన్ని పెంపొందించేందుకు ఈ ఆశ్రమాన్ని స్థాపించాం. 2014సంవత్సరం మే మాసంలో ఏడు అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించాం. పెద్దఎత్తున వారం రోజుల పాటు యజ్ఞ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని ప్రతిష్టించాం.

**ఆంధ్రజ్యోతి:** ఆశ్రమంలో వేద పాఠశాల ప్రారంభిస్తారని సమాచారం? నిజమేనా? ఇంకా ఎలాంటి అభివృద్ధి చేయనున్నారు?

**అర్చకుడు:** హిందూ సమాజానికే ఈ ఆశ్రమం ఆదర్శంగా నిలవానే లక్ష్యంగా ఆశ్రమాన్ని స్థాపించాం. అంతే కాకుండా ఆశ్రమంలో వేదపాఠశాల, వేడుకలు నిర్వహించేందు కు ఫంక్షన్ హాలును సైతం నిర్మించే కృషి చేస్తున్నాం. ఈ ఆశ్రమం ద్వారా ఇతర ఆలయాలకు సహకారాలు అందేలా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** ఈ మధ్యకాలంలో మీరు సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించారు?ఎందుకని.?

**అర్చకుడు:** జననం, మరణం వీటి మధ్యలో ఉన్నదే జీవితం. జీవితం మనిషి సాధించేవి మంచి, చెడు మాత్రమే. అందుకని నేను సంపాదించే సంపదనలో కొంతభాగం సేవా కార్యక్రమాలను వినియోగిస్తున్నాను. ఆశ్రమం ఆధ్వర్యంలో భక్తి ప్రవచన సదస్సులు నిర్వహించడంతో పాటు ఆసుపత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు ఇప్పటి వరకు చేశాం. ఇక ముందు మరిన్ని సేవలను చేపట్టేందుకు కృషి చేస్తున్నాను. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి.

**ఆంధ్రజ్యోతి::** మీకు శిష్యులతో పాటు భక్తుల సంఖ్య సైతం ఎక్కువ ఉంది? వారితో ఎలా వ్యవహరిస్తారు?

**అర్చకుడు:** నాకు శిష్యులతో పాటు భక్తులు సైతం చనువుగా ఉంటారు. సాధారణ స్నేహితుడితో ఉండే విధంగా నాతో కలివిడి ప్రతి ఒక్కరూ ఉంటారు. అదే విధంగా నా ప్రవర్తన ఉంటుంది. నా వద్దకు వచ్చే భక్తులను సంతృప్తిపర్చడమే నా కర్తవ్యంగా భావిస్తాను. నాకు అన్ని తెలుసని భక్తులను మోసగించడం తప్పు. దీనికి నేను దూరంగా ఉంటాను. అందుకే భక్తులను ఆదరిస్తున్నారు.

**ఆంధ్రజ్యోతి:** సంజీవని హనుమాన్ ఆశ్రమం దినదినా భివృద్ధి చెందుతుంది? ఎవరైనా దాతలు ముందుకు వస్తున్నారా?

**అర్చకుడు:** ఎవరో వస్తారు ఏదో చేస్తారన్న నమ్మకంతో ఆశ్రమాన్ని స్థాపించలేదు. ఎంతోమంది భక్తులు తమ సహాయ, సహకారాలు అందించడంతో సంజీవని హనుమాన్ ఆశ్రమం దినదినాభివృద్ధి చెందుతుంది. ఆలయం పరిసర ప్రాంతాలు ప్రశాంతంగా ఆహ్లాదాన్ని పంచే ఆలయ ప్రాంగణంలో యాగశాల, అతిథి భవనం, ఇతర అన్ని రకాల వసతులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశాం దాతల సహకారం సైతం మరువలేనిది. **- బోధన్ టౌన్**

# గణ పత్రం.. పర్యావరణ మిత్రం!



**మీ కోసం**

● గణపతి పూజలో 21 పత్రాలు
● అన్నింటిలోనూ ఔషధ గుణాలు

**దేవతల్లో ప్రథమ పూజలందుకునేది వినాయకుడే. గణపతి పూజల్లో వినియోగించే పత్రాలన్నీ ఔషధ గుణాలు కలిగినవే. కరిముఖున్ని భక్తులు 21 రకాల పత్రాలతో కొలవడం ఆనవాయతీ. సహజంగా వినాయక చవితికి రెండు, మూడు రోజుల ముందు నుంచే పత్రాల సేకరణకు భక్తులు సిద్ధమవుతారు. ఈ క్రమంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించే పూజల్లో వినియోగించే పత్రాలు, అందులోని ఔషధ గుణాలు ఒక్కసారి తెలుసుకుందాం..**

**-ఆర్మూర్ అర్బన్**

● **గరిక :** గ్రామీణ ప్రాంతాల్లో గరిక ఎక్కువగా లభిస్తుంది. అష్టోత్తర శతనామాలతో విఘ్నేశ్వర పూజ చేసిన మరుసటి రోజు ఆ గరిక మొదళ్లను తుంచి వాటిని వేయించి, పిల్లలకు తినిపిస్తే వారిలో జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

● **జిల్లేడు :** జిల్లేడును అర్కపత్రం అని కూడా అన్నారు. 41 రోజులు తెల్ల జిల్లేడుతో పూజలు చేస్తే సత్ఫలితాలు ఉంటాయి. జిల్లేడు పాము, తేలు విషాలను హరిస్తుంది.

● **మాచి పత్రం :** దీని కాషాయం దద్దర్లను తగ్గిస్తుంది. తల నొప్పులు, వాతాన్ని నివారిస్తుంది.

● **బృహతీ పత్రం :** దీనిని వాకుడాకు అంటారు. ఒక రకమైన ముళ్ల చెట్టు. శ్లేష్మం, క్షయం, ఉబ్బసం, దగ్గును తగ్గిస్తుంది.

● **బిల్వ పత్రం :** దీన్ని మారేడు, బిలిబిత్తిరి అనే పేర్లతో పిలుస్తారు. బిల్వ పత్రం త్రిదళం శివుడికి ప్రీతి పాత్రమైంది. దీని పండ్ల గుజ్జు బంక విరోచనాలను తగ్గిస్తుంది.

● **దుద్దూర పత్రం :** దీనిని ఉమ్మెత్త ఆకు అంటారు. నల్ల ఉమ్మెత్త చాలా శ్రేష్టమైంది. వీటి ఆకులకు ఆముదం రాసి దీపపు సెగ చూపి గడ్డలపై రుద్దితే అందులోని చీము కారిపోతుంది. లైంగిక పరమైన వ్యాధులనూ నివారిస్తుంది.

● **బదిరీ పత్రం :** దీనికి రేగి ఆకు అంటారు. జీర్ణకోశ వ్యాధులను నివారిస్తుంది. రక్త దోషాలను హరిస్తుంది.

● **ఆపామార్గ పత్రం :** దీనిని ఉత్తరేణి అంటారు. పంటి జబ్బు లకు మంచి మందుగా పనిచేస్తుంది.

● **తులసీ పత్రం :** జీర్ణ వ్యాధులను తగ్గిస్తుంది.

● **చూత పత్రం :** దీన్ని మామిడాకు అంటాం. మేహ కారపు మంటలను, రక్త అతిసారం తొలగిస్తుంది.

● **కర వీర పత్రం :** గన్నేరు ఆకు అంటారు. కణతులను కరిగిస్తుంది. జంతు విషాలను విరగ్గొడుతుంది.

● **విష్ణు క్రాంత :** ఇది ఒక రకమైన గడ్డి. నేలపై పాకుతూ విస్తారంగా పెరుగుతుంది. కాషాయం పైత్య జ్వరాలకు, రొమ్ము పడిశం, దగ్గు, ఉబ్బసం తగ్గుతుంది.

● **దాడిమీ పత్రం :** దీన్ని దానిమ్మ ఆకు అంటారు. నీళ్ల విరోచనాలు, నోటిపూత, జీర్ణకోశ వ్యాధుల నివారణకు వాడుతారు.

● **దేవదారు పత్రం :** వీటి ఆకులతో కాచిన తైలం కళ్లకు చలువ చేస్తుంది.

● **మరువక పత్రం :** మరువం అంటారు. జీర్ణ శక్తిని పెంపొందించి ఆకలిని పుట్టిస్తుంది. జుట్టు రాలడాన్ని అరికడుతుంది.

● **సింధూర పత్రం :** వావిలాకు అటారు. దీని కాషాయం జ్వరాలు, కీళ్ల నొప్పుల తగ్గుదలకు ఉపయోగిస్తారు.

● **జాజి ఆకులు :** వాతం, పైత్యం, నోటి పూత, చర్మరోగాలు, గవద బిళ్లల నివారణకు వాడుతారు.

● **గండకీ పత్రం :** కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లోనే దొరుకుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది.

● **శమీపత్రం :** దీనినే జమ్మి ఆకు అంటారు. కఫాన్ని హరిస్తుంది. కుష్టు వ్యాధి నివారణకు ఉపయోగపడుతుంది.

● **అశ్వత్థ పత్రం :** దీనిని రావి ఆకు అంటారు. జ్వరాలు, నోటి పూత, ఆస్తమాను తగ్గిస్తుంది.

● **అర్జున పత్రం :** దీన్ని మద్ది ఆకు అంటారు. మలాశయ దోషాలకు మందుగా ఉపకరిస్తుంది.

## బోనాలతో అమ్మవారికి మొక్కులు..

**ఆధ్యాత్మికం**



కొలువుదీరిన రాజరాజేశ్వరీ అమ్మవారు

**బోధన్‌టౌన్:** బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ ప్రాంతంలో కొలువుదీరిన శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతిఏటా శక్కర్‌నగర్ ప్రాంత వాసులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. సికింద్రాబాద్ మహంకాళి జాతర బోనాల తర్వాతే ఇక్కడ బోనాలను అమ్మవారికి సమర్పించడం ప్రత్యేకతగా చెప్పకోవచ్చు. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ నెలకొల్పిన అనంతరం నిర్మించిన రాజరాజేశ్వరి ఆలయంలో కొలువుదీరిన అమ్మవారి దివ్య రూపం నయనానందాన్ని కలగజేస్తుంది. అమ్మవారికి మనస్ఫూర్తిగా పూజలు నిర్వహిస్తే అనుకున్న కోర్కెలు తీరుతాయన్నది ఇక్కడి ప్రజల విశ్వాసం.

**లీడర్ వాయిస్**

## రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న మంత్రి పోచారం

దొడ్లరవీందర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ డివిజన్ నాయకులు, బోధన్



**బోధన్‌టౌన్:** జిల్లాలో రైతుల సంక్షేమాన్ని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి విస్మరిస్తున్నారు. సింగూరు జలాలను నిజాంసాగర్‌కు విడుదల చేయించి సాగర్ ఆయకట్టు రైతులు ఆదుకోవాల్సిన మంత్రి పంటలు ఎండుతున్న పట్టించుకోలేదు. ఇటీవల వర్షాలు కురియడంతోనే రైతులకు పంటలు దక్కాయి. లేకపోతే రైతుల పంటల పరిస్థితి ఏమిటో ప్రభుత్వపెద్దలే సమాధానం చెప్పాలి. ఇప్పటికైన రాబోయే రబీ పంటను దృష్టిలో పెట్టుకుని వెంటనే సింగూరు జలాలను నిజాంసాగర్ ప్రాజెక్టును నింపాలి.

# రాగి కోసం ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసం

- గుర్తు తెలియని దొంగల చేతివాటం
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో రైతన్నలు




దొంగలు ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు సబ్‌స్టేషన్‌లో ఉన్న దృశ్యం

**డిచ్‌పల్లి:** నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వాటిలో ఉండే రాగి కోసమే గుర్తు తెలియని దొంగలు ఈ దారుణానికి ఒడికడుతున్నారు. నెల రోజుల వ్యవధిలో 20 ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకావడమో, ధ్వంసం కావడమో జరిగాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ఆరెపల్లి, బర్ధిపూర్, ధర్మారం, మెంట్రాజ్‌పల్లి, గొల్లపల్లి గ్రామాల పరిధిలోని పొలాల్లో రాత్రి వేళల్లో ఈ ఘటనలు జరుగుతున్నాయి. దుండగులు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని విలువైన రాగి తీగలను చోరీ చేస్తున్నారు. ప్రధానంగా రోడ్డుపక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లనే దొంగలు లక్ష్యం చేసుకుని ధ్వంసం చేస్తున్నారు. వరుస ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం కావడంతో పొలాలకు సాగు నీరు అందించే మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులుపడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తుకెళ్లిన దొంగలు మళ్లీ రంగంలోకి దిగినట్లు ఉన్నారని పలువురు రైతులు 'ఆంధ్రజ్యోతి'తో వాపోయారు. ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసంపై డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు కూడా చేశారు.చోరులు మహారాష్ట్రకు చెందినవారా? లేక జిల్లాకు చెందిన వారేనా? అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విద్యు త్ సరఫరా లేని సమయంలోనో, లేకపోతే సరఫరా ఉన్నా.. ట్రాన్స్‌ఫార్మర్లపై అవగాహన ఉన్న వారే ఈ అఘాయిత్యానికి పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసం గురించి విద్యుత్ శాఖ అధికారులు నోరు మెదపడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో బిగించడంలో కూడా ఆ శాఖ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. కిలో రూ.500 విలువ చేసే రాగి కోసం దుండగులు దాదాపు రూ.25 వేలు విలువ చేసే ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు.

**పోలీసుల అదుపులో నలుగురు?**

ట్రాన్స్‌ఫార్మర్‌లను ధ్వంసం చేసి రాగి తీగను, ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్‌ను చోరీ చేస్తున్నారన్న అనుమానంతో నలుగురిని డిచ్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన వీరు 30 ట్రాన్స్‌ఫార్మర్‌లను ధ్వంసంచేసినట్లు తెలిసింది. ముఠాలో సభ్యుల వివరాలు రాబడుతున్నట్లు సమాచారం.

## మైనార్టీ పాఠశాలల్లో గులాబీ జోక్యంపై విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

**రుద్రూరు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో గులాబీ నేతల జోక్యంపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించారు. గత సంవత్సరం కోటగిరి మండల కేంద్రానికి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరైంది. అయితే ఏడాది పాటు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ల మధ్య ఎలాగో అలా నడిచింది. సరైన భవనం లేకపోవడంతో ఇటీవల రుద్రూరు మండలం అంబం(ఆర్) గ్రామ పంచాయతీ పరిధిలోని సంస్కార్ ఆశ్రమంలోకి కోటగిరి మైనారిటీ గురుకుల పాఠశాలను మార్చారు. దీంతో ఇక్కడ కూడా కొన్ని రోజులుగా అధికార పార్టీ నాయకుల జోక్యం అధికమైంది. వారి ఒత్తిడి భరించలేక ప్రిన్సిపాళ్లు రాజీనామాలు చేసి వెళ్లిపోయారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో మైనారిటీ గురు కులాలకు గులాబీ రంగు అనే శీర్షికన శనివారం కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించి మైనారిటీ రెసిడెన్షియల్ అధికారి వోఎస్‌డీ ముస్తాఫా బుధవారం పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఒత్తిళ్లకు తలొగ్గకుండా పని చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజన, విద్య అందించాలని స్పష్టం చేశారు.

## ఇక వాహనాల రిజిష్ట్రేషన్‌కూ 'ఆధార్'

- టీటీవో వెంకటేశ్వర్ రెడ్డి

**నిజామాబాద్ రూరల్:** ఇకపై వాహనాల రిజిష్ట్రేషన్‌కు ఆధార్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని, లేకుంటే వాహనాల రిజిష్ట్రేషన్ చేయబోమని జిల్లా రవాణాశాఖ అధికారి డి.వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో వాహనాలకు యాజమాన్య బదిలీలు జరపాలన్నా, కొత్త వాహనాలు తమ పేరున రిజిష్ట్రర్ చేసుకోవాలన్నా నేరుగా రవాణా శాఖ కార్యాలయంలో చేసుకునే వీలు ఉండేదన్నారు. అయితే ప్రభుత్వం కొత్తగా జారీచేసిన సర్క్యులర్ ప్రకారరం వాహనదారుడు తప్పనిసరిగా ఆధార్‌ను అనుసంధానం చేయాల్సి ఉంటుందని తెలిపారు. వాహనాలను రిజిష్ట్రేషన్ చేసుకోవడానికి వాహనదారులు నేరుగా రవాణా కార్యాలయం ద్వారానే పొందవచ్చని తెలిపారు.ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని సూచించారు.

## నేటి నుంచి వర్సిటీలో రెండో దశ కౌన్సెలింగ్

**డిచ్‌పల్లి:** తెలంగాణ విశ్వవిద్యాలయంలో వివిధ సబ్జెక్టుల్లో ప్రవేశానికి రెండోదిశ కౌన్సిలింగ్ ఈనెల 24 నుంచి 28 వరకు ఉస్మానియా యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో రెండో దశ కౌన్సెలింగ్ జరుగనుది. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ టీయూ డాక్టర్ కొండ రవీందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి దశలో సీటు కేటాయించబడి ఇంతవరకు జాయిన్ కానివారు, రెండో దశలో సీటు పొందినవారు అడ్మిషన్ తీసుకోవాలన్నారు. చివరిదశ, స్పాట్ కౌన్సిలింగ్ ఉండవని ఆయన తెలిపారు.

## భీమ్‌గల్‌లో ఆన్‌లైన్ మోసం

**భీమ్‌గల్:** బ్యాంకు వారి పేరుతో ఎవరైనా ఫోన్ చేస్తే పిన్ నెంబర్ చెప్పవద్దంటూ ఆన్‌లైన్ మోసాలపై అధికారులు అవగాహన కల్పిస్తున్నా అమాయకులు బలవుతూనే ఉన్నారు. మండల కేంద్రానికి చెందిన ఖాదర్ భాషా ఆన్‌లైన్ మోసానికి గురయినట్లు బుధవారం తెల్సుకుని లబోదిబోమన్నారు. గత నెల 31 వ తేదీన బ్యాంకు వారి పేరుతో ఫోన్‌చేసి తనను నమ్మించారన్నారు. ఐదు విడతలుగా తన ఖాతా నుంచి అదే రోజు రూ.11 వేలు డ్రా చేశారన్నారు. తాను బుధవారం డబ్బు అవసరమై బ్యాంకుకు వెళ్లగా ఈ విషయం తెలిసిందని ఆయన వాపోయాడు. దీనిపై బ్యాంకు అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాగా నగదు రహిత లావాదేవీలు విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇలా ఆన్‌లైన్ మోసాలకు గురి కాకుండా బ్యాంకు అధికారులు, పోలీసులు, సమన్వయంతో సమావేశాలు నిర్వహించి వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు

## ఫ్లెక్సీల లొల్లి.. బొకేలతో సరిపెట్టిన ఎంపీ కవిత

**బోధన్:** టీఆర్‌ఎస్‌లో నాయకుల మధ్య ఫ్లెక్సీల లొల్లి చోటు చేసుకుంది. దీంతో అసహనానికి గురైన ఎంపీ కవిత రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేయకుండానే వెనుదిరిగారు. బుధవారం పట్టణంలో ఎంపీ కవిత పర్యటన నేపథ్యంలో మాజీ ఎంపీపీ గిర్థావర్ గంగారెడ్డి పట్టణ శివారులోని ఆచన్‌పల్లిలో భారీ స్వాగత ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. మంజూరైన సబ్సిడీ ట్రాక్టర్లను 20 మంది రైతులకు ఎంపీ ద్వారా అందజేసేందుకు ఆచన్‌పల్లి వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే కొంత అసంతృప్తికి లోనైనట్లు తెలిసింది. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ఆ ఫ్లెక్సీలను చించివేశారు. ఒత్తిడి పెరగడంతో కవిత రైతుల నుంచి బొకేలను తీసుకుని ట్రాక్టర్లను పంపిణీ చేయకుండానే వెళ్లిపోయారు. ఫ్లెక్సీల చించివేతపై గంగారెడ్డి వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## రెంజల్‌లో ఆటో బోల్తా.. నలుగురికి తీవ్ర గాయాలు

**రెంజల్:** మండల కేంద్రం శివారులో వేగంగా వస్తున్న ఆటో (టీఎస్ 01 యుఏ 2790) అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108వాహనంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ అజాగ్రత్తగా ఆటో నడపడం వల్లే ఆటో బోల్తా కొట్టిందని ప్రయాణికులు, స్థానికులు పేర్కొన్నారు. వీరందరు నిజామాబాద్ నుండి సాటాపూర్ వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

## చెక్ బౌన్స్ కేసులో ఒకరి ఏడాది జైలు శిక్ష

**ఆర్మూర్ రూరల్:** చెక్‌బౌన్స్ కేసులో కర్తన్ అరవింద్ అనే వ్యక్తికి ఆర్మూర్ మున్సిఫ్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఉదయ్‌కుమార్ ఏడాది జైలు శిక్ష, 5 వేల రూపాయల జరిమానా విధించారు. అరవింద్ తన అవసరాల కోసం నిజామాబాద్‌కు చెందిన రంజిత్‌రెడ్డి నుంచి అప్పు తీసుకుని దానిని తిరిగి చెల్లించేందుకు 2014లో చెక్ ఇచ్చాడు. అది బౌన్స్ కావడంతో రంజిత్ న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. కేసును విచారించిన న్యాయమూర్తి బుధవారం నిందితుడికి శిక్ష, జరిమాన విధించినట్లు ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు.

## ••• ప్రాజెక్టుల సమాచారం •••

| | గరిష్ఠ మట్టం (అడుగుల్లో) | ప్రస్తుత మట్టం (అడుగుల్లో) | గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో) | ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో) | నీటి చేరిక (క్యూసెక్కుల్లో) | విడుదల (క్యూసెక్కుల్లో) |
|---|---|---|---|---|---|---|
| శ్రీరాంసాగర్ | 1,091.90 | 1,067.40 | 90.31 | 24.227 | 41,340 | 500 |
| నిజాంసాగర్ | 1,405.00 | 1,383.75 | 17.802 | 2.114 | 1,215 | 179 |

## బంగారం ధరలు

| | | |
|---|---|---|
| బిస్కెట్ బంగారం | 10 గ్రాములకు | రూ. 30,200 |
| ఆర్నమెంట్ బంగారం | 10 గ్రాములకు | రూ. 29,800 |
| వెండి | 10 గ్రాములకు | రూ. 425 |

## భార్యతో గొడవపడి సాటాపూర్‌వాసి ఆత్మహత్య

**రెంజల్:** మండలంలోని సాటాపూర్ గ్రామంలో భార్యతో గొడవ పడిన గొసుల గంగాధర్ (24) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఎస్సై ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. ఉదయం భార్యభర్తల మధ్య చిన్న పాటి గొడవ జరిగిందని, దీంతో మనస్థాపం చెందిన గంగాధర్ ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. వెంటనే అతడిని 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. ఉదయం 10 గంటల సమయంలో మృతి చెండాడు. మృతదేహన్ని పోస్టుమార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : అర్జున్‌రెడిడ్డ - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఆనందో బ్రహ్మ- 11.00, 7.40.
వివేకం - 1.35, 4.35
నేనే రాజు నేనే మంత్రి - 10.20
స్క్రీన్ 2 - వివేకం - 10.40, 10.30
ఆనందో బ్రహ్మ - 01.40
ఫిదా - 4.40.
జయ జానకీ నాయక - 7.30
స్క్రీన్ 3 - నేనే రాజు-నేనేమంత్రి -10.30, 4.10, 7.05.
లై - 1.20
అర్జున్‌రెడ్డి - 9.50

- నిజామాబాద్ అర్బన్





## హలో..హలో.. ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

| | | | | | |
|---|---|---|---|---|---|
| కమిషనర్ | 9849904276 | ఆర్వో | 9849981964 | ఏసీపీ | 9440795404 |
| మేనేజర్ | 9849981643 | టీపీబీవో | 9849370736 | ఎస్‌హెచ్‌వో | 9440795411 |
| డీఈఈఈ | 9849371147 | ఏటీవో | 8099867771 | ఎస్సై | 9440795434 |
| ఎంఏఈ | 9849981642 | ఎస్‌టీవో | 9866809387 | ఎంపీడీవో | 9849900107 |
| టీపీవో | 9849981642 | సబ్ రిజిస్ట్రార్ | 9849031470 | ఎంఈవో | 9440899033 |

## ఇంటర్వ్యూ

### టైటిల్ డీడ్ ఉంటేనే పంట రుణం



అవదూత నర్సయ్య, కార్యదర్శి పీఏసీఎస్, చింరాజ్‌పల్లి

**ఆంధ్రజ్యోతి:** మీసొసైటీలో ఏకరానికి ఎంత రుణం ఇస్తున్నారు?

**కార్యదర్శి:**ఎవరైతే ఏకరాకు రు.21 వేలు పసుసుపుకు రు.45వేలు, మొక్కజొన్నకు రు.12 చొప్పున ఇస్తాం.

**ఆంధ్రజ్యోతి:** రుణం పొందాలంటే ఏమి కావాలి?

**కార్యదర్శి:** పహణి నకలుతో పాటు టైటిల్ డీడ్ తప్పని సరి కావాలి.

**ఆంధ్రజ్యోతి:** ఏ పంట ఎంత వేశారని ఎవరు గుర్తిస్తారు?

**కార్యదర్శి:**స్థానిక కార్యదర్శి పహణిపై రాసిన పంటల ఆధారంతోనే రుణం లెక్కిస్తాం.

**ఆంధ్రజ్యోతి:** ఒక్కోక్క రైతుకు ఎంత వరకు రుణం ఇస్తారు?

**కార్యదర్శి:** అన్ని షరతులకు లోబడి ఒక్కోక్క రైతుకు లక్షకు మించకుండా రుణం ఇస్తాం.

**ఆంధ్రజ్యోతి:** రుణాల మాఫీ పరిస్థితి ఏమిటి?

**కార్యదర్శి:** ప్రభుత్వం రుణం, వడ్డీతో కలిపి 100 శాతం మాపి ఇచ్చింది. మిగతా వాటిని రిన్యూవల్ చేస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** మాపి రుణం పరిస్థితి ఏమిటీ?

**కార్యదర్శి:** రైతులు తీసుకున్న రుణంలో మాపీ డబ్బులు జమ చేశాం. అవి పోను మిగతా డబ్బులు మాత్రమే రుణం కింద చెల్లించాలి.

- నందిపేట

## లెన్స్ స్టోరీ

### బురదమయంగా రోడ్డు




నందిపేట మండలంలోని కంఠం గ్రామంలో ఉన్న మెయిన్ రోడ్డు బురద మయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షంకు నీరు రోడ్డు మీదనే నిలిచిపోయింది. వాహనాలు, పశువులు అందులో నుంచి వెళ్ళడంతో వర్షం నీరు కాస్తా మురికి నీరుగా మారింది. దుర్గంధం వెదజల్లుతోంది. పంచాయతీ సిబ్బంది స్పందించి ఆ మురికి నీటిని డ్రైనేజీలకు పంపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- నందిపేట

# కరుణించిన వరుణుడు..మారుతున్న పరిస్థితులు

జర దేఖో!!



డొంకేశ్వర్‌లో ఏపుగా పెరిగిన సోయా పంట



నందిపేటలో సాగవుతున్న వరి పంట



సాగవుతున్న మొక్కజొన్న

- విస్తారంగా పంటల సాగు
- గణనీయంగా పెరిగిన వరి, సోయా
- నందిపేట మండల ముఖచిత్రం

**నందిపేట:** గత రెండేళ్ల క్రిత్రం ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితుల మూలంగా నందిపేట మండలంలో తగ్గిన పంటల సాగు, ఈ ఖరీఫ్ సీజన్‌లో కురిసిన మోస్తారు వర్షాలకు గణనీయంగా పెరిగింది. ఖరీఫ్ సీజన్‌కు ముందు మండల వ్యవసాయ అధికారులు ఆరుతడి పంటల సాగు చేపట్టాలని, అందులో సోయా, కంది, మినుము, పెసర పంటలను మిశ్రమంగా విత్తుకొని అదనపు లాభాలను పొందాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దీంట్లో భాగంగానే రైతు చైతన్య యాత్రలు నిర్వహించి పంటల సాగు పద్ధతులపై ప్రచారం నిర్వహించారు. అందుకు రైతుల్లో మంచి స్పందన లభించింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం రాయితీలపై సోయా చిక్కుడు, పెసర, మినుము, కంది విత్తనాలను సకాలంలో పంపిణీ చేశారు. అయినా ఈ నెలలో వారం రోజులుగా కుసిన వర్షాలు పంటల సాగు, రూపురేల్ని ఒక్కసారిగా మార్చేశాయి. మండలంలో మొత్తం మూడు వేల హెక్టార్లకు మించని వరిసాగు ఏడు వేల హెక్టార్లకు దాటింది. ఇంకా వందల సంఖ్య ఎకరాల్లో వరి నాట్లు జరగవచ్చని అధికారుల అంచనా. బోరు బావులు వట్టి పోవడం వలన ఆశ లు వదులుకున్న రైతులు నారుమళ్ల పోయడంపై ఎక్కువ మంది దృష్టి సారించలేదు. ఆకస్మాత్తుగా జూన్‌లోనే విస్తారంగా వర్షాలు కురియడంతో నారు పోశారు. మండలంలో 61 చెరువుల, కుంటలు ఉన్నాయి. వీటి కింద సాగు విస్తీర్ణం - ఎకరాలు మాత్రమే ఉంది. పెద్ద చెరువులు ఉన్న వెల్మల్, నందిపేట, ఖుద్వాన్‌పూర్, అయిలాపూర్‌లో 50 శాతానికి పైగా నీరు వచ్చి చేరింది.

### పంటల వివరాలు

| | |
|---|---|
| వరి-3925 హెక్టార్లు | కందులు- 36 హెక్టార్లు |
| సోయా-4425 హెక్టార్లు | పెసర- 16 హెక్టార్లు |
| పసుపు-1429 హెక్టార్లు | మినుములు- 11 హెక్టార్లు |
| మొక్కజొన్న- 487 హెక్టార్లు | కూరగాయాలు- 125 హెక్టార్లు |

### కురిసిన వర్షపాతం వివరాలు

| | | |
|---|---|---|
| జూన్ | 149ఎంఎం | 261.2ఎంఎం |
| జులై | 234ఎంఎం | 305.4ఎంఎం |
| ఆగష్టు | 235ఎంఎం | 122.4 ఎంఎం |

(23వ తేదీ వరకు)

### ఐదు వేలకు చేరనున్న వరి విస్తీర్ణం..



నందిపేట మండలంలో వరి విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. ఈ ఖరీప్ సీజన్‌లో ఆరున్నర వేలకుపై పైగా విస్తీర్ణంలో వరి నాట్లు పడనునాయి. ఇప్పటికే బుధవారం నాటికి 3వేల 925 హెక్టార్లలో వరి సాగును రైతులు చేపట్టారు. మరో మరో 15వందలు, 2వేల హెక్టార్లలో వరి సాగు చేయనున్నారు. అందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. మండలంలోని కొన్ని చోట్ల మాత్రమే సోయ, వరి పంటకు వైరస్ సోకింది. మిగతా అన్ని చోట్ల పంటలు బాగానే ఉంది.

- గంగమల్లు, మండల వ్యవసాయాధికారి,నందిపేట

## 'సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి'

**ఆర్మూర్ అర్బన్:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో సెప్టెంబర్ 3, 4 వ తేదీలలో నిర్వహించనున్న సీఐటీయూ 8వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మహాసభలకు సంబందించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్రప్రధాన కార్యదర్శి సాయిబాబా, కార్యదర్శి పాల కుడు భాస్కర్ హాజరవుతారని అన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కుతాడి ఎల్లయ్య, భూమన్న, బి. సుజాత, చంద్రకళ, సునంద, మున్నాబి, అఫ్రాన్‌బీ పాల్గొన్నారు.



గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

## బడిలో శాశ్వతనిధి వడ్డీతో కంప్యూటర్ల కొనుగోలు

**కమ్మర్‌పల్లి:** మండంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులుకు కంప్యూటర్ ద్వార ప్రత్యేక శిక్షణ నిచ్చే నిమిత్తం 5 కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. ఈ పాఠశాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసి శాశ్వతనిధికి వడ్డీ రూపంలో వచ్చిన డబ్బులతో శాశ్వత నిధి సభ్యులు రాజుల కృష్ణమురళి విద్యార్థుల సౌకర్యార్థం 5 కంప్యూటర్లను కొనుగోలు చేసిన ట్లు పాఠశాల హెచ్‌ఎం తెలిపారు.

# 'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'

**ఆర్మూర్ అర్బన్ :** జస్టిన్ ఉషామోహ్రా కమిషన్ నివేదిక ప్రకారం రాజ్యంగంలోని 341 ఆర్టికల్‌ను సవరించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఆర్మూర్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి విజయ్ సాంప్లా రిజర్వేషన్ వర్గీకరణకు రాజ్యంగం అనుకులంగా లేదని వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ఫలాలు అందించేందుకు రాజ్యాంగాన్ని సవరించవచ్చని సూచించారని ఆయన గుర్తు చేశారు. ప్రదాన మంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ బీసీ కమిషనర్ చట్ట బద్ధతకు రాజ్యాంగ సవరణ ఎలా చేశారని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాజ్యాంగ సవరణ చేసి ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం వెయ్యి రోజులు గడుస్తున్న నెరవేర్చడం లేదని ఆరోపించారు. . రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత తీసుకుని అఖిల పక్ష కమిటీని ఢిల్లీకి తీసుకెళ్లాలన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణలను నిర్లక్ష్యం చేస్తే రాబోవు రోజుల్లో యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ముప్పురి పురుషోత్తం , ఎంవైఎస్ జిల్లా అధ్యక్షుడు మైలారం బాలు, ఎంఎస్‌ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు కొమ్ము శేఖర్, కనకప్రసాద్, ప్రణీత్, విప్లవ్, చేవూరి శ్యాం, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్

## గోవింద్‌పేట్ గ్రామ పట నమూనాను ఆవిష్కరించిన విద్యార్థులు

**ఆర్మూర్ రూరల్ :**ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో బుధవారం పోలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామ స్వరూప నమూనా పటాన్ని ఆవిష్కరించారు. గ్రామ పంటల సరళి, వివిధ పాఠశాలలు, ఆలయాలు , కార్యాలయాలు, చెరువుల, కుంటలు, శ్రీదర్శనం వంటి అంశాల ను ప్రత్యేక నమూనా ద్వారా గ్రామస్థులకు వ్యవసాయ విద్యార్థులు వివరించారు .విద్యార్థులు తయారు చేసిన గ్రామ స్వరూప నమూనా పట అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, ఏసీఎస్ చైర్మన్ నల్ల మహేందర్ రెడ్డి, వీఆర్వో శంకర్, వీడీసీ చైర్మన్ కాశిరెడ్డి, నర్సారెడ్డి, గోవింద్‌పేట్ , అర్గుల్ , పడకల్, రావెప్ విద్యార్థులతో పాటు యువకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 'చలో వెల్మల్‌ను విజయవంతం చేయండి'

**నందిపేట:** ఈ నెల 28న చేపట్టన్ను చలో వెల్మల్ కార్యక్రమాన్ని విజయవతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు తెడ్డు రవి కిరణ్ కోరారు. బుధవారం నందిపేట మండల కేంద్రంలోని నందికేశ్వర కల్యాణ మండపంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సరికెల పోశెట్టి, ఉత్సవ కమిటీ కన్వీనర్ మేతరి భోజన్నతో కలిసి చలో వెల్మల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిపేట మండలంలోని వెల్మల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను ఆవి ష్కరించడానికి ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్య క్షుడు మంద కృష్ణ మాదిగ, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువకులు, మేధావులు, ఉద్యోగులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని జాతీయ ఉపాధ్యక్షుడు తెడ్డు రవి కిరణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కలిగోట సంతోష్, జిల్లా ఉపాధ్యక్షుడు మోతె భూమన్న, మండల అధికార ప్రతినిధి కాశర్ల దినేష్, సభ్యులు క్రిష్ణ, ఊేశ్వర్, పీరన్న, సక్కరయ్య, గంగాధర్, ఎనుగర్తి శంకర్ తదితరులు ఉన్నారు.



చలో వెల్మల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**హలో..హలో..**

**నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| తహసీల్దార్ | 9491036913 | వైద్యాధికారి | 8897969543 | ఎస్ఐ | 9440795436 |
| ఎంపీడీవో | 9989050838 | పశువైద్యాధికారి | 9491377744 | హౌసింగ్ ఏఈఈ | 7799722949 |
| ట్రాన్స్‌కో ఏడీఏ | 9440811622 | ట్రాన్స్‌కోఏఈ | 9440811621 | డిప్యూటీ తహసీల్దార్ | 984842003 |
| ఎంఈవో | 9949966300 | ట్రాన్స్‌కోఏఈ నూత్‌పల్లి | 9440811622 | మండల వ్యవసాయాధికారి | 8886613133 |
| ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ | 9959558287 | | | | |

# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని రైతుల ధర్నా

● ట్రాన్స్ కో ఉద్యోగులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆగ్రహం

**ఆర్మూర్ అర్బన్ :** విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మచ్చర్ల గ్రామ రైతులు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని విద్యుత్తు ఏడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రెండు నెలలో నాలుగు సార్లు కాలిపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని విద్యుత్తు సమస్యతో పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులకు 30 వేయ్యిల రూపాయల ఖర్చు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒక వైపు విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్‌ల మరమ్మతులకు రైతులు డబ్బులు చెల్లించనవసరం లేదని ప్రకటనలు చేస్తుందని కాని ఇక్కడ మాత్రం డబ్బులు ఇవ్వనిదే పనులు జరుగడం లేదని రైతులు ఆరోపించారు. వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయి లైన్‌మెన్ నుంచి ఏఈ వరకు అందరు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఇచ్చేవారికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వని వారికి వేరేరకంగా ట్రాన్స్‌ఫార్మర్ అందజేస్తున్నారని వెంటనే అధికారులు స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్ ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో రాజన్న, కే. రమేష్, భాజన్న, సత్యంరెడ్డి, మార గంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



ఏడీకార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న రైతులు

## 'రైతుల వారీగా భూసేకరణ చేయాలి'

**నందిపేట:** నందిపేట మండలంలోని ఉమ్మెడ పాత గ్రామం శివారు నుంచి నందిపేట వరకు రోడ్డు నిర్మిం చేందుకు భూమిని రైతుల వారిగా సేకరించాలని ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం నందిపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారుల తో సమావేశమైనారు. ముందుగా గోదావరి నదిపై నిర్మిస్తున్న పంచగుడి-చౌడమ్మకొండూర్ వంతెన రిజిష్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ అధికారుల వినతి మేరకు ఉమ్మెడ, చౌడమ్మ కొండూర్, బజార్ కొత్తూర్, లక్కంపల్లి, చింరాజ్‌పల్లి గ్రామా శివారులను కలుపుతూ 61.30 ఎకరాల భూమిని సేకరించాలని ఆర్డీవో ఆదేశించారు. ఇందులో కొన్ని పట్టా భూములు ఉండగా, మరికొన్ని ప్రభుత్వ భూములు ఉన్నట్లు పేర్కొన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లిస్తామని, ముందుగా జిల్లా కలెక్టర్‌కు నివేధిస్తామని ఆర్డీవో చెప్పారు. సర్వే నెంబరు ఆధారంగా పరిహారం నిర్ణయిస్తారని, భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఉమాకాంత్, సర్వే యర్ గంగాధర్, ఆయా గ్రామాల వీఆర్వోలు తదితరులు ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాస్

## 'వినాయక మండలపాలకు ట్రాన్స్‌కో అధికారుల అనుమతి పొందాలి'

**వేల్పూర్:** మండలంలోని వివిధ గ్రామా లలో నెలకొల్పె వినాయక మండపాల వద్ద కరంటు సౌకర్యం కోసం ట్రాన్స్‌కో అదికారుల అనుమతి పొందాలని మండల ట్రాన్స్‌కో ఏఈ గున్నునాయక్ సూచించారు. వినాయ కుని విగ్రహం మండపంలో ఉంచినప్పటి నుంచి నిమజ్జనం చేసేంత వరకు 1 కిలో వాట్ కరంటు సరఫరాకు రూ. 1406 , 1.5 కిలో వాట్‌కు రూ. 2085 , 2 కిలో వాట్‌కు రూ. 2745 చొప్పున ట్రాన్స్‌కో శాఖకు డిడి కట్టి కరంటు సరఫరాకు అనుమతి పొందాల న్నారు. అనుమతి లేకుండా కరంటును వాడి తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఏఈ గున్నునాయక్ సూచించారు.

## పడిగెలలో ప్రైవేట్ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్


పడిగెలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాను వేస్తున్న వైద్య సిబ్బంది

**వేల్పూర్ :** మండలంలోని పడిగెల గ్రా మంలోని భానుస్కూల్‌లో వేల్పూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్‌కార్యక్రమాన్ని నిర్వహించారు. 9 నెలల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఎంఆర్ టీకాలను తప్పకుండా వేయించాలన్నారు.కార్యక్రమంలో బాను స్కూ ల్ ప్రిన్సిపాల్,టీచర్లు,ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## మొరం క్వారీని పరిశీలించిన ఆర్డీవో

**మాక్లూర్:** మండలంలోని మామిడిపల్లి శివారులోగల మొరం క్వారీని ఆర్‌డీవో వినోద్‌కుమార్, భూగర్భ గనుల శాఖ ఏడీ సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. గతంలో జరిగిన మొరం తవ్వకాలపై సదరు కాంట్రాక్టర్‌కు జిల్లా స్థాయి అధికారులు రూ. 62 లక్షల ఫెనాల్టీ వేశారు. కాంట్రాక్టర్ తన ప్రమేయం లేదని కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు స్టే విధించింది. దీనికి సంబం ధించి రెవెన్యూ, మైన్స్ అధికా రులు సంఘ టన స్థలాన్ని పరిశీలిం చారు. ఆయన వెంట తహశీల్దార్ ప్రసాద్, గిర్దావర్ నరేష్, వీఆర్‌వో సుఖిత, సర్వేయర్ కిరణ్‌లు ఉన్నారు.

## 'డీజే సౌండ్ బాక్సులకు అనుమతి లేదు'

**నందిపేట:** గణేష్ నిమజ్జన ఉత్సవాలలో డీజే సౌండ్ బాక్సుల ఏర్పాటుకు అనుమతి లేదని ఆర్మూర్ రూరల్ సీఐ నర్సింహ స్వామి తెలిపారు. బుధవారం నందిపేట పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ స్వామి మాట్లాడుతూ డీజేలు పెడితే వాటిని స్వాధీనం చేసుకొని కోర్టుకు అప్పజెప్పుతామని, నిర్వాహకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీజే వ్యాపారులకు ముందస్తుగా నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. ప్రతీ గణేష్ మండపానికి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, ఆ కమిటీ తప్పని సరిగా పోలీస్ స్టేషన్‌లో రిజిష్ట్రేషన్ చేసు కోవాలని సూచించారు. లౌడ్ స్పీకర్లు పూజా సమయంలో, ఉదయం, సాయంత్రం సమయాల్లో ఉపయోగించుకో వాలని, అర్ధరాత్రి సమయాల్లో వాడి, ఇతరులకు ఇబ్బంది కలిగితే కేసులు నమోదు చేస్తామని సీఐ వివరించారు. ఏ రోజు ఏ గణేష్ మండలి వినాయకుడిని నిమజ్జనం చేస్తారో ముందుగా పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని కోరారు. నిమజ్జనం రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు శోభ యాత్ర పూర్తి చేయాలని, మత్తు పదార్థాలు వాడరాదని సీఐ కోరారు. ప్రతీ గణేష్ మండపానికి తగిన రుసుం చెల్లించి కనెక్షన్ పొందాలని ట్రాన్స్‌కో అధికారులు కోరారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ ఉమాకాంత్, నూత్‌పల్లి ట్రాన్స్‌కో ఏఈ నాగేష్, సిబ్బంది, వివిధ యువజన సంఘాల సభ్యులు, గణేష్ మండళ్ల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడతున్న రూరల్ సీఐ

## 'వాతావరణంలో మార్పుల వల్లే పంటలపై చీడపీడలు'


ఉప్లూర్‌లో సోయాబిన్ పంటలను పరిశీలిస్తున్న ఏడీఏ

**కమ్మర్‌పల్లి:** వాతావరణం వస్తున్న మార్పులకారణం గానే పంటలపై చీడపీడలు ఆశిస్తున్నాయని రైతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు వ్యసాయధికారుల సూచనలు సలహాల మేరకు సస్యరక్షణ చర్యలు చేసపట్టాని జిల్లా వ్యవసాయాధికారి వాజిత్ హుసేన్ అన్నారు. బుధవారం మండంలోని ఉప్లూర్ గ్రామశివారులోని సోయాబిన్ పంట లను భీమ్‌గల్ ఏడీఏ రామారావునాయక్, టెక్నికల్ ఏవో నాగేందర్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో సోయాబిన్ పంటలకు పురుగు, తెగుల్ల బెడద అధికంగా ఉన్నట్లు పరి శీలనలో తేలిందన్నారు. సోయా పంటకు పొగాకు లద్దె పురుగు, కాండం తొలుచు పురుగు, ఎలుకల బెడద అధికం గా ఉందని రైతులు ఎప్పటికప్పుడు నివారణ చర్యలు చేప ట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, ఏఈవో రాజ్‌కుమార్, సింగిల్ విండో ఛైర్మన్ బద్దం భాస్కర్, రైతులు మోహన్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

## ఎంఈవోల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్‌గా రాజగంగారాం

**ఆర్మూర్ రూరల్ :** మండల విద్యాధికారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్‌గా ఆర్మూర్ ఎంఈవో రాజగంగారాం ఎన్నికయ్యారు. మంగళవారం నిజమాబాద్‌లో జిల్లాలోని ఎఫ్‌ఏసీ ఎంఈవోలుగా నిధులు నిర్వహిస్తున్న ఎంఈవో సమావేశం జరిగింది. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షుడిగా రాజగంగారెడ్డి, కన్వీనర్‌గా రాజగంగారాం, (ఆర్మూర్ ), కార్యవర్గ సభ్యులుగా లింగమూర్తి (వేల్పూర్ ), శ్రీనివాస్ ( జక్రాన్‌పల్లి ) శాంతకుమారి (వర్ని) లను ఎన్నుకున్నారని కమిటీ సభ్యుల పదవీకాలం సంవత్సరం పాటు ఉంటుందని ఎంఈవో రాజగంగారాం తెలిపారు.

## 'మృతుడి కుటుంబానికి రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా'

**ఆర్మూర్ అర్బన్:** ఆర్మూర్ మండలం మామిడిపల్లికి చెందిన ఆకుల పెద్ద గంగారాం కరెంట్ షాక్‌తో మృతి చెందగా ఎంపీడీసీఎల్ నుంచి మంజూరైన 4 లక్షల రూపాయల చెక్కును మృతుని కుటుం బానికి బుధవారం ఆర్మూర్ లో ఏడీఈ లక్ష్మణ్‌నాయక్ అందజేశారు. 2016 లో ప్రమాదవశత్తు కరెంట్ షాక్‌తో ఆకుల పెద్ద గంగారాం మృతి చెందడంతో ఆయన భార్య నర్సుబాయికి చెక్కును అందజే శారు. ఈ కార్యక్రమంలో దొన్కంటి గంగారాం, నడ్పి రాజన్న, ట్రాన్స్‌కో ఉద్యోగుల సంఘం నాయకులు నరేందర్ నాయక్, పాల్గొన్నారు.

## 'కస్తూర్భా గాంధీ పాఠశాలలో విద్యార్థులను చేర్చాలి '

**మెండోర:** మండలంలోని కోడిచర్ల, సావెల్ , వెల్కటూర్ గ్రా మంలో ఇంటింటికి తిరుగతూ మెండోరలో కొత్తగా ప్రారంభమైన క స్తూర్భా పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని బుధవారం ఎంఈవో బట్టు రాజేశ్వర్ , పాఠశాల సిబ్బంది గ్రామాలలో తిరుగు తూ పాఠశాలలో చేర్పించాలని కోరారు. 6, 7 తరగతులో ఇంగ్లీష్ మీడియంలో సీట్లు ఖాళీగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వెం టనే తమ పిల్లలను కస్తూర్భాలో చేర్పించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ వెంకటేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ పద్మ, సీఆర్పీ బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ

**ఆర్మూర్ రూరల్ :** ఆర్మూర్ పట్టణంలో బుధవారం మహిళ మెడలోనుంచి గుర్తు తెలియని వ్యక్తులు రెండున్నర తులాల బంగారు గొలుసు చోరీ చేశారు. పెద్ద బజారుకు చెందిన బండారి భాగ్యలక్ష్మీ, స్థానిక రాంమందిర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలు రోజుమాదిరిగానే పాఠశాలకు పనులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా ముత్యాలమ్మ ఆలయ సమీపంలో వెనుకనుంచి బైక్ పై వచ్చిన దుండగుడు ఆమె మెడలోనుంచి రెండున్నర తులాల బంగారు గొలుకు తెంచుకుని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో సీతా రాం తెలిపారు.

## 'మహిళా గ్రూప్‌లు ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలి '

**మోర్తాడ్:** గ్రామాలలో మహిళా గ్రూప్ సభ్యులు ఆర్థిక వనరులను సమకూర్చు కోవాలని అన్నారు. బుధవారం ఐకేపీ కార్యాలయంలో మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి మండలాల మహిళా సంఘాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీనిధి డబ్బులు ఆర్థిక వనరులు సమకూర్చు కోవడానికి వ్యాపారంలో పెట్టుబడులు పెట్టాలాని అన్నారు. గతంలో ఇచ్చిన స్త్రీనిధి వివరాలను రికార్డులను ఆయన పరిశీలించారు. మహిళలు స్త్రీనిధి డబ్బులు దుబార చేయకుండా కేవలం వ్యాపారం చేసుకోవడానికే ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం ఐకేపీ రికార్డులను ఇతర వివరాలను పరిశీలించారు.

## ఉపాధి కూలీల రికార్డులను పరిశీలించిన పీడీ

ఉపాధి హామీ కార్యాలయంలో పీడీ వెంకటేశ్వర్లు రికార్డులను పరిశీలించారు. ఉపాధి కూలీల బ్యాంక్ ఖాతాలను ఆన్‌లైన్ చేయడం పూర్తి చేయాలని అన్నారు. పోస్టు ఆఫీస్‌లో సమ్మె ముగిసినందున ఉపాధి కూలీలు తమ వేతనాన్ని పొందాలని అన్నారు. అంతేకాక పెన్షన్‌దారులు కూడా పెన్షన్ డబ్బులు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఐకేపీ ఏపీఎం ప్రమీల, సీపీ మహేంధర్, ఏపీవో నర్సయ్య, మహిళా సంఘాలు పాల్గొన్నాయి.


ఐకేపీ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న పీడీ

## సూక్తి

సేవను మించిన ఆనందం లేదు
సంతోషాన్ని మించిన సంపద లేదు

## టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

## నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?
బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!
టీచర్ : !!!!!!!!

# ఓటమే లేకుండా..



ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.

**ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.**

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కిన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



## ఔనా!



ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.

## చుక్కలు కలపండి



## మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

## రంగులు వేయండి



## బొమ్మ గీయండి



## జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ..............
2. HAET ▸ ..............
3. THBA ▸ ..............
4. RSHU ▸ ..............

## చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జాలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## దారి కనుక్కోండి



## జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH
చెప్పగలరా? : నాలుగు

# పెద్దాసుపత్రికి ఖాళీల జబ్బు

❖ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సర్కారు దవాఖానాలో సిబ్బంది కొరత
❖ రూ. కోట్లు ఖర్చుపెట్టినా.. ఉపయోగపడని పరికరాలు ❖ రోగులకు తప్పని ఇబ్బందులు


ఓపీ విభాగం వద్ద ఇబ్బందులు పడుతున్న రోగులు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్ జిల్లా పెద్దాసుపత్రికి ఖాళీల జబ్బు పట్టింది. కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టినా ఫలితం లేదు. రోగులకు పూర్తిస్థాయి సేవలందడంలేదు. ఉన్నా వైద్యులు, సిబ్బంది తిప్పలు పడుతున్నా ఫలితమూ లేదు. సీఎం కేసీఆర్ నుంచి ఆరోగ్య శాఖ మంత్రి వరకు హామీలు ఇచ్చినా ఖాళీలు భర్తీ కావడం లేదు. రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు లేవు. ఏడంతస్తుల భవనంలో అన్ని వసతులు కల్పించినా ఖాళీలు భర్తీ కాక పరికరాలు మూలన పడుతున్నాయి. చివరకు సెంట్రల్ ఆక్సిజన్ యూనిట్ కూడా పనిచేసే పరిస్థితులు లేవు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఉన్నా రెగ్యూలర్ సమీక్షలు లేవు. టీచింగ్ ఆసుపత్రిగా ఉన్నా వైద్యులను మాత్రం నియమించడం లేదు. చివరకు రేడియోలాజీ విభాగంలో వైద్యులు లేకుండానే సేవలందిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల నుంచి వైద్యులను పిలిపించి సేవలు అందించే పరిస్థితి ఏర్పడింది. ఆస్పత్రికి అనుబంధంగా వైద్య కళాశాల మొదలై నాలుగేళ్లు దాటింది. వచ్చే యేడు ఒక బ్యాచ్ బయటకు రానుంది. వైద్య కళాశాలకు అనుబంధంగా జిల్లా కేంద్ర ఆసుపత్రిని మార్చారు. ఈ ఆసుపత్రిలో 500 పడకలకు పెంచారు. త్వరలో 750 పడకలకు పెంచనున్నారు. ట్రామాకేర్ కోసం ప్రత్యేక భవనాన్ని ఆసుపత్రి ఆవరణలోనే నిర్మిస్తున్నారు. రూ. 250 కోట్లకు పైగా వెచ్చించి వైద్య కళాశాల భవనాలు ఆసుపత్రి కోసం ఏడంతస్తుల మేడను కట్టారు. కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని విభాగాలను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించారు. సిటీ స్కాన్ నుంచి ఎక్సరే వరకు పరికరాలను ఏర్పాటు చేశారు. ఎమరెజ్న్సీ సర్వీస్ కోసం పరికరాలను అందుబాటులో ఉంచారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేక ఐసీయూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఇంత చేసిన ఉమ్మడి ప్రభుత్వం గానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ ఖాళీలపై దృష్టి పెట్టలేదు. పోస్టులకు అనుమతులు ఇచ్చినా భర్తీ మాత్రం చేయడం లేదు. ఈ ఆసుపత్రికి ప్రతీరోజు 1,200లకు పైగా ఔట్ పేషెంట్లు వస్తున్నారు. వివిధ వార్డుల్లో జబ్బులతో చేరుతున్నారు. ఆసుపత్రి ఎప్పుడు కిటకిటలాడుతూ ఉంటుంది. ఆసుపత్రిలో ఉన్న 500 పడకలు కూడా కొన్ని రోజులు సరిపోని పరిస్థితి ఎదురవుతోంది. ప్రతీనెల ఈ ఆసుపత్రిలో 750కిపైగా ప్రసవాలు జరుగుతున్నాయి. వీటిలో సగం సాధారణ ప్రసవాలయ్యే విధంగా చూస్తున్నారు. ఇంత పెద్ద ఆసుపత్రిలో అన్ని విభాగాల్లోనూ వందల సంఖ్యలో ఖాళీలు ఉన్నాయి. కీలకవిభాగమైన రేడియోలాజీకి మూడు నెలలుగా వైద్యులు లేరు. ప్రతీరోజు బయటి వైద్యులను పిలిపించి పరీక్షలు చేస్తున్నారు. వారికి ఆసుపత్రి అభివృద్ధి నిధుల నుంచి చెల్లింపులు చేస్తున్నారు. సిటీస్కాన్, ఎక్సరే యూనిట్‌తో పాటు ఇతర విభాగాల్లో టెక్నిషియన్లు లేక బయటకి పంపుతున్నారు. పేద రోగులకు ఆసుపత్రి నిధుల నుంచే టెస్టులకు చెల్లింపులు చేస్తున్నారు. ప్రభుత్వం మందులకు కొదువలేకుండా చూస్తున్నా రోగులకు మాత్రం పరీక్షలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏడంతస్తుల మేడకు పది లిఫ్టులను ఏర్పాటు చేశారు. సెంట్రల్ ఆక్సిజన్ యూనిట్ ఉన్నా ఇంకా వినియోగించడం లేదు. ఈ మధ్యనే ఒప్పందాలు కావడంతో ఏర్పాట్లనం చేస్తున్నారు. ప్రస్తుతం మాత్రం రోగులకు అవసరమైన సిలిండర్లను తెప్పించి వైద్య సేవలందిస్తున్నారు. ఈ ఆసుపత్రిలో లిఫ్టులను నిర్వహించేందుకు తగిన సిబ్బంది లేకపోవడంతో కేవలం నాలుగు లిఫ్టులనే వినియోగిస్తున్నారు. అవి కూడా సెక్యూరిటీ విభాగం స్టాఫ్‌ను ఉపయోగిస్తున్నారు. నెలకు 30వేలకు పైగా రోగులు వచ్చే ఈ ఆసుపత్రిని ప్రతీ మూడు నెలలకొకసారి అభివృద్ధి కమిటీ సమావేశం కావాలి. జడ్పీచైర్మన్ ఈ కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు. ఆయనతో పాటు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్త, బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డిలతో పాటు కలెక్టర్, సూపరింటెండెంట్ సభ్యులుగా ఉన్నారు. వీరందరికీ సమయం కలవకపోవడం వల్ల ఇప్పటి వరకు తొమ్మిది నెలల నుంచి సమావేశం కాలేదు. ఈ ఆసుపత్రిలో కనీసం రోగులకు ఉపయోగపడే విధంగా క్యాంటిన్ కూడా లేదు. రోగులకు ఆసుపత్రిలో ఆహారం సరఫరా చేస్తున్నా వచ్చేవారికి మాత్రం బయటకి వెళ్లే పరిస్థితి ఉంది. ఎమర్జెన్సీ మందుల కోసం కూడా కొన్ని సమయాల్లో కొంతమంది రోగులకు తిప్పలు తప్పడం లేదు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మారుస్తామని సీఎం కేసీఆర్ గతంలో ప్రకటించారు. వైద్య కళాశాలలో కూడా ఎండీ కోర్సులను ఏర్పాటు చేయనున్నారు. స్పెషాలిటీ హాస్పిటల్‌గా ఉన్నప్పుడే ఖాళీలను భర్తీ చేస్తే సూపర్ స్పెషాలిటీగా ఏర్పడనుంది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాలకు అనుగుణంగా ఖాళీలు భర్తీ చేయాలి. ప్రతీ తనిఖీలో ఇబ్బందులు పడుతున్నా భర్తీకి మాత్రం పూనుకోవడం లేదు. ఈ మధ్యనే ప్రభుత్వం నోటిఫికేషన్‌లు ఇచ్చినా.. ఇంకా కోర్సులకు మోక్షం రాలేదు. ఈ ఆసుపత్రిలో మొత్తం 26 మంది ప్రొఫెసర్లు వివిధ విభాగాల్లో పనిచేయాలి. ప్రస్తుతం 10 మంది ప్రొఫెసర్లు మాత్రమే ఉన్నారు. ఈ ఆసుపత్రిలో మొత్తం 26 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు ఉండాలి. 12 మంది మాత్రమే ఉన్నారు. 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న కళాశాలలతో కలిపి మొత్తం 51 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. కేవలం 21 మంది మాత్రమే ఉన్నారు. 30 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కీలకమైన జనరల్ మెడిసిన్‌లో ప్రొఫెసర్లు 3 పోస్టులకు ఒకరే ఉన్నారు. అసోసియేట్‌లు అసలే లేరు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు నలుగురే ఉన్నారు. సర్జరీలో అసోసియేట్ ప్రొఫెసర్లు ముగ్గురికి ఒకరు లేరు. అసిస్టెంట్లు నలుగురు మాత్రమే ఉన్నారు. అనస్థీషియాలో ప్రొఫెసర్లు ఎవరూ లేరు. మూడింటికి మూడు ఖాళీగానే ఉన్నాయి. మూడు అసోసియేట్ ప్రొఫెసర్లు కూడా లేరు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు 6 ఉండాల్సిందిగా ఒకరు మాత్రమే ఉన్నారు. ఈ ఆసుపత్రిలో గైనకాలజిస్టు విభాగం కీలకమైనది. జిల్లాలో ఎక్కువగా ప్రసవాలు ఈ ఆసుపత్రిలోనే జరుగుతాయి. ముగ్గురు ప్రొఫెసర్లు ఉండాల్సి ఉండగా అన్నీ ఖాళీగా ఉన్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ ఒకటి, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాలుగు ఖాళీగా ఉన్నాయి. రేడియోలాజీ విభాగం రోగులకు అత్యంత ప్రాధాన్యమైనది. ప్రతీ పరీక్ష ఈ విభాగం సంబంధించిన వారే చేయాలి. సిటీస్కాన్‌తో పాటు ఎక్సరే ఈ విభాగం ఆధ్వర్యంలోనే చేస్తారు. ఈ విభాగంలో ప్రొఫెసర్, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల ఖాళీలు భర్తీ చేయలేదు. ఈ మధ్యనే కొంత మంది సీనియర్ రెసిడెంట్స్‌ను ఈ ఆసుపత్రి కోసం నియమించారు. వారు ఒకటి, రెండు రోజుల్లో చేరనున్నారు. వారు వస్తేతప్ప ఈ విభాగం పనిచేసే పరిస్థితి లేదు. ఉన్న వైద్యుల మీదనే పనిభారం పడుతోంది. చివరకు కొంత మంది వైద్యులకు ఇంటికి వెళ్లే పరిస్థితులు కూడా లేవు. ఆసుపత్రిలో పారామెడికల్‌తో పాటు ఇతర సిబ్బందికీ పనిభారం బాగా పెరిగింది. ఇంత పెద్ద ఆసుపత్రిలో 573 మంది సిబ్బందిని భర్తీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటి వరకు కేవలం 135 మంది మాత్రమే ఉన్నారు. ఈ ఖాళీల్లో నర్సింగ్ స్టాఫ్ నుంచి ఫార్మాసిస్టుల వరకు, ఆఫీస్ స్టాఫ్ నుంచి అటెండర్ల వరకు ఖాళీలు భారీగా ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో 438 ఖాళీలు ఉన్నాయి. వీటిలో నర్సింగ్ స్టాఫ్ ఖాళీలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులు 263 మంది ఉండాల్సి ఉండగా కేవలం 53 మంది మాత్రమే ఉన్నారు. మిగతా 210 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ఈ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల ప్రస్తుతం ఉన్న స్టాఫ్‌పై ఎక్కువ భారం పడుతోంది. అత్యవసర పనులు వైద్యులే చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. 24 గంటలు ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి. ప్రస్తుతం సీనియర్ రెసిడెంట్స్ ద్వారానే కొన్ని సేవలను అందిస్తున్నారు. రాత్రివేళలో కీలకమైన విభాగాలలో వైద్యులను అవసరమైన సమయంలో పిలుస్తున్నారు. ఎమర్జెన్సీ కేసులకు వైద్యం అందిస్తున్నారు. జిల్లాలో ఉన్న కీలక నేతలు ఈ ఆసుపత్రిపై దృష్టిపెడితే మెరుగైన సేవలందే అవకాశం ఉంది. ఈ ఆసుపత్రిలో ఉన్న సిబ్బందితోనే మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ రాములు తెలిపారు. ఉన్నంతలో మెరుగైన సేవలు అందేవిధంగా చూస్తున్నామన్నారు. రోగులకు ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని ఆయన తెలిపారు. కొన్ని విభాగాలకు అవసరమైన పరీక్షలు బయట చేయించినా ఆసుపత్రి నుంచే డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. కీలక సమయంలో బయటి వైద్యులను పిలిచి సేవలు అందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఖాళీలు ఉన్నా అవసరమైన సేవలను అందిస్తున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు తెలిపారు.

# నీలి విప్లవానికి నీటి గండం

● వర్షాల్లేక నిజామాబాద్ జిల్లాలో నిండని చెరువులు ● ఆందోళనలో మత్స్యకారులు

**ఆర్మూర్ :** ఈ సారి నీలి విప్లవానికి నీటి గండం ఏర్పడింది. వర్షాలు కురువక నేటికీ చెరువుల్లోకి నీరు రానందున చేపపిల్లలు వదిలే కార్యక్రమానికి ఆటంకమేర్పడింది. సగం వర్షాకాలం గడిచిపోయినా.. ఇప్పటి వరకు ఒక్క చెరువులో కూడా చేప పిల్లలను వదలలేదు. అదును దాటిపోతుండడంతో మత్స్యకారుల్లో వర్షాలు కురుస్తాయో, లేదో, చేపలు వదులుతారో లేదో అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఏటడాది మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో 341 మత్స్యశాఖ చెరువులు, 327 పంచాయతీ చెరువులలో మూడు కోట్లకు పైగా చేప పిల్లలు వదలాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ ఇప్పటి వరకు ఒక్క చెరువులోనూ చేపపిల్లలు వదలడానికి అనువైన వాతావరణం లేదు. చేపలపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నుంచి వందశాతం సబ్సిడీపై చేపపిల్లలను అందిస్తోంది. గత సంవత్సరం కూడా వర్షాలు ఆలస్యంగా కురువడంతో సకాలంలో చేపపిల్లలను వదలలేదు. గత సెప్టెంబరులో భారీ వర్షాలు కురియడంతో చెరువులు జలకళను సంతరించుకు న్నాయి. దీంతో నవంబరులో చేపపిల్లలను వదిలారు. గత సంవత్సరం చేపమాంసం బాగానే ఉత్పత్తి అయింది. గ్రామీణ చెరువులలో పదుల సంఖ్యల చెరు వులలో చేపలు మృత్యువాత పడ్డాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో వైరస్ వల్ల పెద్ద సంఖ్యలో చేపలు మరణించాయి. అప్పట్లో ప్రాజెక్టులో నిజామాబాద్ జిల్లా అధికారులు 59 లక్షల చేపపిల్లలు వదిలారు. మొత్తం మీద ఈ ప్రయత్నం సత్ఫలితమిచ్చింది. మత్స్యకారులకు ఉపాధి అవకాశం లభించింది. ఈ సారి మాత్రం తీవ్రంగా ఆటంకమేర్పడుతోంది. ఆర్మూర్, నిజామాబాద్ , డివిజన్‌లో ఒక్క చెరువులో కూడా నీరు లేదు. శనివారం కురిసిన వర్షం వల్ల బోధన్ డివిజన్‌లో కొన్ని చెరువుల్లోకి మాత్రమే నీరు వచ్చింది. గుత్ప, అలీసాగర్, లక్ష్మీ ఎత్తిపోతల పథకాలు నడిస్తే కొన్ని చెరువుల్లోకి నీరు వచ్చే అవకాశముంది. ప్రాజెక్టులో వదలడానికి కూడా మొన్నటి వరకు అనువైన వాతావరణం లేదు. తొమ్మిది టీఎంసీల నీరు మాత్రమే ఉండగా, ఇటీవల కురిసిన వర్షాలతో 25 టీఎంసీలకు చేరింది.

**చేపపిల్లలు సిద్ధంగా ఉన్నాయి..**

**- రాజనర్సయ్య, మత్స్యశాఖాధికారి, పోచంపాడ్**

చెరువులు నిండితే చేపపిల్లలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. చెరువులు నిండిన గ్రామాల్లో మత్స్య సహకార సంఘాలు తీర్మానం ఇస్తే చేపపిల్లలు ఇస్తాం. చేపపిల్లల కోసం టెండర్ వేశాం. చేపపిల్లలు ఇవ్వడానికి ప్రైవేట్ వారూ సిద్ధంగా ఉన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న చేపపిల్లలు కూడా నెలాఖరు వరకు సిద్ధమవుతాయి. పోచంపాడ్ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంలో కోటి చేపపిల్లలు ఉత్పత్తి చేస్తాం.

### చేపపిల్ల ఉత్పత్తి కేంద్రానికి నీటి కొరత...

పోచంపాడ్‌లో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంలో నీటి కొరత ఉంది. దీంతో ఈ యేడు చేపపిల్లలు ఉత్పత్తి చేయలేదు. గత సంవత్సరం రవాట, బొచ్చ, మిరగయ చేపపిల్లలు ఉత్పత్తి చేయగా, ఈ సారి రవాట ఒక రకమే ఉత్పత్తి చేస్తున్నారు.

### ఈ యేడు బయటి నుంచే..

ఈ యేడు కూడా ప్రైవేట్ నర్సరీల నుంచే చేపపిల్లలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇప్పటికే టెండర్ వేశారు. గత సంవత్సరం కూడా ప్రైవేటు నర్సరీల నుంచే కొనుగోలు చేసిన చేపపిల్లల్లో జన్యు లోపం ఉంటుందని మత్స్యకారులు అంటున్నారు.

# అట్టహాసంగా జనసేన అవగాహన కార్యక్రమం

● తరలివచ్చిన పవన్ అభిమానులు ● త్వరలో జిల్లా కార్యవర్గం ఏర్పాటు

**నిజామాబాద్ రూరల్:** పాలకులను ప్రశ్నించడానికి ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అట్టహాసంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్‌గౌడ్ అధ్యక్షత వహించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. వచ్చే సాధారణ ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జనసేన పోటీ చేస్తుందన్నారు. ఇంటింటికీ జనసేన పేరుతో త్వరలోనే పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విద్యా, మహిళా, సేవా, కార్మిక విభాగాలను ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో జనసేన కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 9 జిల్లాలో సదస్సులు నిర్వహించామని అందులో భాగంగానే నిజామాబాద్‌లో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి సుమారు 950 మంది కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు. జనసేనలో చేరాలనుకునే కార్యకర్తలు స్వచ్ఛందంగా ఆన్‌లైన్‌లో (జనసేనపార్టీడాట్‌ఓఆర్‌జీ) వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చే సుకున్నవారి వివరాలను పరిశీలించి వారికి గుర్తింపుకార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ప్రకటిస్తారన్నారు. బూత్‌స్థాయి కార్యకర్తలకు జిల్లాపై అవగాహన కల్పించేందుకు రాత పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శంకర్ గౌడ్, హరిప్రసాద్, రియాజ్, నాగేష్, మహేందర్‌రెడ్డి, జిల్లాలోని పవన్ అభిమాన సంఘం నేతలు పాల్గొన్నారు.


అర్హత పరీక్ష రాస్తున్న జనసేన కార్యకర్తలు

# దినఫలాలు

**అదృష్టసంఖ్యలు: 5, 7**




**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.



**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.



**మిథునరాశి: (మే21-జూన్21):** ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.



**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.



**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.



**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.



**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.



**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.



**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# ‘కాళేశ్వరం’తో ప్రాజెక్టులు, చెరువులకు పూర్వ వైభవం

- ఏకపక్షంగా సాగిన కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ పరిరక్షణ ప్రజా అభిప్రాయం సేకరణ
- ప్రాజెక్టుకు మద్దతు తెలిపిన కామారెడ్డి జిల్లా వాసులు
- బాధితులకు ఇంటికో ఉద్యోగం కల్పించాల్సిందే : బాధిత రైతులు, ప్రతిపక్షాల డిమాండ్

**ఆంధ్రజ్యోతి-కామారెడ్డి/కామారెడ్డి:** కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా కామారెడ్డి జిల్లాలో 22వ ప్యాకేజీ పనులు పూర్తయితే జిల్లా సస్యశ్యామలమవుతుందని, బీడు భూములు పచ్చని పంట పొలాల్లా మారుతాయని లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అధికార ప్రతిపక్ష పార్టీల నేతలతో పాటు రైతులు, ప్రజలు తమ భావనను వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పనులు చేపట్టడం మంచిదే అయినప్పటికీ భూములు కోల్పోనున్న రైతులకు నష్టపరిహారం అందించాలని బాధిత రైతులతో పాటు ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. నష్టపరిహారం చెల్లించాకే భూములు తీసుకోవాలని రైతులు తమ అభిప్రాయాన్ని అధికారుల ముందు ఉంచారు. ఇలా జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా, ఏకపక్షంగా సాగింది. బుధవారం కామారెడ్డి మండలం దేవునిపల్లిలో లక్ష్మీదేవి కల్యాణమండపంలో కలెక్టర్ సత్యనారాయణ అధ్యక్షతన పర్యావరణ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, రైతులు, ప్రజలు మాట్లాడారు. జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు కింద 22వ ప్యాకేజీ పనులు చేపడితే 2 లక్షల 40వేల ఎకరాలకు సాగు నీరందుతుందని, వెంటనే ప్రాజెక్టు పనులు చేపట్టాలని, పర్యావరణం వల్ల ఇబ్బందులు తలెత్తవని ఆయా వర్గాల వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కింద 3,100 ఎకరాల భూములు పోతున్నాయని, రూ. 80,490 కోట్లతో ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. బహుళ ప్రయోజనాల కోసం ఈ ప్రాజెక్టు పనులు చేపడుతున్నట్లు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ హరిప్రియ తెలిపారు. కాళేశ్వరం నుంచి కామారెడ్డి జిల్లాలో 15 మండలాల మీదుగా ఈ ప్రాజెక్టు కాలువతో పాటు రిజర్వాయర్ల పనులు కొనసాగుతున్నాయన్నారు. పనులు పూర్తయితే కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో 2 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరందించే అవకాశం కలుగుతుందన్నారు.

## నష్టపరిహారంపై స్పష్టత ఇచ్చాకే పనులు చేపట్టాలి..

కామారెడ్డి జిల్లాలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల్లో భాగంగా రిజర్వాయర్ల నిర్మాణం, కాలువ పనులు జరిగితే తమ భూములు కోల్పోతామని తమకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తారని పలువురు రైతులు పర్యావరణ ప్రజా అభిప్రాయం సేకరణలో డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లిస్తేనే భూములు ఇస్తామని బాధిత రైతులు తెలిపారు. ప్రధానంగా గాంధారి మండలంలోని గుజ్జుల్ తండా, కాటేవాడి తండా, సదాశివనగర్ మండలం భూంపెల్లి, అమర్లబండ, ఉత్తూనూరు, తాడ్వాయి, భిక్కనూరు మండలంలోని పలు గ్రామాల బాధిత రైతులు ప్రాజెక్టు కాలువ, రిజర్వాయర్లకు తమ భూములను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు కోసం తీసుకుంటున్న భూములకు నష్టపరిహారంపై స్పష్టత చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## బాధితులకు ఉద్యోగమివ్వాలి

కామారెడ్డి జిల్లాలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారంతో పాటు ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు జిల్లాలో చేపట్టే 22వ ప్యాకేజీ పనులను ప్రతిపక్ష పార్టీలు స్వాగతించాయి. కానీ ప్రాజెక్టు కింద ఎంతోమేర భూముల పోతున్నాయి. బాధితులకు ఎంత వరకు నష్టపరిహారం ఇస్తారు, ఎక్కడెక్కడ రిజర్వాయర్లు నిర్మిస్తున్నారనే దానిపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

## ‘ఆకాశం వైపు చూసే రోజులు పోతాయి’

కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ పనులు పూర్తయితే ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్, గాంధారి, తాడ్వాయి, లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల్లో లక్షా 84 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, రైతులు వర్షాల కోసం చూసే రోజులు పోతాయన్నారు. రాజంపేట మండలంలోని కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి తండాలు ఈ స్కీంలో లేవని, వాటిని కూడా చేర్చితే 9 వేల ఎకరాల వరకు సాగు నీరందుతుందని ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి అన్నారు. గాంధారి మండలంలోని సీతాయిపల్లి, చెన్నాపూర్, గండివేట్, సర్వాపూర్, వెంకటాపూర్ గ్రామాలను కూడా ఈ స్కీంలో చేర్చాలని కోరారు. ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల, అన్నాసాగర్ గ్రామాలకు కూడా నీళ్లు వచ్చే అవకాశముంటుందని, ప్రతీ గ్రామానిక తాగునీరు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గిద్ద గ్రామస్థులకు చెందిన భూములు అటవీ భూముల నుంచి కాలువలు తీయాలని, తిర్మన్‌పల్లి, గిద్ద, సదాశివనగర్ అటవీ ప్రాంతం నుంచి తీస్తే మరింత ఎక్కువగా సాగునీరు వస్తుందన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

## ‘3 బ్యారేజీల ద్వారా నీరు’

200 టీఎంసీల నీటిని కాళేశ్వరం నుంచి 3 బ్యారేజీల ద్వారా మల్లన్న సాగర్ నుంచి నిజాంసాగర్‌లోకి 15 టీఎంసీల నీటిని హల్దీవాగు ద్వారా రోజుకో టీఎంసీ నీటిని ఇచ్చే కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారన్నారని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిందే అన్నారు.

## ‘నిజాంసాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేక ఇబ్బందులు’

నిజాంసాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని జడ్పీ ఛైర్మన్ దఫే దర్ రాజు అన్నారు. గతంలో రెండు పంటలు పండేవని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రతీ రోజు 1 టీఎంసీ నీటిని సరఫరా చేసి ప్రాజెక్టును నింపడం జరుగుతుందన్నారు. దీంతో 2.30 లక్షల ఎకరాలకు సాగు నీరందుతుందని ఆయన తెలిపారు.

## ‘ఏ రైతుకు నష్టం కలుగనివ్వం’

కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ ముగిసిన తర్వాత కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ 2013, 2016, 2017 యాక్టు ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని, ఎవరికి నష్టం కలుగనివ్వమని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.



లింగవ్వ, దేవాయిపల్లి, కామారెడ్డి జిల్లా

### నష్టపరిహారం విషయం చెప్పడం లేదు

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువ తవ్వడం వల్ల నాకున్న ఎకరం పోతుంది. ఈ ఎకరానికి ఎంత వరకు నష్టపరిహారం ఇస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులను అడిగితే స్పందన లేకుండా పోతుంది. ఎకరంలోనే పంటలను సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా. ఉన్న భూమి పోతే మాకు ఉపాధి లేకుండా పోతుంది.



కిష్టయ్య, రత్నాపూర్, కామారెడ్డి జిల్లా

### నష్టపరిహారం ఇస్తేనే భూములు ఇస్తాం

నష్టపరిహారం ఇస్తేనే కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు భూములిస్తాం. నాకు తిమ్మారెడ్డి చెరువు కింద ఎకరం నర భూమి ఉంది. ప్రాజెక్టు కాలువలో ఈ భూమి కాస్తపోతుంది. ఇలా నా భూమే కాకుండా గ్రామంలోని 15 ఎకరాల వరకు కాలువకు పోతుంది. బాధితులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే భూములు తీసుకోవాలి.



### లిఫ్ట్ ద్వారానే కామారెడ్డికి సాగునీరు

**- రాంరెడ్డి, రిటైర్డ్ ఎస్ఈ, కామారెడ్డి**

కామారెడ్డి ప్రాంతం ఎంతో ఎత్తుపై ఉంది. ఇక్కడికి 560 మీటర్ల ఎత్తులో ఉండడంతో లిఫ్ట్ ద్వారానే సాగు నీరు సాధ్యం. ఈ ప్రాంత రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు నీరు లేక బోరు మోటార్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. వెయ్యి ఫీట్ల లోతు వేసినా నీరు రాని పరిస్థితి కామారెడ్డి ప్రాంతంలో ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు, ఇతర వర్గాలకు ఎంతో ప్రయోజనం కలుగనుంది.

### ప్రాజెక్టు పనులపై క్లారిటీ లేదు..

**- చంద్రశేఖర్, సీపీఎం జిల్లా కార్యదర్శి, కామారెడ్డి**

కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై క్లారిటీ లేదు. ప్రజల ముందు పెట్టి అభిప్రాయాలు సేకరిస్తే బాగుండేది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుంది.

### రైతులు, మత్స్యకారులకు మేలు..

**-డాక్టర్ రమేష్‌బాబు, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు, కామారెడ్డి**

కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల ద్వారా కామారెడ్డి జిల్లాలో రైతులతో పాటు మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతమవుతారు. కాలువల ద్వారా పరివాహక ప్రాంతంలో చేపలకు వ్యాధులు వచ్చినప్పుడు ఎస్సారెస్పీ ద్వారా వచ్చే నీటితో చేపలు అభివృద్ధి చెందుతాయి.



### భూమి కోల్పోతున్నా..

**- అంజయ్య, మోటాడుపల్లి, కామారెడ్డి జిల్లా**

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువలో నా ఎకరం నర పొలం పోతుంది. ఇలా మా గ్రామంలోని 20 మంది రైతులకు సంబంధించి 15 ఎకరాల వరకు పంటలు పండే భూమి ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువకు పోతుంది. గతంలోనే ఈ ప్రాజెక్టు కాలువపై అధికారులు సర్వే చేశారు. పొలం పోతుందని చెబుతున్నారే తప్ప నష్టపరిహారం ఎలా ఇస్తారని చెప్పడం లేదు. ప్రతీ సంవత్సరం బోరు సహాయంతో వరి పంట సాగు చేస్తున్నా.




PRASADS 1.00,3.30,8.15,10.45
PVR 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR 11.10,1.50,5.00,7.35,10.50
INOX 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
Big Cinemas Ameerpet ఎ/సి - 11.00,1.50,7.40
Big Cinemas Shameerpet - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis Kukatpally - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis CCPL - 11.00,2.20,7.55,10.45
Cinépolis Attapur ఎ/సి - 11.10,2.00,7.35
Cine Planet - కొంపల్లి 10.50,4.00,7.40
ఎ/సి - 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,9.15
ASIAN ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN - అత్తాపూర్ 4.40,10.40
ASIAN RADHIKA రాధిక - కాప్రా 1.50,7.40
BVK MULTIPLEX ఎ/సి - 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

# దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ - కొత్తపేట్ 11.00,2.00,6.15,9.15
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,2.30,9.30
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15
టివోలి - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30
స్వప్న - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ 70 ఎంఎం ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్
దేవి 70 ఎంఎం ఎ/సి - జడ్చర్ల
కృష్ణ సినిమా 70 ఎ/సి - నాగారం
మహేశ్వరి ఎ/సి - నారయణ్‌పేట్

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
సీతారామా - మణుగూరు
దుర్గా కళామందిర్ - జగిత్యాల
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట
రేపటి నుండి:
వెంకటేశ్వర - నల్గొండ
రంగా ఎ/సి - వనపర్తి
భవాని 70 ఎ/సి - పరిగి
కేజేఆర్ ఎ/సి భువనగిరి
బాలాజీ ఎ/సి సిద్దిపేట




# అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | Big Cinemas - అమీర్‌పేట్ | Cinépolis - కూకట్‌పల్లి | Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్
విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
ASIAN శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఎ/సి - నిజామాబాద్

త్వరలో: వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి

# రేపే బ్రహ్మాండమైన విడుదల




# పద్మావతి ఎ/సి కాంప్లెక్స్ కాచిగూడ 11.30,2.30,6.00,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45 PM
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Big Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Big Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 4.50 PM
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ - సికింద్రాబాద్ 5.00 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఇంద్ర స్వప్న మాల్ 70 ఎ/సి - బీదర్
శెట్టి మల్టీప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - గుల్బర్గ
మీరజ్ సినిమాస్ 70 ఎ/సి - గుల్బర్గ
ముక్తా ఎ2 సినిమాస్ ఎ/సి - గుల్బర్గ




# సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Big Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్

## వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

## ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

## కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

## నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

## మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

## నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి

రంగ ఎ/సి - కోదాడ

## ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

## మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

## రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి




పద్మాజివాడిలో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

## నిధులు ఖర్చు చేసినా పూర్తి కాని..
# అంగన్‌వాడీ భవనాలు

- ● కామారెడ్డి జిల్లాలో అస్తవ్యస్తంగా నిర్మాణ పనులు
- ● నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు
- ● ఇబ్బందులు పడుతున్న గర్భిణులు, చిన్నారులు

**సదాశివనగర్ రూరల్:** గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు, బాలింతలకు, 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడానికి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రా లను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ నిధులతో అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కాభవనాలు నిర్మించడానికి శ్రీకారం చుట్టింది. కాగా అన్ని ఉన్నా.. అల్లుని నోట్లో శని అన్న విధంగా తయారైంది అంగ న్‌వాడీ భవన నిర్మాణాలు పరిస్థితి. కామారెడ్డి జిల్లాలో అంగన్ వాడీ భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం కోట్లాది రుపాయలు ఖర్చు చేస్తూ భవనాల నిర్మాణం చేపట్టినా అవి పూర్తి కావడం లేదు. భవన నిర్మాణ పనులను పూర్తి చేసి చిన్నారులకు అందు బాటులో తేవడానికి ఎవరూ కృషి చేయకపోవడంతో కోట్ల నిధు లు వృథా అవుతున్నాయి. కామారెడ్డి డివిజన్‌లో 249 అంగన్ వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. వీటిలో 112 అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. ఎల్లారెడ్డి డివి జన్ పరిధిలో 276 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వాటిలో 111 కేంద్రాలకు మాత్రమే పక్కా భవనాలు ఉన్నాయి. మిగిలిన వాటి కి భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా సుమారు 2 డివిజన్‌లలో 150 భవనాల కు మంజూరు చేసి 4 నుంచి 5 సంవత్సరాలు గడిచినా ఇప్ప టివరకు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలకు కలెక్టర్ నిధులు మం జూరు చేసినా నిర్మాణాలు పూర్తి కాక చిన్నారులకు అనేక ఇబ్బం దులు కలుగుతున్నాయి. జిల్లాలో కోట్లాది రుపాయల నిధులతో ఒక్కో గ్రామానికి ఒక నూతన అంగన్‌వాడీ భవనాన్ని నిర్మిం చేందుకు ప్రభుత్వం రూ.6,50,000 మంజూరు చేసిం ది. భవన నిర్మాణానికి నిధులు సరిపోక ప్లా స్టరింగ్, ఫ్లోరింగ్ పనులు నిలిచి పోయాయి. భవనాలను పూర్తి చేయడానికి కలె క్టర్ ప్రతీ భవనానికి రూ.4లక్షలు అదనంగా మం జూరు చేశారు. కానీ గుత్తేదారులు పను లు ఇంత వరకు ఎక్కడా పూర్తిచేసిన దా ఖలాలు కనిపించడం లేదు. దీనిపై ఏ ఒ క్క ఉన్నతాధికారి కూడా పర్యవేక్షించి పను లు పూర్తి చేయాలన్న ఆలోచన కూడా కల గడం లేదు. వాస్తవానికి ప్రభుత్వం అంగన్‌వా డీ భవన నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని అంచ నా వేసి మంజూరు చేసింది. కానీ గుత్తేదారుల ని ర్లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ల క్ష్యం నీరుగారిపోతోంది. చేసిన కొద్ది పనికి డబ్బులు ఖర్చు అయ్యాయంటూ బిల్లులను దండుకున్న గుత్తేదారులు అభం శు భం ఎరుగని చిన్నారులకు భవనాలను త్వరలో అందించి వారి మేలు కోరే ఆలోచన ఏ మాత్రమూ చేయకపోవడం విచారకరం. సదాశివనగర్ మండలంలో 55, రామారెడ్డి మండలాల్లో 55 అం గన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతుండగా సదాశివనగర్ మండలం లోనే 12 అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు నిర్మాణ దశలోనే నిలిచిపో యాయి. భవనాలు అందుబాటులో లేక అద్దె భవనాల్లో అ రకొర వసతులతో అనేక ఇబ్బందుల మధ్య అంగన్‌వాడీల నిర్వా హణ కొనసాగుతోంది. అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా చేసే గు డ్లు, పాలు, పప్పు దినుసులను నిలువ చేసుకునేందుకు అంగన్ వాడీ కార్యకర్తలు పడరాని పాట్లు పడుతున్నారు. అద్దె భవనా ల్లో ఎలుకల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. ఆహార పదా ర్థాలను కలుషితం చేస్తున్నాయని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలుకల కోసం పాములు కూడా అద్దె అంగన్‌వాడీ భవనాల్లో చేరుతున్నాయని, పేర్కొంటున్నారు. దీం తో అంగన్‌వాడీ కేంద్రాలకు తమ పిల్లలను పంపించేందుకు త ల్లిదండ్రులు జంకుతున్నారు. అభంశుభం తెలియని చిన్నారులకు ప్రమాదాలు జరిగితే మా పరిస్థితి ఏంటని అంగన్‌వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ఒక పూట సం పూర్ణ భోజన పథకాన్ని ప్రభుత్వం అమ లు చేస్తోంది. ఈ భోజనాన్ని అ ంగన్‌వాడీ కేం ద్రాల ద్వారా అందచేస్తున్నారు. కానీ అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు కూడా అందుబాటులో ఉండటం లేదు. కూర్చోవడా నికి సైతం కుర్చీలు, బెంచీలు లాంటివి లేకపోవడంతో గర్భి ణులు, బాలింతలు భోజనం చేయడానికి అవస్థలు ఎదుర్కొం టున్నారు. గత్యంతరం లేక నేలపైనే కూర్చొని భోజనం చేస్తు న్నారు. ప్రభుత్వం 5 సంవత్సరాల లో పు చిన్నారులకు అక్షరాభ్యాసం కల్పించాలన్న నూతన విధానాన్ని పక్కాగా అమలు చేయాలంటే ప్రతీ అంగన్‌వాడీ కేంద్రానికి నూతన

### నిర్మాణ పనులు పూర్తి చేయాలి..



చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి వందశాతం దక్కాలంటే ప్రతీ అంగన్‌వాడీ కేంద్రానికి అన్ని వసతులతో ప క్కా భవనాలు నిర్మించాలి. అర్ధాంతరంగా ని లిచిపోయిన భవనాలను పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

**- శంకర్ నాయక్, యాచారం**

## ప్రారంభానికి సిద్ధమైన
# పవర్‌గ్రిడ్



సబ్‌స్టేషన్‌లో అధునాతన యంత్రం




సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు

- ● త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ప్రారంభం ● స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్న యువకులు
- ● ఎంపీ కవితకు గ్రామస్థుల వినతి

**డిచ్‌పల్లి:** నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండల ంలోని మిట్టాపల్లి గ్రామ శివారులో 765 కేవీ పవర్ గ్రిడ్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు 99 శాతం పూ ర్తయ్యాయి. వచ్చే నెల 2వవారంలో సబ్‌స్టేషన్‌ను సీ ఎం కేసీఆర్, కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి పియూష్‌గో యల్ జాతికి అంకితం చేయనున్నారని పవర్‌గ్రిడ్ అధికారుల ద్వారా తెలిసింది. ఇప్పటికే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రిడ్ అనుసంధాన ప్రక్రి యను పూర్తిచేసింది. ట్రాన్స్‌కో అధికారులు టెస్టింగ్ పనుల్లో నిమగ్నమయ్యారు. 765కేవీ నుంచి 400కేవీ, 220కేవీలకు అనుసంధానం చేసే విద్యుత్ లైన్‌ల ప్ర క్రియ పూర్తిచేసేందుకు శరవేగంగా పనులు చేస్తు న్నారు. 76కేవీ సబ్‌స్టేషన్‌లో పూర్తిగా గ్యాస్ ఇన్సూలే టెడ్ సిస్టంతో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చే శారు. అధునాతనమైన ట్రాన్స్‌ఫార్మర్‌లను కార్పొరేష న్ పూర్తి చేసింది. మహారాష్ట్రలోని వార్ధా నుంచి డిచ్ పల్లిలోని మిట్టపల్లి వరకు లైన్ నిర్మాణం పూర్తి అ యింది. దీని ద్వారా 4000మెగావాట్ల విద్యుత్ సరఫ రా కానుందని పర్‌గ్రిడ్ సంస్థ ప్రతినిధి శ్రీధర్ చె ప్పారు. చిన్నచిన్న పనులను త్వరలోనే పూర్తిచేసి స బ్‌స్టేషన్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. తెలం గాణ జిల్లాలో డిచ్‌పల్లి, మెదక్‌జిల్లా చంద్రయా నంపల్లి నుంచి తెలంగాణాకు విద్యుత్ కనెక్టివిటి ప నులు జరుగుతున్నాయని తెలిపారు.

**● స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి..**

స్థానికులకు సబ్‌స్టేషన్‌లో ఉద్యోగ అవకాశాలు క ల్పించాలని స్థానికులు కోరుతున్నారు. సబ్‌స్టేషన్ ని ర్మాణంతో విలువైన పంట భూములు కోల్పోవడం తో ఊరు వదిలి బతుకుదెరువు కోసం చాలా మంది గల్ఫ్‌కు వెళుతున్నారని స్థానికంగా అర్హత కలిగిన వా రికి సబ్‌స్టేషన్‌లో ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఉపా ధి లభించినట్టు అవుతుందని నిరుద్యోగ యువకు లు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆ దిశగా నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదివరకే ఇట్టి విషయా న్ని ఎంపీ కవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌లకు బా ధిత రైతులు విజ్ఞప్తి చేశారు.



పాఠం చెబుతున్న మరాఠీ ఉపాధ్యాయుడు

- ● మాతృభాషలో బోధించే వారు లేక తిప్పలు
- ● సరిహద్దు గ్రామాల్లో మరాఠీ చదువులు
- ● యేటా తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్య
- ● 12ఏళ్లుగా మారని పరిస్థితి
- ● తెలంగాణ ప్రభుత్వంలోనూ నెరవేరని తల్లిదండ్రుల ఆశ

**ఏదైనా కొత్త ప్రాంతానికి వెళ్తే అక్కడి భాష మనకు అర్థంకాక నానా తిప్పలు పడతాం. సరిగ్గా ఇలాంటే పరిస్థితినే ఏకంగా 12ఏళ్ల నుంచి సరిహద్దు గ్రామాల్లోని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. మాతృభాష తెలుగులో పాఠాలు బోధించే వారు లేక.. మరాఠీ పంతుళ్లు మరాఠీలో చెప్పే పాఠాలు అర్థం కాక.. తమ భవిష్యత్తు ఏమిటో తమకే తెలియక వేదన చెందుతున్నారు సరిహద్దు గ్రామా ల్లోని విద్యార్థులు. తెలంగాణ రాష్ట్రంలోనైనా తమ పిల్లలకు తెలుగు మాధ్యమంలో విద్య అందుతుందని తల్లిదండ్రులు ఆశించారు. మూడేళ్లు అవుతున్నా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టలేకపో యింది. ఫలితంగా విద్యార్థులకు తిప్పలు కొనసాగుతూనే ఉన్నాయి.**




హండేకేలూర్ గ్రామంలోని మరాఠీ పాఠశాల

# మరాఠీలో బోధన.. విద్యార్థుల వేదన !

**మద్నూర్ :** తెలంగాణ రాష్ట్రంలో ఉంటూ.. తెలుగు మాధ్యమానికి బదులు మరాఠీలో భాషలో చదువులు కొనసాగించాల్సిన పరిస్థితిలో సరిహద్దు గ్రామాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కా మారెడ్డి జిల్లా మారుమూల మండలం మద్నూర్ మహారాష్ట్రకు సరిహ ద్దులో ఉంటుంది. ఈ మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు గ్రామా లైన హండేకేలూర్, చిన్న శక్కర్గ, సలాబత్‌పూర్, తడిహిప్పర్గా గ్రామా ల్లో విద్యార్థులు తెలుగు చదవాల్సి ఉండగా, మరాఠీలో చదువులు కొన సాగిస్తున్నారు. అధికారికంగా మరాఠి మాధ్యమ పాఠశాలలు కావడ ంతో మరాఠీ ఉపాధ్యాయులే విధులు నిర్వహిస్తున్నారు. వారికి వచ్చి ంది తెలుగులోనే విద్యార్థులకు పాఠాలు బోధిస్తుండడంతో విద్యార్థులకు అర్థం కాక రోజురోజుకూ విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. ఈ సరి హద్దు గ్రామాల ప్రజలు తెలుగు మాధ్యమంలో పాఠశాలలను నిర్వహి ంచాలని 12సంవత్సరాలుగా అధికారులను కోరుతూనే ఉన్నారు. అ యినా పట్టించుకునే వారు కరువయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనైనా మారుతుందని ఆశించినా.. అదీ కలగానే మిగిలిపోయిం ది. మద్నూర్ మండలం మహారాష్ట్ర సరిహద్దులో ఉన్నందున గతంలో మరాఠీ పాఠశాలలు కొనసాగుతుండేవి. అవే ఇప్పటికీ కొనసాగుతు న్నాయి. దీంతో విద్యార్థులకు మరాఠీ అర్థం కాక ఇబ్బందులు పడుతు న్నారు. తమ పిల్లలు భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

**● తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య..**

మాతృభాషలో విద్యాబోధన లేక.. మరాఠీలో చెప్పే పాఠాలు అర్థం కాక.. సరిహద్దు గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా పడిపోతోంది. మండలంలోని హండేకేలూర్ గ్రామంలోని పాఠశాలలో 1 నంచి 7వ తరగతి వరకు తరగతులు కొనసాగుతున్నాయి. 156మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఐదుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. చిన్నశక్కర్గలో 7వ తరగతి వరకు తరగతు లు కొనసాగుతున్నాయి. 33మంది విద్యార్థులకు గాను ముగ్గురు ఉపా ధ్యాయులు విధుల్లో ఉన్నారు. కాగా ఈ పాఠశాలలో తెలుగులో బోధిం చేందుకు గాను ఓ విద్యావాలంటీరును గ్రామస్థులే సొంత ఖర్చులతో నియమించుకున్నారు. సలాబత్‌పూర్‌లో 5వ తరగతి వరకు తరగతు లు కొనసాగుతున్నాయి. 26మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. తడిహిప్పర్గాలో 1 నుంచి 7 తర గతులకు గాను విద్యార్థులు లేక 6,7తరగతులను ఎత్తేశారు. ఉపాధ్యా యులు ముగ్గురు ఉండగా.. ఒకరిని డిప్యూటేషన్‌పై పంపించారు. ప్రస్తుతం ఇద్దరు ఉపాధ్యాయులు కొనసాగుతున్నారు.

### పాఠాలు అర్థం కావడం లేదు..



మరాఠీ ఉపాధ్యాయులు ఉన్న పా ఠశాలలో తెలుగు పాఠాలు అర్థం కావడం లేదు. మరాఠీలో వారు చెప్పే పాఠాలు అ ర్థం కాక ఇబ్బందులు పడుతున్నాం. మాకు అర్థ మయ్యే వి ధంగా తెలుగులో పాఠాలు బోధించే విధంగా చూడాలి.

**- స్వాతి, 4వ తరగతి తడిహిప్పర్గా**

### నాలుగేళ్లుగా మరాఠీనే..



నేను తెలుగు చదవాలని పాఠశాలలో చేరితే మరాఠి సార్లు ఉన్నారు. తెలుగు సార్లు వస్తారని నాలుగేండ్లుగా చెబు తున్నారు. ఇప్పటికీ తెలుగు సార్లు రా లేదు. అధికారులను మా తల్లిదండ్రులు అడి గితే ఇది మరాఠి పాఠశాల అని చెబుతున్నారు.

**- రఘునాథ్, 4వ తరగతి, హండేకేలూర్**

### తెలుగు మాధ్యమానికి మార్చాలని నివేదిక పంపించాం..



మండల విద్యాధికారిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి సరిహద్దు గ్రామాల్లో తెలు గు మీడియంగా మార్చాలని ప్రయత్నం చేస్తున్న. జిల్లా అధికారులకు నివేదికలు పంపించాం. నాకంటే ముందున్న ఎంఈవోలు సైతం అప్పట్లో సరిహద్దు గ్రామాలలో మరాఠి బదులు తెలుగు మాధ్యమంగా మార్చాలని నివేదికలు పంపించారు. అధికారులకు ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నాం.

**- భరత్‌భూషణ్, మండల విద్యాధికారి**



## పీవోపీ గణపతులు వద్దు..
# మట్టి గణపతులే ముద్దు !

- ● పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని విద్యార్థుల ప్రచారం

**ఆర్మూర్ రూరల్ :** వినాయక చవితి పండుగ వచ్చిందంటే సందడి నెలకొంటుంది. రంగుల రంగుల గణపతి విగ్రహాల కొనుగోలుకు యువకులు ఉత్సాహం చూపిస్తారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన గణపతుల స్థానంలో మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించాలని కొన్నేళ్ల నుంచి పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. అయినా ప్రజల్లో స్పందన అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. గణపతి ఉత్సవాల సందర్భంగా మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని కొన్ని సంవత్సరాలుగా మండలంలోని ఫత్తేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రజలకు అవగాహన కల్పించడమే గాకుండా విద్యార్థులతో ప్రతీయేటా మట్టి వినాయకులను తయారు చేయిస్తున్నారు. వాటిని పాఠశాలలోని విద్యార్థులకు పంపినీ వారి ఇళ్లల్లో మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడమే గాకుండా గ్రామ ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. మండలంలోని ఆలూర్‌కు చెందిన ఓ ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు కూడా మట్టిగణపతులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

**● రసాయనాలతో హానికరం..**

సాంప్రదాయంగా కొనుగోలు చేస్తున్న రంగురంగుల గణపతులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్(పీవోపీ)తో తయారు చేయడం వల్ల అనేక అనర్థాలు కలుగుతాయి. పీవోపీలో జిప్సం, సల్ఫర్, మెగ్నీషియం, సిలికాన్ అనే రసాయనాలు వుంటాయి. గణనాథులను నిమజ్జనం చేసిన సందర్భంలో అవి నీటిలో కరగక, భూమిలో ఇంకిపోకుండా నీరు కలుషితం అవుతాయి. దీని ద్వారా నీటిలోని జలచరాల మనుగడకు హాని కలగడంతో పాటు ఆ నీటిలో స్నానం చేసిన ప్రజలు చర్మవ్యాధుల బారిన పడే ప్రమాదముంది. వినాయక విగ్రహాలకు వేసే రంగుల్లో రెడియం, పాదరసం, సీసం, కర్బనం, క్రోమియం అనే బార మూలకాలు వుంటాయి. అవి నీటిలో కరిగి జీవాలకు హాని కలిగిస్తాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ చేసిన గణపతులను కొనుగోలు చేస్తే పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది. పర్యావరణ, పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఇందుకు మట్టి గణపతులనే వాడాలని, ప్రచారం నిర్వహిస్తున్నారు.



మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులు

### పర్యావరణాన్ని కాపాడాలి..



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ఇందుకు మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలి. పీవోపీతో చేసినా గణపతుల వల్ల చెరువులు, కుంటల్లో నీరు కలుషితమవుతున్నాయి. గ్రామాలలో అధిక సంఖ్యలో వినాయకులను ప్రతిష్ఠిస్తున్నారు. వీటిని నిమజ్జనం చేసే సమయంలో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుంది. మట్టి గణపతులను ప్రతిష్ఠించాలి. ఇందుకు యువకులు ముందుకు రావాలి.

**- జిందం నరహరి, ఉపాధ్యాయుడు, ఫత్తేపూర్**

### మట్టి గణపతులపై ప్రజలకు అవగాహన కల్పించాలి..



ప్రజలు వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను ప్రతిష్ఠించేలా అవగాహన కల్పించాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన గణపతుల వల్ల నీరు కలుషితమై హానికరంగా మారుతాయి. కొన్ని సంవత్సరాలుగా మా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మట్టి గణపతులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటిని తయారు చేసి పంపిణీ చేస్తున్నాం. గ్రామస్థులు సైతం ఎంతో సహకరిస్తున్నారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు.

**- సౌడ రవి, ఉపాధ్యాయుడు, ఫత్తేపూర్**

# నేడే బ్రహ్మాండమైన విడుదల




## సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.00,10.40,1.00,4.00,7.00,10.30
తమిళ్: 10.45,1.15,7.15, బిగ్ స్క్రీన్: 9.15PM
PVR మాదాపూర్ 10.20,11.35,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ 10.15,1.00,7.25,11.00
PVR పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.30
PVR 10.00,11.05,1.10,1.40,4.20,5.10,7.30,10.40, తమిళ్: 4.00PM
INOX బంజారాహిల్స్ 10.00,11.15,12.45,4.10,6.50,10.10
INOX 10.20,12.40,3.40,4.45,6.40,10.20
Cinemax అమీర్‌పేట్ 10.40,1.40,4.20,7.50,10.40
Cinemax ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40,10.40

Cinépolis 10.20,4.30,10.40, తమిళ్: 1.25,7.35
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,5.25
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,8.00
TIVOLI సికింద్రాబాద్ 10.40,1.30,4.25,7.25
Cine Planet - కొంపల్లి 10.30,1.20,7.40,10.20
దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,10.20
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25
CINEPRIDE - మూసాపేట్ 11.00,2.45,6.45
ASIAN - కూకట్‌పల్లి 10.40,4.35,7.35,10.20

ASIAN - అత్తాపూర్ 10.30,1.25,4.35,7.00,10.30
ASIAN రాధికా - కాప్రా 10.50,4.30,10.30
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15
ASIAN ఎ/సి - చింతల్ 11.30,6.30,9.30
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.10,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.35,4.35,10.30
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- వరంగల్ 11.30,3.00,6.30,9.30

MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.45AM, 7.30PM
SVC మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

### ఒక్క రోజు మాత్రమే:

సత్యం - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

| | | | |
|---|---|---|---|
| కిషోర్ 70 ఎ/సి - సూర్యాపేట్ | కేజేఆర్ ఎ/సి - భువనగిరి | వెంకటేశ్వర - తొర్రూర్ | రాజశ్రీ ఎ/సి - రాయకల్ |
| కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం | రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల | సినీమ్యాక్స్ - జహీరాబాద్ | పద్మనాభ - రాయచూర్ |
| వెంకటేశ్వర ఎ/సి - నల్గొండ | శాంతి 70 ఎ/సి - మర్రిపెడ | శ్రీనివాస ఎ/సి - తాండూర్ | శివే 70 ఎ/సి - గంగావతి |
| మనోజ్ ఎ/సి - దేవరకొండ | సాయికృష్ణ ఎ/సి - పరిగి | అశోకా - నిజామాబాద్ | కూడలిసంఘమేశ్వర - సింధనూర్ |
| సాయికృష్ణ ఎ/సి - కోదాడ | వెంకటేశ్వర - తిరుమలగిరి | రామకృష్ణ - నాగర్‌కర్నూల్ | అపర్ణ 70 ఎ/సి - మాన్వి |
| శాంతి ఎ/సి - కామారెడ్డి | రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల | | |

# రేపే బ్రహ్మాండమైన విడుదల




## వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

INDRA రామకృష్ణ ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

PRASADS 10.00,3.15,5.45,11.00
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX 10.00,12.50,7.25,10.30
INOX 10.00,12.45,7.45,10.30
Cinemax బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemax లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI సికింద్రాబాద్ - 11.00,7.40,10.30
Cine Planet కొంపల్లి - 1.40,10.30

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఉప్పల్ - 1.50,7.40PM
CINEPRIDE మూసాపేట్ - 6.20PM
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN అత్తాపూర్ - 10.30,7.45PM
ASIAN RADHIKA ఎ/సి -కాప్రా - 10.45PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown మియాపూర్ - 11.30,9.15PM
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 4.45PM
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా 70 ఎంఎం ఎ/సి - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
శ్రీసాయిరాజా ఎ/సి - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్సోమ్నియా ఎ/సి - ఖైరతాబాద్ 12.00,7.00,10.00
యాకుత్ మహల్ ఎ/సి - యాకుత్‌పుర 11.00,2.00,6.00,9.00

| | | |
|---|---|---|
| ఎస్2 సినిమాస్ - వరంగల్ | మీరజ్ సినిమాస్ - గుల్బర్గ | అమర్ ఎ/సి - భల్కి |
| శ్రీగణేష్ - ఆదిలాబాద్ | ముక్తా ఎ2 - గుల్బర్గ | అమర్ ఎ/సి - గంగావతి |
| శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | ఎస్ఎస్‌టి - రాయచూర్ | వెంకటేశ్వర - భసవకళ్యాణి |
| శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ | | |

# నేడే చూడండి




తెలుగు వెర్షన్

## సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

## తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

| | | |
|---|---|---|
| ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.00,2.30,5.00,10.45 | సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20 | సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM |
| పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40 | సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45 | టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM |
| పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20 | సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50 | ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM |
| పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30 | బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM | ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM |
| పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM | బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM | ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM |
| ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00 | మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM | ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ |
| ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20 | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM | ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్ |
| | | ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్ |

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరజ్ సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

# విజయవంతమైన 2వ వారం




**శాంతి** 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00


**అర్జున్** 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

**రాజధాని** కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

**ప్రశాంత్** 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAKSHMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FORUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemax AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemax SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MUKTA CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC **ప్రతిమ** - కరీంనగర్ 11.00,7.35

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
**రాఘవేంద్ర** కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
**సంపూర్ణ** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
**శ్రీదేవి** - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
**శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
**నాగేంద్ర** - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
**రాజ్యలక్ష్మి** ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
**రంగ** 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
**శారద** 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
**స్వప్న** 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
**అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
**సాయిరంగ** - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
**సెన్సేషన్** ఇస్కోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
**నర్తకి** 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
**ఆరాధన** ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
**BR హైటెక్** - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
**విజేత** 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
**సూపర్** ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
**రుక్మిణి** ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
**సంతోష్** - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
**శ్రీప్రేమ** ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00




**భ్రమరాంబ** - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
**రాజధాని** కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR INORBIT MALL మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.25
PVR CENTRAL MALL పంజాగుట్ట - 12.00,4.10
PVR FORUM MALL 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
BVK MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

**లక్ష్మీకళ** ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
**టివోలి ఎక్స్‌ట్రీమ్** - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
**సినీటౌన్ మల్టీప్లెక్స్** ఎ/సి - మియాపూర్ 2.15,9.45
**షెహన్ షా** 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
**శ్రీలత** - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
**స్వప్న** 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
**జగదాంబ** ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
**సెలక్ట్** ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
**జ్యోతి** ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
**విమల్** ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
**శ్రీదేవి** ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
**లక్ష్మీ కళామందిర్** ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
**కృష్ణ సినిమా** - నాగారం 11.00,2.00,6.00,9.00
**ముకుంద్** ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

## లక్ష్మీ లిఫ్ట్ ద్వారా నీటి విడుదల చేయాలి

**బాల్కొండ:** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1065 అడుగుల వద్ద నిర్మించిన లక్ష్మీ లిఫ్ట్ ద్వారా ఆయకట్టుకు నీటి విడుదల చేయాలని వన్నెల్(బి) ఎంపీటీసీ సభ్యుడు గాదెపల్లి రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో ఆశించిన స్థాయిలో నీరున్నందున కాలువల నీటి విడుదల చేయాలని అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిన పంటలకు వర్షం కాస్త బరోసా కల్గించినా పూర్తి స్థాయిలో నీరందడం లేదని, లక్ష్మీ లిఫ్ట్ ద్వారా నీటి విడుదల చేస్తే ఎండిన పంటలకు ఊరట లభిస్తుందన్నారు. పంట చేతికచ్చే దశలో నీరంది స్తే పంట దిగుబడి పెరుగుతుందని పేర్కొన్నారు. పంటలను కాపాడాలని కోరారు. తక్షణమే లక్ష్మీ లిఫ్ట్ నుంచి నీటి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఇంటర్వ్యూ

### కేజీబీవీలో విద్యార్థినులకు అన్ని వసతులు కల్పించాం



**బక్కూరి రాజేశ్వర్, ఎంఈవో, ఏర్గట్ల**

**ఆంధ్రజ్యోతి:** మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన కేజీబీవీలో ఎంత మంది విద్యార్థిలు ఉన్నారు ?

**ఎంఈవో:** కేజీబీవీలో ప్రస్తుతం 27 మంది విద్యార్థులు ఉన్నారు. నూతనంగా ఏర్పడిన మండలం కాబట్టి విద్యార్థినిలు పెంపుకు కృషి చేస్తున్నాము.

**ఆంధ్రజ్యోతి:** పూర్తి స్థాయిలో సిబ్బంది ఉన్నారా ? విద్యా బోధన ఉపాధ్యాయులను నియమించారా ?

**ఎంఈవో:** సిబ్బంది పూర్తి స్థాయిలో ఉన్నారు. విద్యా భోధన కొరకు ఇంకా ముగ్గురు టీచర్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంది. దీని కోసం దరఖాస్తులు స్వీకరిస్తు న్నాము.

**ఆంధ్రజ్యోతి:** కస్తూర్బా విద్యాలయం కోసం ఎంపిక చేసిన భవనంలో అన్ని రకాల వసతులు ఉన్నాయా ?

**ఎంఈవో:** విద్యార్థినులకు అనుగుణంగా ఉన్న భవనం ఎంపిక చేశాము. తరగతి గదులు, వంట గది, పైన హాస్టల్ వసతి, తాగునీరు అన్ని సౌకర్యాలు కల్పించాం

**ఆంధ్రజ్యోతి:** ఏఏ తరగతులు నిర్వహిస్తున్నారు ?

**ఎంఈవో:** ఏర్గట్ల నూతన మండలం కాబట్టి ప్రస్తుతం 6, 7 తరగతులు నిర్వహిస్తున్నాం. వచ్చే సంవత్సరం కొత్త భవనంలో అదనపు గదులు పెరిగే అవకాశం ఉంది.

**ఆంధ్రజ్యోతి:** విద్యార్థినుల పెంపుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

**ఎంఈవో:** విద్యార్థినుల సంఖ్య పెంచడానికి ప్రతీ గ్రామంలో గ్రామ కమిటీల ద్వారా గ్రామాల్లో నుంచి పిల్లలను చేర్పించే ఏర్పాట్లు చేస్తున్నాము.

- ఏర్గట్ల

## లెన్స్ స్టోరీ

### పిచ్చిమొక్కలను తొలగించాలి



**ఏర్గట్ల:** మండలంలోని తడపాకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చుట్టు పక్కల పిచ్చి మొక్కలు పెరగడం వల్ల ఏదైనా విష పూరితమైన కిటకాలు, పాములు సంచరించే అవకాశాలు ఉన్నాయి. పాఠశాలకు ప్రహరీ లేనందున పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అందులో ఏముందో కూడా తెలియ విధంగా మారింది. అధికారులు చొరవ తీసుకొని ముందస్తు జాగ్రత్తగా వాటిని తొలగించాలని గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సామాన్యులకు గుది బండ!

- వంట గ్యాస్ రాయితీ కోతపై పెల్లుబికుతున్న ఆగ్రహం
- ప్రభుత్వ నిర్ణయం వెనక్కు తీసుకోవాలంటున్న గృహిణులు
- నిరసనకు సన్నద్ధం అవుతున్న మహిళలు

**ఏర్గట్ల:** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్లపై ఇస్తున్న రాయితీని దశల వారీగా ఎత్తివేస్తున్నట్లు ప్రకటించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది సామాన్యులకు పెనుభారమేనని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం 14.2 కేజీల ఎల్‌పీజీ సిలిండర్ ధరరూ. 550లకు లభ్యమవుతోంది. ఇందులో వినియోగదారుడికి రూ. 66 రాయితీ కింద బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నారు. ఇకపై ప్రతీ నెల రూ. 4 చొప్పున సిలిండర్ సబ్సిడీలో ప్రభుత్వం కోత విధించనుంది. ఈ లెక్కన వినియోగధారులపై పూర్తి భారం మోపడానికి కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమైంది.




మండల కేంద్రంలో సిలిండర్ పొందుతున్న ప్రజలు

### పెంపుతో సామాన్యులకు భారం..

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వచ్చే ఏడాది తర్వాత గ్యాస్ వినియోగధారులకు ప్రభుత్వం అందజేసే రాయితీ అందే అవకాశం లేదు. ఈ నిర్ణయమే అమలైతే సామాన్యులపై పెనుభారం పడనుంది. గ్రామాలకు పొగ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమంటూ గ్యాస్ కనెక్షన్‌లను విరివిగా అందజేశారు. ఇప్పుడు రాయితీ మంగళం పాడుతుండడంపై గృహిణులు మండిపడుతున్నారు. ఇక కట్టెల పొయ్యే దిక్కంటున్నారు. మండలంలో సుమారు 9 వేల పైచిలుకు వంట గ్యాస్ వినియోగధారులున్నారు. ఇందులో దీపం పథకం కింద 3500, జనరల్ కనెక్షన్‌లు సుమారు 5500 వందల వరకు ఉన్నాయి.. నిత్యావరసరాల ధరలు నానాటికి పెరిగిపోతున్నాయి. కూరగాయలు కూడా కొనుక్కోవడానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్యాస్ రాయితీ రద్దు చేయాలన్న కేంద్ర నిర్ణయంతో సామాన్యుల్లో మరిన్ని ఆర్థిక ఇబ్బందులో కూరుకుపోయే పరిస్థితి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

### సబ్సిడీని కొనసాగించాలి..



ప్రభుత్వం వంట గ్యాస్‌పై సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలి. కొత్త పథకాలు ప్రవేశపెట్టపోయిన పర్వాలేదు. ఉన్న వాటిని తొలగిస్తే ఎలా ? పేద మధ్య తరగతి కుటుంబాలు ఇబ్బందులు పడక తప్పదు. రాయితీని ఎత్తివేస్తే కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. గ్యాస్‌పై భారం లేకుండా చూడాలి.

- జక్కని సంధ్యారాణి, ఎంపీటీసీ-1, ఏర్గట్ల

### రాయితీ ఎత్తివేయడం దారుణం



కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై ఇస్తున్న రాయితీని ఎత్తివేయడం దారుణం. ఇప్పటికే చౌక దుకాణాల్లో పలు వస్తువులను నిలిపివేశారు. వంట గ్యాస్ పై సబ్సిడీని ఎత్తివేస్తే తిరిగి కట్టెల పోయ్యిలను ఆశ్రయించాల్సిందే

- దరూరి సంధ్యారాణి, గృహిణి, ఏర్గట్ల

## ఏర్గట్లలో 20 యూనిట్‌లకు గొర్రెల పంపిణీ

**ఏర్గట్ల:** మండల కేంద్రంలో బుధవారం గ్రామంలోని గొల్ల, కుర్మలను ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 20 గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ శివన్నోల్ల వైష్ణవి, ఎంపీటీసీ జక్కని సంధ్యారాణి, సున్నపు అంజయ్య, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల పూర్ణానందం యాదవులకు మంజూరు అయిన గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గొల్ల కుర్మలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని యాదవులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యాదవులు మాట్లాడుతూ యాదవులు జీవన అభివృద్ది కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి అలాగే మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ల లింగారెడ్డి, టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జక్కని మధుసుధన్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజారం సహదేవ్, వీడీసీ అధ్యక్షుడు యాదవసంఘం అధ్యక్షుడు రమేష్, రాజన్న సంఘ సభ్యులు పాల్గొన్నారు.



గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

# 'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'



తాళ్ళరాంపూర్‌లో వినతి పత్రాన్ని అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

**ఏర్గట్ల:** సీపీఎస్ విధానాన్ని రద్దు పర్చాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏర్గట్ల మండల పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఆర్ భాస్కర్ కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఆయా పాఠశాలలకు వెళ్లి సెప్టెంబర్ 1వ తేదిన సీపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టినందుకు ఆ దినాన్ని చీకటి దినంగా పరిగణిస్తూ సాముహిక సెలవు పెట్టాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2014 తరువాత నియమాకమైన ఉద్యోగ, ఉపాధ్యాఉలందరికి నూతన పెన్షన్ విధానాన్ని అమలు పురుస్తున్నందున ఉద్యోగు లకు గ్రాట్యూటీ, డెత్ గ్రాట్యూటీ, పెన్షన్ లాంటి సదుపాయాలు లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భార్గవ, నవీన్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్‌లు పాల్గొన్నారు.

**బాల్కొండ:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సెప్టెంబర్ 1, 2004న ప్రవేశ పెట్టిన సీపీఎస్ రద్దు కోసం సామూహిక సెలవు ప్రకటించాలని కోరుతూ బాల్కొండ, ముప్కాల్, మెండోరా పీఆర్టీయూ కార్యవర్గ సభ్యులు బుధవారం మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. వచ్చే సెప్టెంబర్ 1న సెలవు మంజూరు, సంపూర్ణ మద్దతు కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల అధ్యక్ష, కార్యదర్శులు గంగాధర్, మనోహర్, ప్రసాద్, దేవానందం, రాజేశ్వర్, శ్రీనివాస్, రవికుమార్, లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొన్నా రు.

**నంది పేట:** రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ పెన్షన్ కొత్త విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు సెలవు పెట్టనున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల పీఆర్టీయూ అధ్యక్షుడు గంగోని కిషన్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులు సెలవు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి ఐల ఊశన్న, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, ప్రసాద్, నాగరాజు, నాగభూషణం, శర్మ, నరేష్, శ్యామల ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్ ఉపాధ్యాయులు ఉన్నారు.

**భీమ్‌గల్ :** సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లోని బోడుప్పల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే మహాధర్నాను ఉపాధ్యాయ, ఉద్యోగులు విజయవంతం చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయులు జిల్లా అధ్యక్షుడు మైఖేల్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో బుధవారం ఇందుకు సంబందించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డి. శర్మ, మండల అధ్యక్ష, కార్యదర్శులు, వి. లక్ష్మీనారాయణ, ఎం ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కే. దేవరాజ్, అసోసియేట్ అధ్యక్షుడు వాసుదేవ్, శేఖర్, ప్రదీప్‌రాజ్, ముద్దుక్రిష్ట, కే. శ్రీనివాస్, రాజశేఖర్, వెంకయ్య, మోహన్, హరినాధ్ , లక్ష్మీనాథం పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లిలో..**

**కమ్మర్‌పల్లి:** సెప్టెంబర్ 1 ఉద్యోగ, ఉపాధ్యాయ కంట్రీట్యూటీ పెన్షన్‌కివ్యతిరేకంగా ఖిలావస్ దివస్ గోడ ప్రతులను బుధవారం కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ జిల్లా అధ్యక్షడు రవికిరణ్, కార్యదర్శి రాములు, రాష్ట్ర కార్యదర్శి విక్రమ్, రాజశేఖర్, శంకర్‌గౌడ్, గంగాధర్, ఇమామోద్దీన్,రమ్య, లింబాద్రి, రోహిత్, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

## భాంసేఫ్, భారత్ ముక్తి మోర్చా డివిజన్ స్థాయి సదస్సు కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

**ఏర్గట్ల:** భాంసేఫ్, భారత్ ముక్తి మోర్చ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఆర్మూర్ డివిజన్ స్థాయిలో నిర్వహించనున్న సదస్సుకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఏర్గట్ల మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముంతాజి బుద్దీన్‌చేత ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్ రవీంధర్ ఎమ్మెస్ హాజరవుతున్నారని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలు, ఉద్యోగులు, మేధావులు, విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని భాంసేఫ్, భారత్ ముక్తి మోర్చ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, నాయకులు గన్నారపు రాజేశ్వర్, వినోద్, భారత్ ముక్తి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ తదితరలు పాల్గొన్నారు.

## 'మండల గంగపుత్ర నూతన కార్యవర్గం ఎన్నిక'

**వేల్పూర్:** మండల గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సయ్య, ప్రదాన కార్యదర్శి మోహన్, పండిత్ గౌరవ అధ్యక్షుడు పి. సాయన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ, రమేష్, వాసుల సమక్షంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా దుబ్బాక రాజ గంగారాం (పడిగెల), ఉపాధ్యక్షుడిగా బట్టు లక్ష్మాణ్ (లక్కోర ), ప్రధాన కార్యదర్శి గంగాధర్ ( పచ్చల నడ్కుడ ), సహాయ కార్యదర్శిగా బి. లింబాద్రి, (సాహెబ్‌పేట్ ), గౌరవ అధ్యక్షుడిగా బలరాం (పడిగెల), ముఖ్య సలహాదారుని డి. ఆశన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర ఐక్య వేదిక కార్యసభ్యులు బాలన్న, గంగపుత్రులు పాల్గొన్నారు.

**హలో..హలో..**

**వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఎంపీడీవో | 7095510983 | ఏపీఎం | 8790990142 | మం.పశువైద్యాధికారి | 9603625163 |
| తహసీల్దార్ | 9491036905 | పీహెచ్‌సీ డాక్టర్ | 9440795469 | ఈజీఎస్‌ఏపీవో | 7095510130 |
| ఈవోపీఆర్డీ | 9347356708 | ఎంఈవో | 8341146834 | ట్రాన్స్‌కో ఈవో | 9440811636 |
| ఎస్సై | 9440795469 | ఐకేపీ ఏపీఎం | 8790990142 | ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో | 8885553302 |
| వ్యవసాయాధికారి | 7288894585 | ఇరిగేషన్ ఏవో | 9701367502 | | |

# చిట్టి చేతుల్లో మట్టి గణపతులు


పాఠశాలలో మట్టి గణపతులను తయారు చేస్తున్న విద్యార్థుల


భీమ్‌గల్ లో మట్టి గణపతులు తయారు చేస్తున్న విద్యార్థులు

**బాల్కొండ:** మారుతున్న కాలానుగుణంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని, విద్యార్థులు తమ చిట్టి చేతులతో మట్టి గణపయ్యలను తీర్చిదిద్దారు. బాల్కొండ మండల కేంద్రంలోని శాంభవి పాఠశాలలో విద్యార్థులు పోటీ పడీ వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఉపాధ్యాయులు మహర్షి, దినేష్, రజిత, జ్యోష్న పిల్లలచే వినాయక విగ్రహాలను చేయించి మట్టి గణనాథులచే పూజించాలని సందేశం ఇచ్చారు. అదే విధంగా ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు కదలాలని విద్యార్థులు నడుం బిగించారు. ప్రతి విద్యార్థి తన చేతులతో మట్టి గణపతులను చేసి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

**భీమ్‌గల్ :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గాను శ్రీసరస్వతి విద్యామందిర్ విద్యార్థులు తయారు చేసిన మట్టిగణపతులను 25వ తేదీన పాఠశాలలో ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ప్రధానాచార్యులు నర్సారెడ్డి తెలిపారు. పర్యావరణాన్ని కోరుకునే వారు ఉచితంగా ఇచ్చే మట్టి గణపతుల్ని పొందాలని అన్నారు. పంపిణీ కార్యక్రమంలో ఆదిలాబాద్ రిటైర్డ్ డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ బసంత్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

**కమ్మర్‌పల్లి:** వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రతిష్టించి నవరాత్రి పూజలు నిర్వహించే వినాయక ప్రతిమలు మట్టితోనే తయారు చేసినవి వినియోగిస్తే పర్యవరణ పరిరక్షణ అవుతుందని కమ్మర్‌పల్లి కిచెందిన విద్యార్థి రక్షిత్ అంటున్నాడు ప్రతీ ఏట తన చిట్టిచేతులతో మట్టి గణపయ్యలను తయారుచేసి ఇరుగు పొరుగువారికి ఉచితంగా పంచిపెడుతూ పర్యావరణ పరిరక్షణపట్ల తనవంతుగా ఆవగాహన కల్పిస్తున్నాడు. ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన గణపతి విగ్రహాలను నీళ్లలో నిమజ్జనం చేయడంతో నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడి మానవ మనవమనుగడకు ముప్పువాటిల్లడంతొపాటు, జీవరాసులు. పశుసంతతికి హానికరంగా మారుతుందని మట్టితో తయారుచేసిన గణపతి విగ్రహాలకు వేసే సహజసిద్దమైన రంగులవల్ల ఎలాంటి ముప్పురాదని, అవి త్వరగా నీటిలో కరిగిపోతాయని తన పాఠశాలలో తన గురువులు చెప్పగా విని ఈ విషయమ్పై పదిగురికి అవగాహన కల్పించేందుకే తాను ఈ కార్యక్రమం గత నాలుగు సంత్సరాలుగా చేపడుతు పదిమందికి మట్టివిగ్రహలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కమ్మర్‌పల్లిలోని మిసిమి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఉప్లూర్ కు చెందిన రక్షిత్ తెలిపాడు.

## ‘భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు సూచనలు ఇవ్వాలి’

**భీమ్‌గల్ :** భూసార పరీక్షలు నిర్వహించి వాటిలో ఏ పంటలు వేయాలి, అనే విషయాలపై వ్యవసాయాశాఖ సిబ్బంది డీఏవో వాజిద్ హుస్సేన్ అన్నారు. భీమ్‌గల్ లో బుధవారం భీమ్‌గల్, సిరికొండ, వేల్పూర్ మండలాల వ్యవసాయ శాఖ సిబ్బంది కి సమావేశాం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో మట్టి నమూనాలను సేకరించి, వాటి పరీక్షలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు సమగ్ర సర్వే పూర్తి చేయాలని అన్నారు. భూసార పరీక్షల్లో వచ్చిన ఫలితాలమేరకు మోతాదు మించకుండా ఎరువలు వాడాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎడిఎ రామారా వునాయక్, మల్లయ్య, డివిజన్ స్థాయి వ్యవసాయశాఖ అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## మెట్టుమర్రి తండాలో ఘనంగా తీజ్ పండుగ

**సిరికొండ :** మెట్టుమర్రి తండాలో తీజ్ పండుగను గిరిజనులు తమ సాంప్ర దాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఏడాదికోసారి శ్రామణ మాసం ముగియగానే పెళ్లికాని యువతులు కొత్తబుట్టల్లో గోధుమ గింజలు వేసి తోమ్మి ది రోజుల పాటు భక్తి పారవశ్యంలో అత్యంత నిష్టతో పూజిస్తారు.ప్రతి రోజుల ఉపవాస ఉండినీళ్లు పోస్తు గోధుమలను పెంచుతారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ కెతావత్ మంజుల బాల్ సింగ్, తండా పెద్దలు ఆజ్మీర జగన్, కెతావత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## టీయూలో రిజిస్ట్రార్‌కు సన్మానం

**డిచ్‌పల్లి:** టీయూలో ఇటీవలే రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫేసర్ విద్యావర్ధినిని జిల్లా ముదిరాజ్ సంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో రాజనీతిశాస్త్రం కోర్సును ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేయగా ఆమె సానుకూలంగా స్పందిం చారు. ఈ సమావేశంలో వసుంధర, రవి పాల్గొన్నారు.

## ఘనంగా రాజా బహదూర్ వెంకటారామారెడ్డి జయంతి వేడుకలు

**మెండోర :** మండల కేంద్రంలో శ్రీరాజ బహదూర్ కొత్వాల్ వెంకట రామారెడ్డి 149 వ జయంతి వేడుకలు బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సామెరుగు గురడిరెడ్డి సంగము సభ్యులు వెంకట రామారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురడ్డి రెడ్డి సంఘ సభ్యులు, యువజన సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


మెండోరలో జయంతి వేడుకల్లో పాల్గొన్న సామెరుగు గురడిరెడ్డి సంఘం సభ్యులు

## ‘మధ్యాహ్న భోజన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి’

**నిజామాబాద్ రూరల్:** మండలంలోని అన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న మ ధ్యాహ్న భోజన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఇంచార్జ్ ఎంఈవో రాజగంగారెడ్డి సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యలయంలో నిజామాబాద్ రూరల్, మోపాల్ మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈ వో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్వహించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలన్నారు. అవకతవకలకు పాల్పడకుండా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతీ రోజు ఎంతమందికి భోజనం పెడుతున్నారు, విద్యార్థుల సంఖ్య, పదార్థాల వివరాలు ఎస్‌ఎంఎస్ ద్వారా తనకు తెలిపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో రాజగంగారెడ్డి, ప్రధానోపాధ్యాయలు పాల్గొన్నారు.

## చిట్టాపూర్‌లో ఉత్తమ ఎంఈవో రాజేశ్వర్‌కు సన్మానం

**బాల్కొండ:** బాల్కొండ మండలం చిట్టాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్‌ను ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సర్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టర్ యోగితా రాణా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందినందుకు గానూ హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఈ కార్ర్యకమంలో వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చెక్కు అందజేత

**బాల్కొండ:** బాల్కొండ మండలం వన్నెల్(బి) గ్రామానికి చెందిన పాలేరు చెవులమద్ది మల్లయ్య కుటుంబానికి మంజూరైన చెక్కును బుధవారం ట్రాన్స్‌కో ఏడీ లక్ష్మణ్ అందజేశారు. మూడేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన బక్కూరి భూమేశ్వర్‌కు పాలేరుగా పని చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మల్లయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని బాధితకుటుంబ సభ్యులు ఆరోపించారు. ట్రాన్స్ కో ద్వారా రూ. 2 లక్షలు మంజూరు కాగా మృతుని భార్య చంద్రవ్వకు చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ సాలియా నాయక్, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చౌట్‌పల్లి ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

**కమ్మర్‌పల్లి:** మండంలోని చౌట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ అల్లకొండ రాజన్న ప్రారంభించగా గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 31 మంది యువకులు రక్తన్ని దానం చేశారు. కాగా జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డైరెక్టర్ రమేష్ శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానానికి మిన్నా అని ప్రతి యువకుడు ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తన్ని దానం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మంచి సేవలందిస్తున్నదుకుగాను ఎల్‌టి పవన్, ఫార్మసిస్టు రవిని డీఎంహెచ్‌వో సన్మానించారు.

## ‘ఉన్నత లక్ష్యంతో చదివి లక్ష్యాన్ని సాధించాలి’

**భీమ్‌గల్ :** విద్యార్థులు ఉన్నతంగా చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని శ్రీసరస్వతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ అన్నారు. భీమ్‌గల్‌లోని శివగార్డెన్‌లో బుధవారం కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేణు, ప్రిన్సిపాల్, జగదీష్‌లు మాట్లాడుతూ చదువులో ప్రతి విద్యార్థి పోటీపడుతున్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ తత్వంతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల్ని కళాశాల యాజమాన్యం మెమోంటోలతో సన్మానించింది. జాతీయ స్థాయిలో కిక్‌బాక్సింగ్‌లో గోల్డ్‌మోడల్ సాధించిన శ్రావణి, సాఫ్ట్‌బాల్‌లో జాతీయ స్థాయిలో గెల్చిన భార్గవికి సన్మానించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులతో విద్యార్థుల్ని ఆహూతులను అలరించారు.

## పచ్చల నడ్కుడలో సబ్సిడీపై గొర్రెల పంపిణీ

**వేల్పూర్:** రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం అమలులో భాగంగా పచ్చల నడ్కుడ గ్రామంలో 16 మంది లబ్ధిదారులకు ఎంపీపీరజిత బాల్‌రాజ్, జడ్పీటీసీ విమల హన్మంత్‌రావు, సర్పంచ్ వేముల పద్మసంతోష్ లు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కులవృత్తుల వారిని అభివృద్ధిలోకి తీసుకరావాడానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. సమైక్య ఆంధ్రరాష్ట్రంలో తెలంగాణలోని చాలా కులవృత్తులు కనుమరుగు అయ్యాయన్నారు. ఆ వృత్తులను తిరిగి వెలుగులోకి తెస్తూ వారికి జీవనోపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం పలు సబ్సిడీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కర్తన్ కిషన్, వెటర్నరీ డాక్టర్ చందన, వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు, సర్పంచ్ వేముల పద్మసంతోష్, ఎంపీటీసీలు రవి, కుర్మయాదవ సంఘం సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్ వ్యవసాయశాఖ ఏడీఏగా మల్లయ్య

**భీమ్‌గల్ :** భీమ్‌గల్ మండల వ్యవసాయ శాఖ ఏడీఏగా మల్లయ్య బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏడీఏ శంఖర్ రావ్ పదవీ విరమణ చేయగా గత నాలుగు నెలలుగా ఇన్‌చార్జిగా ఆర్మూర్ ఏడీఏ రామారావు నాయక్ వ్యవహరించారు. కాగా బుధవారం నూతన ఏడీఏగా మల్లయ్య రావడంతో ఇన్‌చార్జి ఏడీఏ తన బాధ్యతలను అప్పగించారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈవో

**భీమ్‌గల్ :** భీమ్‌గల్ మండలంలోని ముచ్కూర్ లో బుధవారం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈవో స్వామి మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించారు. భోజనంతో నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను, విద్యార్థుల సంఖ్య, బోధనా విధానం పట్ల ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైన ప్రమోద్


విద్యార్థిని అభినందిస్తున్న లెక్చరర్‌లు

**మోర్తాడ్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి టీ ప్రమోద్ జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. బీఏ మూడో సంవత్సరం చదువుతున్న ప్రమోద్ వరంగల్‌లో ఈ నెల 13, 14 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. జాతీయ స్థాయి క్రీడలను ఈ నెల 25 నుంచి బెంగుళూర్‌లో నిర్వహించనున్నారు. ఎంపికైన విద్యార్థి ప్రమోద్‌ను కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, లెక్చరర్లు రాజు, శ్రీకాంత్‌లు జ్ఞాపికలతో సత్కరించారు.

## ‘గ్రామాలలో బతుకమ్మ టీమ్‌లను గుర్తించాలి’

**మోర్తాడ్:** రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేస్తున్నందున గ్రామాలలోని బతుకమ్మలు ఆడే టీమ్‌లను గుర్తించాలని తహసీల్దార్ సూర్యప్రకాష్ అన్నారు. బుధవారం తహసీల్ కార్యాలయంలో మహిళా సంఘ ప్రతినిధులు, జీపి కార్యదర్శులు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలానికి చెందిన వీఆర్వోలు, కార్యదర్శులు, మహిళా సంఘాల వీఏవోలు పాల్గొన్నారు.

# 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?**
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. **కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించినందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?**
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. **ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?**
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. **షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?**
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. **2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?**
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. **'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?**
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వొనిమిర్ డుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. **ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. **ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?**
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. **మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. **ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. **తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. **2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?**
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

## జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?**
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. **2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. **'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. **ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?**
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. **భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?**
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహాదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. **'నికోలాయ్ కుద్‌షెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?**
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. **భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. **పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?**
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. **2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. **2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?**
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. **'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. **భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)**
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. **భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?**
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. **హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?**
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. **ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాఫ్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. **మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?**
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. **2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?**
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. **కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?**
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. **'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్' 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?**
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. **శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?**
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. **ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?**
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. **స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

## క్రీడా పురస్కారాలు

36. **2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.థక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. **2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. **2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. **దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?**
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. **2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?**
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. **2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?**
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. **2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?**
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజరా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

### సమాధానాలు

| | | |
|---|---|---|
| 1) సి | 7) డి | 13) సి |
| 2) ఎ | 8) డి | 14) ఎ |
| 3) డి | 9) బి | 15) బి |
| 4) ఎ | 10) ఎ | 16) బి |
| 5) సి | 11) ఎ | 17) ఎ |
| 6) బి | 12) ఎ | 18) బి |

| | | |
|---|---|---|
| 19) ఎ | 27) ఎ | 35) సి |
| 20) సి | 28) బి | 36) బి |
| 21) డి | 29) బి | 37) డి |
| 22) ఎ | 30) ఎ | 38) సి |
| 23) సి | 31) బి | 39) బి |
| 24) బి | 32) సి | 40) ఎ |
| 25) డి | 33) డి | 41) డి |
| 26) బి | 34) డి | 42) బి |

## JOBS ఉద్యోగాలు

### బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు:** 14

**పోస్టులు - ఖాళీలు:** సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

**అర్హత:** పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

**వయసు:** పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

**దరఖాస్తు ఫీజు:** రూ.200

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 21

**వెబ్‌సైట్:** www.bcplonline.co.in

### ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

**మొత్తం ఖాళీలు:** 94

**పోస్టులు - ఖాళీలు:** జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 26

**వెబ్‌సైట్:** www.nbccindia.com

# సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

## ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్
2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్
3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్
4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922
5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ
6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్
7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం
8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం
9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్
10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి
11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ
12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో
13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



**ఎస్. రాజా చక్రధర్**
సీనియర్ ఫ్యాకల్టీ



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942
15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా
16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్
17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు
18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి
19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా
20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు
21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్
22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

## జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్
24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చలో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి
25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా
26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు
27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం
29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి
30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946
31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు
32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ
33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ
34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18
35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ
36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

| సమాధానాలు | | | | | |
|---|---|---|---|---|---|
| | | | 16) సి | 23) ఎ | 30) బి |
| | | | 17) బి | 24) డి | 31) ఎ |
| 1) సి | 6) డి | 11) సి | 18) బి | 25) సి | 32) డి |
| 2) డి | 7) సి | 12) ఎ | 19) సి | 26) సి | 33) డి |
| 3) బి | 8) బి | 13) సి | 20) ఎ | 27) సి | 34) డి |
| 4) ఎ | 9) ఎ | 14) సి | 21) డి | 28) ఎ | 35) సి |
| 5) బి | 10) డి | 15) ఎ | 22) సి | 29) డి | 36) డి |

## JOBS ఉద్యోగాలు

### ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**ఖాళీలు:** 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
**పోస్టులు - ఖాళీలు:** మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
**వయసు:** 21 ఏళ్లు
**అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి ) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
**ఎంపిక:** రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
**దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ:** ఆగస్టు 31
**చిరునామా:** The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
**వెబ్‌సైట్:** www.airindiaexpress.in

### సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 23
**పోస్టులు - ఖాళీలు:** ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
**అర్హత:** పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
**వయసు:** 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
**వెబ్‌సైట్:** www.ceil.co.in

### ఎన్ఐసిఇడి

**కోల్‌**కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 19
**మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)**
**ఖాళీలు:** 1
**అర్హత:** ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
**సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్)** **ఖాళీలు:** 12
**అర్హత:** ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
**సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్)** **ఖాళీలు:** 1
**అర్హత:** 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
**ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్** **ఖాళీలు:** 1
**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
**డేటా మేనేజర్** **ఖాళీలు:** 1
**అర్హత:** (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
**అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ**
**ఖాళీలు:** 1
**అర్హత:** డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
**అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్** **ఖాళీలు:** 2
**అర్హత:** ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
**ఇంటర్వ్యూ తేదీ:** సెప్టెంబరు 5
**వేదిక:** National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
**వెబ్‌సైట్:** www.niced.org.in/

### ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

**న్యూఢిల్లీ**లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
**అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లిష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లిష్) పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** 40 ఏళ్లలోపు ఉండాలి.
**వేతనం:** నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
**ఇంటర్వ్యూ తేదీ:** ఆగస్టు 29
**వేదిక:** Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
**వెబ్‌సైట్:** www.ncert.nic.in




# అటకెక్కిన అమ్మహస్తం !

**● 9 వస్తువుల నుంచి రెండింటికే పరిమితం ● పండుగ పూట చక్కెరకూ నోచుకోని పేదలు**

**కామారెడ్డి రూరల్ :** ఉమ్మడి రాష్ట్రంలో కంట్రోల్ దుకాణం (రేషన్ షాపు)లో నెలకు 9 రకాల వస్తువులు పేదలకు అందించేవారు. కానీ స్వరాష్ట్రంలో మాత్రం కేవలం ఒక్క బియ్యం మాత్రమే పంపిణీ చేస్తుండడంతో పేదలు పచ్చడి మెతుకులతోనే సరిపెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం వస్తే మనం పండించిన పంటలను మనమే తినవచ్చని, పేదోడు కడుపునిండా తిండి తినవచ్చని భావించిన ప్రజలకు ప్రభుత్వం పచ్చడి మెతుకులకే పరిమితం చేస్తోంది. స్వరాష్ట్రం లోనే పేదలకు అన్నం కరువవుతుండడంతో వారు అన్నమో రామచంద్రా అనాల్సిన దుస్థితి నెలకొంది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అమ్మహస్తం పేరిట రూ.185కే 9 రకాల నిత్యావసర సరుకులను అందజేసింది. కానీ స్వరాష్ట్రంలోని ప్రభుత్వం 9 రకాల వస్తువులకు కోత విధించి కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తోంది. రాష్ట్రం ఏర్పాటై కొత్త ప్రభుత్వం ఏర్పడగానే 9 రకాల వస్తువులన్నింటిని తొలగించి కేవలం చక్కెర, బియ్యం మాత్రమే పంపిణీ చేసింది. మొన్నటి వరకు కార్డుకు అర కిలో చక్కెర అందజేసిన ప్రభుత్వం రెండు నెలల నుంచి ఆ చక్కెరను కూడా పూర్తిగా నిలిపివేసింది. గతంలో గ్రామాల్లో గ్యాస్ సిలిండర్ లేని కార్డు దారులకు 2లీటర్ల కిరోసిన్ అందజేయగా ప్రస్తుతం అందరికీ ఒక లీటర్ కిరోసిన్‌ను మాత్రమే పంపిణీ చేస్తున్నారు. చక్కెరను కేవలం అంత్యోదయ కార్డుదారులకు మాత్రమే అందిస్తున్నారు. మిగతా వారికి పంపిణీ చేయకపోవడంతో ప్రజలు గ్రామాల్లోని రేషన్ డీలర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని స్థానిక రేషన్ డీలర్లను ప్రశ్నిస్తే ప్రభుత్వమే చక్కెర కోటాను నిలిపివేసిందని, తామెక్కడి నుంచి పంపిణీ చేయాలని రేషన్ డీలర్లు బోరుమంటున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన 9 రకాల వస్తువులను అలాగే ఉంచి మరిన్ని అదనంగా అందజేస్తారని ఆశించగా... పేదల నోటికాడి ముద్దను లాక్కున్నట్లుగా ప్రస్తుత ప్రభుత్వం 8 రకాల వస్తువులను రద్దు చేయడం పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పేరుకే తలా 6 కిలోల బియ్యం ఇస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప పేదలకు కడుపునిండా అన్నం పెట్టలేకపోతున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కేవలం బియ్యం ఇస్తే సరిపోతుందా.. మిగతా పప్పులు, నూనెలు, ఉప్పుకారం, చింతపండు, పసుపు, పిండి తదితర వస్తువులు ఎక్కడి నుంచి తెచ్చుకోవాలని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో వీటిని కొనాలంటే ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీంతో తాము ఏమీ కొనలేక, కడుపును మాడ్చుకోలేక పచ్చడి మెతుకులతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పండగలకు అధనపు చక్కెర కోటాను అందచేసేవారు. ప్రస్తుతం వినాయకచవితి పండగ ఉన్నా కనీసం అరకిలో చక్కెరను సైతం ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని అంటున్నారు. కిరోసిన్‌లో కూడా కోత విధించడంతో గ్రామాల్లోని పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో చిన్నపాటి చినుకులు కురిసినా కరెంట్ పోతుందని, అప్పుడు దీపాలు పెట్టుకుందామంటే కిరోసిన్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పథకాలు పెట్టకున్నా పర్వాలేదు కానీ గతంలో అందజేసిన 9 రకాల వస్తువులను మళ్లీ అందజేస్తే పేదోళ్లు కడుపునిండా తిండి తింటారని ఆశ పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి పేదలు కడుపునిండా అన్నం తినే పథకాలను చేపట్టేలా కృషి చేయాలని రేషన్ లబ్ధిదారులు కోరుతున్నారు.

# గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**● కులవృత్తుల పనిముట్ల కోసం రూ.వెయ్యికోట్లు ● మండల సమీక్షకు గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు ● ఎంపీ కవిత వెల్లడి**

**బోధన్:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంచేందుకే ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, గొల్లకుర్మలకు గొర్రెలు, గంగపుత్రులకు చేపలు ఇందులో భాగమేనని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం బోధన్ మండల పరిషత్ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని కులవృత్తుల వారికి పనిముట్లను అందజేయనున్నామని ఇందుకోసం ప్రభుత్వం వెయ్యికోట్లను కేటాయించిందన్నారు. కేజీ టూ పీజీ విద్యలో భాగంగానే గురుకులాలను ఏర్పాటు చేశామని వాటి ఫలితాలు ఎలా ఉన్నాయో స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలన్నారు. విద్య, వైద్యరంగాలు కీలకమైనవని ఆమె అన్నారు. గర్భిణీల అంశాన్ని ప్రభుత్వం కీలకంగా భావిస్తుందని ఇందులో భాగంగానే కేసీఆర్ కిట్‌లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రతి పథకంలో చిన్నచిన్న లోపాలు ఉంటాయని వాటిని గుర్తించి సరిదిద్దుకోవాలన్నారు. మిషన్ భగీరథపై లోట్లుపాట్లు ఉంటే పరిష్కారం చేసుకోవాలన్నారు. బోధన్ మండలంలో ప్రహారిలు లేని ప్రభుత్వ పాఠశాలలవివరాలను అంద జేయాలని ఎంఈవోకు ఆదేశించారు. ప్రభుత్వ పథకాలలో అధికంగా నిజామాబాద్ జిల్లాకు సాధించుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో సమీక్షలు జరిపితే పథకాల లోట్లుపాట్లు వెలుగులోకి వస్తాయన్నారు. ఈ స మావేశంలో ఎమ్మెల్యే షకీల్, ఎమ్మెల్సీ వీజీగౌడ్, సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌పట్వారీ, ఎంపీపీ గంగాశంకర్, జడ్పీటీసీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ కవితకు గొర్రెపిల్లను బహుకరిస్తున్న కుర్మకులస్తులు

**సమీక్షకు గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు..**

సమీక్షకు గైర్హాజరైన అన్నిశాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీ కవిత సబ్‌కలెక్టర్‌ను ఆదేశించారు. తాము పనిపాట లేకుండా వచ్చామా అని అధికారులు ఎందుకు రారని మండిపడ్డారు.

**ఒక్కో ఎంపీటీసీకి రూ. ఐదులక్షల నిధులు**

బోధన్ మండలంలోని ఒక్కొ ఎంపీటీసీకి ఐదులక్షల రూపాయల చొప్పున ఎంపీ నిధులను కేటాయిస్తానని ఎంపీ కవిత హామీ ఇచ్చారు. మండల సమావేశానికి వచ్చిన ఆమె ఎంపీటీసీలకు, జడ్పీటీసీలకు నిధులు లేకపోవడం బాధకరమని తన నిధుల నుంచి ఒక్కొక్కరికి ఐదులక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

**సాలూర పాదయాత్రలో ఘన స్వాగతం**

బోధన్ మండలం సాలూరలో బుధవారం నిర్వహించిన మన ఊరు-మన ఎంపీ కార్యక్రమంలో భాగంగా ఎంపీ కవిత ఇంటింటి పాదయాత్ర చేపట్టారు. ఎంపీకి అడుగడుగునా కాలనీ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

**'చెరకు రైతులకు రుణామాఫీ రూ.కోటి 25లక్షలు అందేలా చూస్తా'**

బోధన్ నిజాంషుగర్స్ పరిధిలోని చెరకు రైతులకు రుణ మాఫీ కింద అందాల్సిన కోటి 25లక్షల రూపాయలను అందేలా చూస్తానని ఎంపీ కవిత అన్నారు. బుధవారం ఆమె సాలూరలో మన ఊరు-మన ఎంపీ కార్యక్రమంలో పాల్గొని.. మాట్లాడారు. చెరకు రైతులకు రావాల్సిన రుణమాఫీ గురించి సీఎం స్థాయిలో తాను వివరించానని ఆర్థికశాఖ నుంచి నిధులు మంజూరు కాగానే అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు కుర్మ కులస్తులు ఎంపీ కవితకు గొర్రె పిల్లను బహూకరించారు.

## 'షెడ్యుల్ కులాల సంక్షేమ పథకాల గ్రౌండింగ్‌లో జిల్లాకు మొదటిస్థానం'

**నిజామాబాద్ అర్బన్:** షెడ్యుల్ కులాల సంక్షేమ పథకాల గ్రౌండింగ్‌లో జిల్లా ముందుందని షెడ్యుల్ కులాల సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్ర జిల్లా కలెక్టర్ రవీందర్‌రెడ్డిని అభినందించారు. బుధవారం షెడ్యుల్ కులాల సంక్షేమ పథకాల అమలు తీరుపై కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వయం ఉపాధి పథకాలు, భూమి కొనుగోలు పథకం, గుడుంబా తయారీ కుటుంబాలకు పునరావాస కార్యక్రమాలలో లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. దళిత మహిళలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాల న్నారు. భూ పంపిణీ కింద పంపిణీ చేసిన భూముల అభివృద్ధితో పాటు వాటిలో సాగు అవుతున్న పంటలకు రెండు సంవత్సరాల పాటు సబ్సిడీ కల్పించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్టడీసర్కిల్ పనితీరు మెరుగుపర్చాలన్నారు. దళిత వర్గాలకు ఇచ్చే సంక్షేమ పథకాల గ్రౌండింగ్ వేగవంతం కావాలని ఈనెల 31లోగా వాటిని పూర్తి చేయాలన్నారు. కల్యాణలక్ష్మిలో అవకతవకలు జరుగకుండా చూడాలని, అట్రాసిటీ కేసులో బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ వీసీలో ఎస్సీ కార్పొరేషన్ ఎండీ లచ్చిరాం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జూలై నెల పింఛన్ డబ్బుల విడుదల

**నిజామాబాద్ అర్బన్:** జిల్లాలో ఆసరా పింఛన్ల పథకం ద్వారా వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికుల జీవన భృతి మే నెలకు సంబంధించిన పింఛన్ డబ్బులు విడుదల అయినట్లు డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు తెలిపారు. కొత్తగా 2200 ఆసరా పింఛన్లు, 1138 బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు పింఛన్లు, మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. పెన్షన్, జీవనభృతి వారి పింఛన్ ఖాతాల్లో జమ చేయ నున్నామన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఆధార్ నెంబర్, వేలి ముద్రలు కలిగి ఉన్నవారికి ఈనెల 24 నుంచి 28 వరకు తపాలా శాఖ సిబ్బంది, ఓపీపీల ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు బ్యాంక్ ఖాతాలు నమోదు చేసుకోని పింఛన్ దారులు తపాలా శాఖ కార్యాలయానికి వెళ్లి పింఛన్లు పొందాలని ఆయన తెలిపారు.

# సమస్యల నిలయంగా 43వ డివిజన్

◆ డివిజన్‌లో అధ్వానంగా రోడ్లు, డ్రైనేజీలు ◆ పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

**నిజామాబాద్ అర్బన్:** నగరంలోని 43వ డివిజన్ సమస్యల నిలయంగా మారింది. డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీ, సంజీవయ్య కాలనీ, పవన్ నగర్, గంజ్ రోడ్ కాలనీలు, ఇతర ప్రాంతాలు సమస్యలతో సతమత మవుతున్నాయి. డివిజన్ పరిధిలో రోడ్లు దారుణంగా ఉండగా, డ్రైనేజీల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. పారిశుద్ధ్య సమస్య సైతం డివిజన్ పరిధిలో అధికంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. నగరంలో వెనుకబడిన ప్రాంతమైన 43వ డివిజన్‌పై అటు పాలకులు, ఇటు కార్పొరేషన్ అధికారులు చిన్నచూపు చూపడం వల్లే డివిజన్ అభివృద్ధిలో వెనుకబడిందని డివిజన్ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అధ్వానంగా రోడ్లు, డ్రైనేజీలు**

డివిజన్ పరిధిలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులతో తవ్విన రోడ్లను సక్రమంగా పూడ్చకోవడంతో అవి గుంతలుగా మారాయి. వర్షాకాలం కావడంతో గుంతల్లో వర్షం నీరు నిండి అవి ప్రమాదకరంగా ఉంటున్నాయి. ఆ గుంతల్లో పడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. డివిజన్ పరిధిలో చాలా వరకు రోడ్లన్నీ గుంతలమయంగా మారి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. డివిజన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గుంతలతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. సంజీవయ్య కాలనీ, అంబేద్కర్ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ ఎప్పుడో పురాతన కాలంలో నిర్మించి ఉంది. దీంతో వర్షాకాలం వర్షం నీరు వెల్లక మురికి నీరు సైతం రోడ్లపై ప్రవహిస్తుండటంతో కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్ పరిధిలో ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి ఇబ్బందికరంగా ఉంది. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉన్నా ట్రాన్స్‌కో అధికారులు స్పందించడం లేదని స్థానికులు చెబుతున్నారు.



రోడ్లపైనే పేరుకుపోయిన చెత్తాచెదారం

**పారిశుధ్య సమస్య అధికం**

డివిజన్ పరిధిలో పారిశుధ్య సమస్య అధికంగా ఉంది. డివిజన్‌ల రోడ్లపైనే చెత్తా చెదారం వేస్తుండటంతో దుర్వాసన వస్తుందని కాలనీల ప్రజలు చెబుతున్నారు. చెత్త వేయడానికి కుండీలు లేక రోడ్లపైనే చెత్త వేయడం వల్ల ఈ పరిస్థితి ఉందని నిత్యం చెత్తను తొలగించాలని కోరుతున్నారు. డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలపై కార్పొరేషన్ అధికారులు, ఎమ్మెల్యే, మేయర్ స్పందించి అభివృద్ధి పనులు చేపట్టాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.



అధ్వానంగా మారిన డ్రైనేజీలు

**ఇప్పటివరకు 70లక్షలతో అభివృద్ధి పనులు..**



43వ డివిజన్‌లో ఇప్పటి వరకు రూ.70లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టాం. 9లక్షలతో పార్క్, 8లక్షలతో కంపౌండ్ వాల్, రూ.32 లక్షలతో డివిజన్‌లో రోడ్లు, రూ.25లక్షలతో కమ్యూనిటీ హాల్ భవనాలు నిర్మించడం జరిగింది. మరికొన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించాం. ఎమ్మెల్యే, మేయర్ సహకారంతో డివిజన్‌లో అభివృద్ధి పనులు చేస్తాం.

**- జి.సహదేవ్, 43వ డివిజన్ కార్పొరేటర్**

## ప్రారంభమైన జెండా జాతర

**నిజామాబాద్ కల్చరల్:** నగరంలోని జెండా బాలాజీ మందిర్‌లో బుధవారం వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య జెండా జాతర ప్రారంభమైంది. 15 రోజుల పాటు జరిగే జెండా జాతరలో భాగంగా బుధవారం ఆలయంలో జెండాకు వేదపండితులు వేదమంత్రాలు చదువుతు విశ్వక్ సేనా, స్వస్తీ పుణ్యాహవచనం, దేవతామూర్తుల ప్రతిష్టాపన పూజలు జరిపారు. అనంతరం వెంకటేశ్వర స్వామికి ఆలయ అర్చకులు వెలగలేటి నాగరాజ చార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు స్వామిని, జెండాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అజయ్ సంగ్వాయి, సంజు సంగ్వాయి, విజయ్‌సంగ్వాయి, కార్యనిర్వహణాధికారి శ్రీరాం రవీందర్‌గుప్త, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గోవధ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

**ఇందూరు:** గోవులను పండుగ పేరుతో దాడులు చేస్తూ వధించడం చట్టరీత్యా నేరమైనప్పటికీ కొంతమంది గోవధను చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్ రావ్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. గోవులను పండుగ పేరుతో వధించడం జరుగుతుందని మున్సిపల్ చట్టాల ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శంకర్, బీజేపీ యెండల సుధాకర్, రాజేశ్‌గుప్త, శ్యాం సుందర్, పల్నాటి గంగాధర్, మురళీదాస్, జి. సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కృషి

◆ సమస్యలు పరిష్కరిస్తా : ఎంపీ కవిత

**ఇందూరు:** జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీ కవిత అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఫండ్‌ను ఏర్పాటు చేశారన్నారు. న్యూ అంబేద్కర్ భవన్‌లో బుధవారం ప్రెస్‌క్లబ్, ప్రెస్ ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జర్నలిస్టుల కోసం సీఎం కేసీఆర్ వంద కోట్ల ఫండ్‌ను పెట్టారన్నారు. వారికి ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సేవలు అందేవిధంగా కార్డులను మంజూరు చేశారన్నారు. మొదట్లో కొంత ఆలస్యమైనా అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాల కేటాయింపు సీఎం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం 30 ఎకరాలను జర్నలిస్టుల కోసం కేటాయించారన్నారు. జిల్లాలో కూడా చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మండల స్థాయిలో ఫోటోగ్రాఫర్లకు తెలంగాణ జాగృతి తరపున అవార్డులు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన వారు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. ప్రెస్‌క్లబ్ మరింత అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధి కోసం తనతో పాటు స్థానిక శాసన సభ్యులు అవసరమైన నిధులు సమకూరుస్తామన్నారు. జర్నలిస్టుల వృత్తి కత్తిమీద సాము లాంటిదని నగర ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. వంద గొంతుకలు చేయని పనిని జర్న లిస్టులు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, నగర కార్పొరేటర్లు, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నరాల సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కత్తుల రాజేష్, వాగ్మారే సుభాష్, కోశాధికారి బాల్‌రాజు, ఉపాధ్యక్షులు సంజీవ్, రవి, ప్రసాద్, శ్రీకాంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులు, ప్రెస్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజ్‌కుమార్, వేణు, గౌరవ అధ్యక్షుడు గోవిందరాజు, ఫోటో గ్రాఫర్లు రతన్, రవి, రమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ కవిత


ప్రమాణ స్వీకారం చేస్తున్న ప్రెస్‌క్లబ్ నూతన కారవర్గ సభ్యులు

## చేనేత వృత్తికి పూర్వవైభవం తీసుకొస్తాం

◆ పద్మశాలీ కల్యాణ భవనానికి రూ.75లక్షలు కేటాయిస్తా
◆ ఆత్మీయ సమావేశంలో ఎంపీ కవిత

**ఇందూరు:** పద్మశాలీల కులవృత్తైన చేనేతకు పూర్వవైభవం తీసుకవచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో పద్మశాలీల సామాజికాభివృద్ధి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమంలో వెన్నంటి ఉన్న పద్మశాలీల పట్ల సీఎం కేసీఆర్‌కు ఎనలేని గౌరవం ఉందని తెలిపారు. ఉద్యమ సమయంలో సిరిసిల్లలో చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ఆదుకునేందుకు అప్పటి ఉధ్యమ నాయకుడు సీఎం కేసీఆర్ భిక్షాటన చేసి రూ.50లక్షలు జమ చేసి వారి కుటుంబాలకు అందజేశారన్నారు. ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త పద్మశాలీ కమ్యూనిటీ భవనాలకు నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. తన నియోజకవర్గంలోని మెట్‌పల్లి, జగిత్యాల, ఆర్మూర్, రాయకల్‌లలో కమ్యూనిటీ భవనాలకు ఎంపీ నిధులు మంజూరు చేశారన్నారు. జిల్లాకేంద్రంలో భారీస్థాయిలో కళ్యాణమండపం నిర్మిస్తే రూ.75లక్షలు ఎంపి నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమాన్ని 1969లో ఆచార్య కొండా లక్ష్మన్‌బాపూజీ ప్రారంభించారని పద్మశాలీ కులానికి చెందిన ఆయనను ఎప్పటికీ గుర్తించుకునేలా ఏర్పాటుచేసిన ఫారెస్టు కళాశాలకు ఆయన పేరును పెట్టామన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన నగర వాసి పద్మశాలీ శ్రీనివాస్‌కు ప్రభుత్వం ఆదుకుందని గుర్తుచేశారు. మంత్రి కేటీఆర్ ప్రతీ సోమవారం చేనేత దుస్తులు ధరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని తెలిపారు. దీనిని అనుసరించి యువత చేనేత దుస్తులు ధరించడం అలవాటు చేసుకున్నారని చెప్పారు. స్కూల్ డ్రెస్సులు పద్మశాలీలకే ఆర్డర్ ఇచ్చామన్నారు. రాబోయే బతుకమ్మలో చేనేత చీరలు నేయడానికి సిరిసిల్ల పద్మశాలీలకు ఇచ్చామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పద్మశాలి ఉధ్యమ సమయంలో ఇచ్చిన సహకారాన్ని మరువలేమన్నారు. ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త మాట్లాడుతూ ఎంపీ సహకారంతో నగరానికి ప్రత్యేక నిధు లు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆకుల సుజాత, ఫ్లోర్ లీడర్ మురళి, సంఘం నాయకులు బుజ్జ రాజేశ్వరి, లక్ష్మీ, చింత మహేశ్, రాజు, బిల్ల మహేశ్, ఈగ గంగారెడ్డి, దత్తాద్రి పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఎంపీ అభినందన

**నిజామాబాద్ అర్బన్:** 2016 సంవత్సరానికి గాను మోపాల్ మండలం కులాస్‌పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న విజయలక్ష్మి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైనందున బుధవారం జిల్లా కేంద్రంలో ఎంపీ కవిత ఆమెను అభినందించారు. సెప్టెంబర్ 5న ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా విజయలక్ష్మి అవార్డు అందుకోనున్నారు. ఈ మేరకు ఎంపీ కవిత విజయలక్ష్మిని అభినందించి జిల్లా పేరు జాతీయ స్థాయిలో నిలిపినందుకు ఆనందంగా ఉందన్నారు.

# సెప్టెంబర్ 25లోగా వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తి చేయకుంటే చర్యలు

◆ అధికారులకు ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశం

**నిజామాబాద్ అర్బన్:** జిల్లాలో అసంపూర్తిగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని సెప్టెంబర్ 25లోగా పూర్తిచేయాలని లేని పక్షంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్‌డీలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి హెచ్చరించారు. ప్రగతిభవన్‌లో వివిధ అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో సమావేశమయ్యారు. అక్టోబర్ 2లోగా జిల్లాను బహిరంగ మలవిసర్జన లేని జిల్లాగా ప్రకటించేందుకు నిర్దేశించినందున ప్రతీఒక్కరు లక్ష్యం మేరకు పనులు పూర్తిచేయాలన్నారు. పనుల ఆలస్యానికి కారణాలు చెబితే జిల్లా యంత్రాంగం పూర్తిసహకారం అందిస్తుందన్నారు. కానీ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి సోమవారం హెడ్‌క్వాటర్‌లో ఉండాలని ఆతర్వాత ఆయా గ్రామాల్లో పర్యటించాలని దానికి డీపీవో ప్రణాళిక తయారు చేయాలన్నారు. స్థలం ఉండి నిర్మించుకోవడం లేదని జాబితా నుంచి తొలగించి ఆ లబ్ధిదారుడు తిరిగి ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో వంద శాతం పూర్తిచేస్తే కార్యదర్శులకే మంచిపేరు వస్తుందని చెప్పారు. లక్ష్యం పూర్తి చేయడానికి కష్టపడి పనిచేయాలని అందులో ఏవైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. మారుమూల ప్రాంతం హయత్ నగర్‌లో కార్యదర్శి 96 శాతం పూర్తి చేశారని మహిళ కార్యదర్శి అయినప్పటికీ ఇంతటి ప్రగతి సాధించినందుకు కలెక్టర్ అభి నందించారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని మిగతా కార్యదర్శులు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో డీపీవో కృష్ణమూర్తి, డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

**సెప్టెంబర్ 15లోగా కస్టం మిల్లింగ్ రైస్‌లను పూర్తి చేయాలి**

జిల్లాలో రైస్‌మిల్లర్లు సెప్టెంబర్ 15లోగా కస్టం మిల్లింగ్ రైస్ సీఎంఆర్‌ను కేటాయించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో రైస్‌మిల్లర్లు అధికారులతో వచ్చే ఖరీఫ్ సీజన్ ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లాలో 2లక్షల 41వేల 999 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ మిల్లర్లు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 56వేల 772 మెట్రిక్ టన్నులు అందజేశారని మిగిలిన లక్ష్యం సెప్టెంబర్ 15లోగా పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నందున లక్ష్యం పూర్తి చేయని రైస్‌మిల్లర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. రైస్‌మిల్ వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన పక్షంలో సివిల్‌సప్లై అధికారులకు తెలియజేసి ఇతరుల రైస్‌మిల్లర్ల అంగీకారంతో సీఎంఆర్‌ను అందించేందుకు కృషి చేయాలన్నారు. రబీ సీజన్‌లో గన్నీబ్యాగులు తీసుకున్నవారు తిరిగి ఇచ్చేయాలన్నారు. ఖరీఫ్‌లో జిల్లాలో 2లక్షల ఎకరాల్లో వరి పంట వేస్తారని అంచనా ఉన్నట్లు అందుకు వరి ధాన్యం కొనేందుకు రైస్‌మిల్లర్లు సిద్దంగా ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సివిల్‌సప్లై అధికారులను ఆదేశించారు. అవసరమైన గన్నిబ్యాగులు, టార్పాయిన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. తేమను కొలిచే మిషన్లు కూడా సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కృష్ణప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు. రబీ సీజన్‌లో గన్నీ బ్యాగులు తీసుకున్నవారు తిరిగి ఇచ్చేయాలన్నారు. ఖరీఫ్‌లో జిల్లాలో 2లక్షల ఎకరాలలో వరి పంట వేస్తారని అంచనా ఉన్నట్లు అందుకు వరి ధాన్యం కొనేందుకు రైస్‌మిల్లర్లు సిద్దంగా ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సివిల్‌సప్లై అధికారులను ఆదేశించారు. అవసరమైన గన్నిబ్యాగులు, టార్పాయిన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. తేమను కొలిచే మిషన్లు కూడా సిద్దం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కృష్ణప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, హాజరైన అధికారులు

**బడి మానేసిన పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు**

జిల్లాలో ఆరు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బడి మానేసిన పిల్లల కోసం ప్రత్యేకంగా నగరంలోని ఖిల్లా హైస్కూల్‌లో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసినందున సం బంధిత అధికారులు ఆ పాఠశాలలో పిల్లలను చేర్పించే విధంగా కృషి చేయాలని కలెక్టర్ రవీందర్ రెడ్డి అధికారుల ను ఆదేశించారు. బుధవారం ఆయన చాంబ ర్‌లో పోలీస్, విద్యశాఖ, ఇతర అధికారులతో సమీక్షించారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నా మని, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించిన మరుక్షణమే అందులో చేర్పించాలన్నారు. పిల్లలు ఎంతవరకు చదువు మానేశారో వారికి పూర్తి శిక్షణ ఇచ్చి తదుపరి తరగతుల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. ఆ పాఠశాలలో వంద మందికి ప్రవేశం కల్పించి ఉచితంగా భోజన, వసతి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలీస్ శాఖ అమలు చేసిన ఆపరేషన్ ముస్కాన్‌లో గుర్తించిన పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించాలన్నారు. 11 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికల కోసం కస్తూర్బాలలో చేర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ విషయంలో అధికారులంతా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో నాంపల్లి రాజేష్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు ప్రతిష్ఠించాలి

◆ వాసవీ క్లబ్ ఇంటర్‌నేషనల్ అధ్యక్షుడు ఆది కేశవన్

**ఇందూరు:** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ అధ్యక్షుడు ఆది కేశవన్ అన్నారు. వాసవీ వనిత క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటరన్ నేషనల్ అధ్యక్షుడి పర్యటన సందర్భంగా నగరంలోని ఛత్రపతి హనుమాన్ మందిర్‌లో వాటర్ ట్యాంకు ప్రారంభం, మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదికేశవన్ చేతులమీదుగా వాటర్ ట్యాంకు ప్రారంభించి మట్టి గణపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతులు ప్రతిష్ఠించి పూజించడంతో వాతావరణ సమతుల్యాన్ని కాపాడవచ్చున్నారు. క్లబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ మనోజ్‌కుమార్, వనితక్లబ్ అధ్యక్షురాలు కట్కం కవిత, కార్యదర్శి కోట కల్పన, కోశాదికారి మామిడాల నిఖిత, క్లబ్ సభ్యులు శ్రీధర్, రమేశ్, బాలనర్సయ్య, డాక్టర్ భాగ్య లక్ష్మి, కోట బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మట్టి గణపతులు అందజేస్తున్న దృశ్యం

### 'మట్టిగణపతులనే పూజించాలి'

**నిజామాబాద్ కల్చరల్:** వినాయకచవితిని పురస్కరించుకుని మట్టిగణపతులనే పూజించాలని విద్యార్థులు మట్టిగణపతులను తయారుచేశారు. నగరంలోని శివాజీనగర్ రామక్రిష్ణ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు మట్టిగణపతులను బుధవారం తయారుచేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో భాగంగా గత మూడు సంవత్సరాలుగా మట్టి గణపతులను తయారుచేసి ఉచితంగా అందజేయడం జరుగుతుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఉపాధ్యాయులు గోవర్ధనం రామలక్ష్మి, సేనాపతి రుక్మిణి, శారద, ఎం.లలిత, అనుష, శారద, నీలిమ, సునిత, స్వప్న, చంద్రకళ, స్వప్న, ఉమా, సన్నిహిత్, బ్రహ్మం, నరేందర్, రమేశ్, శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### 'పర్యావరణాన్ని సంరక్షించాలంటే మట్టిగణపతులనే వాడాలి'

**నిజామాబాద్ కల్చరల్:** పర్యావరణాన్ని సంరక్షించాలంటే గణపతి పండుగలో గణపతిని మట్టిగణపతులను పూజించాలని హిందూవాహిని నగరంలో ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా హిందూ వాహిన పలు వీధులగుండా మట్టిగణపతులనే పూజించాలని నినాదాలు చేస్తూ ర్యాలీని చేశారు. ఈ కార్యక్రమంలో హిందు జనజాగృ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు మట్టి గణపతుల వితరణ

**ఇందూరు:** ధన్‌పాల్ లక్ష్మీబాయి, విఠల్‌గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం కిసాన్ క్లాత్ ఎంపోరియం ఎదుట మట్టి గణపతుల వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త ఒక ప్రకటనలో తెలిపారు.

### పలు పాఠశాలల్లో మట్టి గణపతుల తయారీ

**నిజామాబాద్ అర్బన్:** వినాయక చవితిని పురస్కరించుకొని పర్యా వరణాన్ని కాపాడేందుకు మట్టి గణపతులను ఉపయోగించాలని కోరుతూ బుధవారం పలు పాఠశాలల్లో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. నగరంలోని వర్నిరోడ్‌లోగల సేయింట్ జేవియర్స్ పాఠశాలలో విద్యా ర్థులు మట్టి గణపతులను తయారు చేసి ఇతర విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. మట్టి గణపతులను పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడగలమని పాఠశాల చైర్మన్ నర్సింగ్‌రావు అన్నారు. నగరంలోని ఖిల్లా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. ఉపాధ్యాయులు సాయిలు ఆధ్వర్యంలో మట్టి గణపతుల తయారీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి గంగాకిషన్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సేయింట్ జేవియర్స్‌లో మట్టి గణపతులు తయారు చేస్తున్న విద్యార్థులు

### పరిసరాల పరిశుభ్రతలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలి

◆ రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**ఇందూరు:** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడానికి ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని ఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ సాంబశివరావు అన్నారు. స్వచ్ఛ రైల్వే, స్వచ్ఛ భారత్ పక్షోత్సవాలను పురస్కరించుకొని బుధవారం రైల్వే రక్షణ దళం పోలీసులు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రైల్వేస్టేషన్‌లో జరిగిన కార్యక్రమానికి సమన్వయకర్తగా రైల్వేరక్షణ దళం (ఆర్‌పీఎఫ్) అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ సాంబశివరావు విచ్చేశారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్‌లోని పరిసరాలను గిరిరాజ్ కళాశాల, ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు, సంత్ నిరంకారి సమాజ్ సభ్యులతో కలిసి ఆర్‌పీఎఫ్ పోలీసులు చీపురులతో ఊడ్చారు. స్టేషన్ ఆవరణలో చెత్తను తొలగించారు. రైల్వే ప్రయాణికులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దేవగిరి ఎక్స్‌ప్రెస్, విశాఖ ఎక్స్‌ప్రెస్‌లలో ఆర్‌పీఎఫ్ సిబ్బంది బోగిలలోకి వెళ్లి రైళ్లలో పరిశుభ్రతను కాపాడాలని అవ గాహన కల్పించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని వివ రించారు. నిర్దేశిత చెత్త బుట్టీలలోనే చెత్తను వేయాలని సూచించారు. అనంతరం స్వచ్ఛభారత్ ఉత్సవాల సమన్వయకర్త ఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే వ్యవస్థ పరిశుభ్రంగా మారుతుందన్నారు. స్వీయ నియంత్రణతోనే స్వచ్ఛభారత్ కార్యక్రమం సఫలం చెందుతుందన్నారు. సమష్టిగా తమ పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే కాలనీ బాగుపడుతుందన్నారు. కాలనీలు బాగు పడితే గ్రామం పరిశుభ్రంగా ఉంచవచ్చున్నారు. ముందుగా ఆర్‌పీఎఫ్ సిబ్బందిచే స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రైల్వేస్టేషన్ మేనేజర్ బబ్లు మీనా, హెల్త్ అధికారి అశోక్‌కుమార్, ఆర్‌పీఎఫ్ సీఐ సరోజ్ కుమార్, హెల్త్ యూనిట్ వైద్యులు శ్రీకాంత్, ఆర్‌పీఎఫ్ ఎస్సై శంకర్, ఏఎస్సైలు రెహమాన్, ప్రభాకర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### నేడు సీపీఎస్‌పై సన్నాహక సమావేశం

**నిజామాబాద్ అర్బన్:** సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లాలో నిర్వహించే ఆందోళన కార్యక్రమాలపై గురువారం టీఎన్‌జీవోస్ భవన్‌లో సాయంత్రం 5గంటలకు సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెనిగళ్ల సురేష్, సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## 'నాటిన మొక్కలను సంరక్షించాలి'

**నిజామాబాద్ రూరల్:** మండలంలో హరితహారం కార్యక్రమం కింద నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో సంజీవ్ సూచించారు. మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతీ ఒక్క గ్రామంలో నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని సూచించారు. మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు వాటికి నీరు పోయాలన్నారు. మొక్కలను పశువులు తినకుండా వాటి చుట్టూ పటిష్టమైన ముళ్లకంచె ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడివో సంజీవ్. ఏపీవో డి.పద్మ, ఏపీఎం మహేశ్, మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ

### ఖరీఫ్‌లో రైతులకు మూడు కోట్ల పంట రుణాలు



-కె.నర్సయ్య విండో కార్యదర్శి మునిపల్లి

**ఆంధ్రజ్యోతి:** ఖరీఫ్‌లో ఎంతమంది రైతులకు పంట రుణాలు ఇచ్చారు ?

**విండో కార్యదర్శి:** ఈ సింగిల్‌విండో పరిధిలో 9వందల మంది రైతులకు రూ. 3కోట్ల 60లక్షల పంట రుణాలు ఇచ్చాం.

**ఆంధ్రజ్యోతి:** ఈ సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఖరీఫ్‌లో ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు?

**కార్యదర్శి:** ఈ సింగిల్‌విండో పరిధిలో మునిపల్లి, లక్ష్మాపూర్, నల్లగుట్ట, నడిమి తండా, లక్ష్మాపూర్‌తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పుమారు. 30వేల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నాం.

**ఆంధ్రజ్యోతి:** గత యేడాది ఖరీఫ్‌లో ఎన్ని క్వింటాళ్ళ ధాన్యాన్ని కొనుగోలు చేశారు?

**కార్యదర్శి:** గత ఏడాది సింగిల్‌విండో పరిధిలో 20వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. ప్రస్తుతం ఈ ఖరీఫ్‌లో 30 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం.

**ఆంధ్రజ్యోతి:** ఈ విండో పరిధిలో ఎంతమంది సభ్యులు ఉన్నారు? కొత్తగా చేరిన సభ్యులకు పంట రుణాలు ఇచ్చారా?

**కార్యదర్శి:** ఈ సింగిల్‌విండో పరిధిలో 2లక్షల 5వందల మంది సభ్యులు ఉన్నారు. కొత్తగా చేరిన పది మంది సభ్యులకు 7లక్షల పంట రుణాలను ఇచ్చాం.

## కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ

**ధర్పల్లి:** మండలంలోని దుబ్బాక గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి సర్పంచ్ శర్వన్ బుధవారం భూమిపూజ చేశారు. 5లక్షల నిధులతో నిర్మించే ఈ భవనం పూర్తయితే గ్రామస్థులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి వీలు కలుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టీచర్ నర్సయ్య, నూకల నర్సయ్య, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న సర్పంచ్

# అర్ధాంతరంగా అంగన్‌వాడీ భవన పనులు

◆ పిల్లలకు తప్పని ఇబ్బందులు ◆ పట్టించుకోని అధికారులు

జర దేఖో..

**జక్రాన్‌పల్లి:** మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో నిధుల కొరతతో అంగన్‌వాడీ భవనం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. గత రెండేళ్ల క్రితం ఈ భవనం పనులు చేపట్టగా నిధులులేక పనులు నిలిచిపోయాయి. వివరాల్లోకి వెళితే పాఠశాల ఆవరణలో బిఆర్‌జిఎస్ నిధులు 2లక్షలతో ఈ భవనం పనులను చేపట్టారు. ఈ నిధులతో కేవలం భీములు, స్లాబ్ పనులు పూర్తయ్యాయి. నిధుల కొరతతో ఇంకా చేపడుతున్న పనులు అర్ధాతరంగా నిలిచిపోయాయి. అంగన్‌వాడి పిల్లలకు సొంత భవనం లేకపోవడంతో పాఠశాల వరండాలో పాఠశాల టీచర్లు బోధిస్తున్నారు. వర్షం కురిస్తే అక్కడ చదువు చెప్పాలంటే ఇబ్బందులు పడుతున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ భవన నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేయించి ఈ భవన నిర్మాణ పనులు పూర్తిచేసి నూతన అంగన్‌వాడి భవనంలో పిల్లలకు చదువుచెప్పేలా చూడాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.



నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనం నిర్మాణం

## ఆటో బోల్తా.. ఇరువురికి గాయాలు

**డిచ్‌పల్లి:** డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్టపల్లి గ్రామ శివారులో సబ్‌స్టేషన్ నిర్మాణం వద్ద రోడ్డుపై సబ్‌స్టేషన్ పరికరాలను వేస్తుండటం వల్ల రోడ్డు ధ్వంసమై ఆటో బోల్తా పడిందని ఆటోడ్రైవర్ లోకసత్యనారాయణ విలేకరులకు తెలిపారు. ఈ ప్రమాదంలో తనతో పాటు మరో విద్యార్థికి గాయాల య్యాయని పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ నిర్వహకులకు రహదారిపై సామాగ్రిని వేయవద్దని విన్నవించుకుంటూ దురుసుగా మాట్లాడు తున్నారని వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గాయపడ్డ క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## 'సెప్టెంబర్ 1న సామూహిక సెలవు'

**ధర్పల్లి:** సెప్టెంబర్ 1న ప్రభుత్వ ఉద్యోగులు సామూహిక సెలవు దినంగా ప్రకటించాలని పీఆర్ టీయూ మండల అధ్యక్షుడు నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోగల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సెప్టెంబర్ 1 సామూహిక సెలవు పోస్టర్‌ను తహసీల్దార్ రమేష్ ఆవిష్కరించారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ నెల 1న సామూహికంగా సెలవు పత్రాలను అందజేసి విధులకు హాజరుకావద్దని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేసేంత వరకు ప్రభుత్వ ఉద్యోగులందరూ ఐక్యమత్యంగా ఉండి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులందరూ తమతమ పాఠశాలలకు సెప్టెంబర్ 1న సెలవు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సతీష్, ప్రసన్న, వెంకటేశ్వర్లు, శివకుమార్, కృష్ణ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 'వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి'

**సిరికొండ:** వినాయక ఉత్సవాలను ప్రజలు శాంతియతంగా జరుపుకోవాలని ఎంపీపీ బోయిడి మంజుల ప్రకాష్, జడ్పీటీసీ అయిత సుజా ఫిలీప్ కోరారు. బుధవారం సిరికొండ మండల ప్రజా పరిషత్ కార్యలయంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ పదకొండు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గణేష్ మండళ్ల నిర్వాహకులు చూసుకోవాలని వారు కోరారు. అధికారులు సైతం గ్రామాల్లోని ప్రజల్లో శాంతియుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు సూచించారు. ఎస్సై ఉపేందర్‌రావు మాట్లాడుతూ గ్రామాల్లోని యువకులు సామరస్యంగా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన వినాయక మండళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## 'మధ్యాహ్న భోజన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి'

**నిజామాబాద్ రూరల్:** మండలంలోని అన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఇంచార్జ్ ఎంఈవో రాజ గంగారెడ్డి సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యలయంలో నిజామాబాద్ రూరల్, మోపాల్ మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్వహించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలన్నారు. అవకతవకలకు పాల్పడకుండా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతీ రోజు ఎంతమందికి భోజనం పెడుతున్నారు, విద్యార్థుల సంఖ్య, పదార్థాల వివరాలు ఎస్ఎంఎస్ ద్వారా తనకు తెలిపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో రాజగంగారెడ్డి, ప్రధానోపాధ్యాయలు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో రూబెల్లా టీకాల పనితీరును పరిశీలన

**జక్రాన్‌పల్లి:** మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం తట్టు, రూబెల్లా టీకాల పనితీరును వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ హెలన్‌పాల్ పరిశీలించారు. బాలికలకు వేసిన టీకాల వివరాలను ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పాఠశాలలో బాలికలకు ఎంతమందికి ఈ టీకాలను వేశారు. తదితర అంశాలపై ఆరోగ్య సిబ్బందిని హెలన్‌పాల్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్, సీహెచ్‌వో రాజేశ్వర్, వైద్యాధికారి రఘువీర్ గౌడ్, సూపర్‌వైజర్లు సురేష్, సల్మాన్‌రాజ్, ప్రిన్సిపల్ స్వప్న పాల్గొన్నారు.



ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధులు

### రూబెల్లా వ్యాక్సిన్ వేసిన వైద్య సిబ్బంది

**డిచ్‌పల్లి:** రూబెల్లా వ్యాక్సిన్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి వ్యాధులు సంక్రమించవని తల్లిదండ్రులు ఇట్టి విషయంలో ఎలాంటి అపోహలు ఉన్నా విశ్వసించవద్దని ఇందల్వాయి వైద్యుడు డాక్టర్ శుభాకర్ పేర్కొన్నారు. రూబెల్లా వ్యాక్సిన్ ద్వారా ప్రాణాంతకమైన తట్టు వ్యాధులు విద్యార్థులకు సంక్ర మించవన్నారు. బుధవారం మండలంలోని మి ట్టపల్లి, రాంపూర్, మల్లాపూర్, నర్సింగపూర్, కమలా పూర్, సుద్దపల్లి పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు రూబెల్లా వ్యాక్సిన్, ఎంఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరోజినిదేవినాయుడు, మిట్టపల్లి హెడ్‌మాస్టర్ శంకర్‌రావు, అధ్యాపకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## సొసైటీ అభివృద్ధికి కృషి చేద్దాం: అధ్యక్షుడు గంగాప్రసాద్

**మోపాల్:** మోపాల్ సొసైటీ అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు గంగాప్రసాద్ పాలకవర్గానికి సూచించారు. బుధవారం మోపాల్ సొసైటీలో పాలకవర్గ సమావేశం అధ్యక్షుడు గంగాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధి చెందాలంటే అందరూ సహ కరించాలని కోరారు. రైతులు సొసైటీ నుంచి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించే విధంగా చూడాలన్నారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు గంగారెడ్డి, డైరెక్టర్లు డి.కిశోర్ రావు, శ్యామ ముత్యంరెడ్డి, ఉమాపతిరావు, సదా, గంగారెడ్డి, సాయిరెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, సొసైటీ కార్యదర్శి పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్టుమర్రి తండాలో ఘనంగా తీజ్ పండుగ

**సిరికొండ:** మెట్టుమర్రి తండాలో తీజ్ పండుగను గిరిజనులు తమ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఏడాదికోసారి శ్రామణ మాసం ముగియగానే పెళ్లికాని యువతులు కొత్తబుట్టల్లో గోధుమ గింజలు వేసి తోమ్మిది రోజుల పాటు భక్తి పారవశ్యంలో అత్యంత నిష్టతో పూజిస్తారు.ప్రతి రోజుల ఉపవాస ఉండినీళ్లు పోస్తు గోధుమలను పెంచుతారు. తోమ్మిది రోజుల్లో నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కెతావత్ మంజుల బాల్‌సింగ్, తండా పెద్దలు ఆజ్మీర జగన్, కెతావత్ స్వామి, మోత్యి, ఆజ్మీర బీక్య, కెతావత్ సోమ్త నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## టీయూలో రిజిస్ట్రార్‌కు సన్మానం

**డిచ్‌పల్లి:** టీయూలో ఇటీవలే రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫేసర్ విద్యావర్ధినిని జిల్లా ముదిరాజ్ సంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో రాజనీతిశాస్త్రం కోర్సును ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేయగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో వసుంధర, విఠల్, చంద్రశేఖర్‌గౌడ్, రవి పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు ఘన సన్మానం

**డిచ్‌పల్లి:** 15న ఆగస్టున ఉత్తమ ఎంపిడివోగా అవార్డు అందుకున్న ఎంపీడీవో సురేంధర్‌ను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సయ్య, నర్సయ్య, లక్ష్మీనారాయణ, నరహరి పాల్గొన్నారు.

## గన్నారంలో టీఆర్ఎస్ నూతన అధ్యక్షుడికి..

**డిచ్‌పల్లి:** ఇందల్‌వాయి మండల టీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన రమేశ్ నాయక్‌ను బుధవారం గన్నారం సచివాలయంలో గ్రామ సర్పంచ్ లావణ్య, వీడీసీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

## 'దొంగ చెరువు నిర్మాణానికి ఎమ్మెల్యేపై ఒత్తిడి చేయాలి'

**సిరికొండ :** దొంగచెరువు నిర్మాణానికి రైతులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌పై ఒత్తిడి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కేశ్‌పల్లి ఆనందర్‌రెడ్డి కోరారు. తూంపల్లి గ్రామ పరిదిలో గల దొంగచేరువును బుధవారం ఆనంద్‌రెడ్డి కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూస దేవరాజ్, ఉపసర్పంచ్ శివ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు లింబయ్య, గంగారాం, మల్లేష్‌గౌడ్, గ్రామస్థులు రాజేశ్వర్‌గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు బాగారెడ్డి, నక్క రాజేశ్వర్, మండల అధ్యక్షుడు లింబాద్రిగౌడ్ పాల్గొన్నారు.

## బీజేపీలోకి వందమంది టీఆర్ఎస్ కార్యకర్తల చేరిక

**డిచ్‌పల్లి:** చంద్రాయణ్‌పల్లి గ్రామ పరిధిలో గల త్రియంబక్‌పేట్ తాండాలో వందమంది టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ రూరల్ ఇన్‌చార్జి గడ్డం ఆనంద్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి బీజేపీ కండువాలు వేసి ఆనంద్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట బీజేపీ ప్రతినిధులు రాజన్న, సురేశ్, రవీందర్‌గౌడ్, పవన్ ఉన్నారు.

## 'పుస్తక పఠనంతోనే భాషపై పట్టు'

**బోధన్‌టౌన్:** విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేస్తే భాషపై పూర్తి స్థాయిలో పట్టు లభిస్తుందని బోధన్ ఎంఈవో శాంతకుమారి అన్నారు. పట్టణంలోని విజయసాయి ఉన్నతపాఠశాలలో బుధవారం ఆంగ్లభాష దినోత్సవం సందర్భంగా 'భాషపై పట్టు' అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠ్యపుస్తకాలతో పాటు జ్ఞానాన్ని పెంచే ఇతర పుస్తకాలను చదివి అనేక విషయాలను తెలుసుకోవచ్చన్నారు. ఎంఈవో విద్యార్థులు ఆంగ్లభాషపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఐఆర్.చక్రవర్తి, ఉపాధ్యాయులు శ్రీకాంత్‌గౌడ్, ప్రశాంతి, సాజుమన్, నీలిమ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్వ్యూ

## బస్సులు సమయపాలన పాటించేలా ప్రత్యేక చర్యలు



**భవభూతి, ఆర్టీసీ డిపోమేనేజర్, బోధన్**

**ఆంధ్రజ్యోతి:** బోధన్ డిపో పరిధిలోని బస్సులు సమయ పాలన పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి?

**డీఎం:** బోధన్ ఆర్టీసీ డిపో పరిధిలో బస్సులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం. సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

**ఆంధ్రజ్యోతి:** బోధన్ డిపో పరిధి నుంచి ఏఏ రూట్లలో బస్సులు నడుపుతున్నారు?

**డీఎం:** బోధన్ డిపో పరిధిలో నిజామాబాద్, బాన్సువాడ పట్టణాలకు ప్రతి 20 నిమిషాలకు ఒక పల్లెవెలుగు బస్సు సౌకర్యం ఉంది. దూర ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్‌లగ్జరీ బస్సులు కొనసాగుతున్నాయి.

**ఆంధ్రజ్యోతి:** బస్సుల కండిషన్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**డీఎం:** బస్సుల కండిషన్‌ను ఎప్పటికప్పుడు మెకానిక్‌లు పరిశీలిస్తున్నారు.కండిషన్ ఉన్న బస్సులను మాత్రమే నడిపేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే మా లక్ష్యం. - బోధన్‌టౌన్

### లెన్స్‌స్టోరీ

## ప్రమాదం జరుగకముందే స్పందించండి సారూ..



ఇంటిని తాకుతూ ప్రమాదకరంగా ఉన్న స్తంభం

**బోధన్‌టౌన్:** పాతబోధన్ పట్టణంలోని 23వ వార్డులో ఇంటికి తాకుతూ విద్యుత్ స్తంభం ఉండటంతో స్థానికులు భయాందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదం జరుగకముందే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# బురదరోడ్డుపై నడిచేదెలా?

### జర దేఖో!!



పాఠశాల ఎదుట బురదమయంగా ఇలా..

**రుద్రూరు:** మండల కేంద్రంలో ఇటీవలే మండలానికి మంజూరై కస్తూర్బా గాంధీ పాఠశాల అద్దె భవనం ఎదుట రోడ్డు బురదమయంగా మారడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు సైతం విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. అద్దెభవనం పాఠశాలలో తాగునీటి సమస్య ఉండటంతో వర్ని మండల కేంద్రం నుంచి తాగునీటిని కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారి విద్యార్థులు అవస్థల పాలవుతున్నారు. గుంతలమయమైన నీటిలో దోమలు నివాస కేంద్రాలుగా మారడంతో రోగాల బారిన పడుతున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బురదమైన రోడ్డుకు మరమ్మతులు చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు.

# 'చెరకు రైతులకు రుణామాఫీ అందేలా చూస్తా'



కులవృత్తులను పరిశీలిస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే షకీల్



సాలూరలో తిలకం దిద్దుతూ ఎంపీకి స్వాగతం పలుకుతున్న మహిళ

**బోధన్:** బోధన్ నిజాంషుగర్స్ పరిధిలోని చెరకు రైతులకు రుణమాఫీ కింద అందాల్సిన రూ. కోటి 25 లక్షలను త్వరలో అందేలా చూస్తానని ఎంపీ కవిత అన్నారు. బుధవారం మండలంలోని సాలూరలో 'మన ఊరు-మన ఎంపీ' కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చెరకు రైతులకు రావాల్సిన రుణమాఫీ గురించి సీఎం స్థాయిలో తాను వివరించానని ఆర్థికశాఖ నుంచి నిధులు మంజూరు కాగానే రైతులకు అందేలా చూస్తామన్నారు. హున్స, మందర్నా, ఖాజాపూర్ గ్రామాలకు ఉపాధి హామీ పథకం కింద ఒక్కో గ్రామంలో రూ.20లక్షలతో రోడ్లను వేయించనున్నట్లు తెలిపారు. సాలూరకు 50 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరయ్యాయని ఇవి కాకుండా అదనంగా మరో వంద ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సాలూర గ్రామాభివృద్ధికి సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి పలు అభివృద్ధి పనులను రూ.50లక్షల నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. బోధన్-సాలూర రోడ్డు విస్తరణకు రూ.25కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పీ కవిత, ఎమ్మెల్యే షకీల్, ఎమ్మెల్సీ వీజీగౌడ్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌పట్వారీ, మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య, ఎంపీపీ గంగాశంకర్, జడ్పీటీసీ అల్లె లావణ్య, సాలూర సర్పంచ్ సున్నంగంగామణి, సొసైటీ అధ్యక్షుడు రాజేశ్వర్, టీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

### అడుగడుగునా స్వాగతం

**ఎడపల్లి:** బోధన్ పర్యటనలో భాగంగా అటు వైపుగా వెళ్తున్న జిల్లా ఎంపీ కవితకు ఎడపల్లి మండలంలో జానకంపేట, ఎంఎస్సీఫారం, జంలంగేటు, సాటాపూర్‌గేటు, ఎడపల్లిలో ఘనంగా స్వాగతం పలికారు. సర్పంచ్‌లు లతాశ్రీ, సాయిలు, శంకర్‌నాయుడు, దశరథ్, సావిత్రిరవీందర్‌గౌడ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### సాలూరలో పాదయాత్ర..

**బోధన్:** బోధన్ మండలం సాలూరలో బుధవారం ఎంపీ కల్వకుంట్ల కవిత మన ఊరు-మన ఎంపీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి పాదయాత్ర చేపట్టారు. గ్రామానికి వచ్చిన ఆమె బలహీనవర్గాల కాలనీలో పాదయాత్ర చేపట్టారు. ఎంపీ పాదయాత్రకు రావడంతో కాలనీ మహిళలు మంగళహారతులతో స్వాగ తం పలికారు. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అన్ని వర్గాల ప్రజల తో మాట్లాడుతూ పాదయాత్ర చేపట్టారు. ఆమె వెంట ఎమ్మెల్యే షకీల్, ఎమ్మెల్సీ వీజీగౌడ్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌పట్వారీ, స్థానిక నేతలు బుద్దెరాజేశ్వర్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వినతుల వెల్లువ..

**బోధన్‌రూరల్:** ఎంపీ కవితకు బుధవారం విన తులు వెల్లువెత్తాయి. బోధన్‌లో లయన్స్‌క్లబ్ సభ్యులు ఎంపీ కవితను కలిసి వృద్ధాశ్రమం, అనాథాశ్రమం నిర్మాణానికి నిధులను కేటాయించాలని విన్నవించారు. బోధన్‌లో మున్నూరుకాపుల భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని, ఐకేపీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టం తెవాలని డప్పు, చెప్పు కళాకారులకు రెండువేల రూపాయల పింఛన్ ఇప్పించాలని టీఎమ్మార్పీఎస్ నేతలు ఎంపీ కవితకు వినతిపత్రంఅందజేశారు.

## 'ఫ్లెక్సీలు ధ్వంసం చేసే నీచ రాజకీయాలు చేయం'

**ఎడపల్లి:** రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు ధ్వంసం చేసే నీచ రాజకీయాలు చేయడం తమపార్టీకి అలవాటు లేదని మండల టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు దేరడిశ్రీరాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన విషయంలో తమ పార్టీపై దుమ్మెత్తిపోయడం సరి కాదన్నారు. ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తున్న టీఆర్ఎస్‌పై ఆరోపణలు పని కట్టుకుని కొంతమంది నాయకులు చేస్తున్నారన్నారు. ఎడపల్లి సర్పంచ్ శంకర్‌నాయుడు, టీఆర్ఎస్ నాయ కులు గడ్డంశ్రీనివాస్, రవీందర్‌గౌడ్, ముస్తాక్, అహ్మద్, మహబూబ్, కేసరి రమణ, గౌస్, ఇమ్రాన్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

## 'మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి'

**ఎడపల్లి:** గ్రామాల్లో పొదుపుసంఘాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ఐకేపీ బోధన్ ఏరియా కోఆర్డినేటర్ రాచయ్య అన్నారు. బుధవారం మండల ఐకేపీ కార్యాలయంలో జిల్లా9వ మహాజనసభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మహిళ సంఘాలు తీసుకుంటున్న రుణాలను సకాలంలో చెల్లించాలని వాటిని సద్వినియోగపర్చుకుని ఆర్థికంగా పురోగతి చెందాలన్నారు. ఎడపల్లి ఐకేపీ ఏపీఎం సాయిలు, సీసీలు భాస్కర్, సాయిలు, వినోద్, పాండు, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## 'మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం'

**నవీపేట:** మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ మండలంలోని జన్నేపల్లి ఎస్ఎస్ఆర్ పాఠశాలలో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. వినాయక చవితిని పురస్కరించుకుని ప్రతిఇంట్లో మట్టిగణపతిని పూజించాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతారని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల డైరెక్టర్ మారయ్యగౌడ్, కరస్పాండెంట్ హరితమారయ్యగౌడ్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తహసీల్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

**వర్ని:** మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాలలో పాఠశాలలు, బస్టాండ్, దేవాలయాల సమీపంలో వైన్స్‌షాపులు, కల్లుదుకాణాలు, బెల్టుషాపులు నిర్వహణతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణ, సంజయ్, రాజు, స్వప్న, స్వాతి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## రుద్రూరు అంగన్‌వాడీ కేంద్రంలో సోషల్‌ఆడిట్

**రుద్రూరు:** మండల కేంద్రంలోని స్థానిక పోలీసుస్టేషన్ సమీపంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం సోషల్‌ఆడిట్ నిర్వహించారు. ఈసందర్భంగా సోషల్ ఆడిట్ అధికారి, డీఆర్‌పీ గంగారాజు బాలింతలు, గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందుతుందా? లేదా? అనే విషయాలపై ఆరా తీశారు. పలు అంశాలపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, ఎంపీటీసీ తోటవిజయలక్ష్మీ పాల్గొన్నారు.

## అంబం అంగన్‌వాడీ కేంద్రంలో పేలిన కుక్కర్

**ఎడపల్లి:** మండలంలోని అంబం గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం కుక్కర్ ప్రమాదశాత్తు పేలింది. అక్కడ పని చేసే సిబ్బంది స్టవ్‌పై కుక్కర్‌లో వంటచేస్తుండగా పిల్లల కోసం బయటకు వెళ్లారు. ఇంతలో కుక్కర్ పేలడంతో భీకరమైన శబ్దం వచ్చింది. అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆనందిని అక్కడికి చేరుకుని అంగన్‌వాడీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలే అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులను ఇతర అంగన్‌వాడీ కేంద్రంలో విలీనం చేశామని కేవలం గర్భిణీలు, బాలింతల కోసం ఈ కేంద్రంలో వంటలు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. గత రెండురోజుల క్రితం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ విద్యార్థి తండ్రి అంగన్‌వాడీలో జరుగుతున్న నిర్లక్ష్యం, అవకతవకలపై ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు మంగళవారం ఐసీడీఎస్ పీడీ స్రవంతి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి మెమో జారీ చేయాలని ఆదేశించింది. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తీరుపై పర్యవేక్షణ లోపం ఉందని స్థానికులు పీడీకి ఫిర్యాదు చేశారు.

## రైతులకు హరితహారం మొక్కల పంపిణీ

### ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మొక్కలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోటగిరి:** మండలంలోని కల్లూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మూలనపడేసిన మొక్కలను బుధవారం ఎంపీడీవో అతరుద్దీన్ రైతులకు పంపిణీ చేశారు. హరితహారం అమలు తీరు ఇదేనా అనేకథనం 'ఆంధ్రజ్యోతి' మినిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు కల్లూర్ గ్రామఫీల్డ్ అసిస్టెంట్ గంగారాంపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసును జారీ చేశారు. అనంతరం ఎంపీడీవో రైతులకు మొక్కలను అందజేశారు. ఏపీవో రమణపాల్గొన్నారు.

## కస్తూర్బాలో దరఖాస్తుల ఆహ్వానం

**ఎడపల్లి:** మండల కేంద్రంలోని మైనారిటీ కస్తూర్బా బాలికల పాఠశాలలో ఖాళీసీట్ల భర్తీకి విద్యార్థినుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దీపిక ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లోని 6,7, 8 వతరగతులలో 28ఖాళీలను నెలా ఖరులోగా భర్తీ చేస్తు న్నట్లు ఆమె తెలిపారు.

# 'ఎంపీటీసీలకు నిధులను కేటాయించాలి'

**బోధన్‌రూరల్:** ఎంపీటీసీలకు నిధులు కేటాయించాలని బోధన్ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గంగా శంకర్ ఎంపీ కవితను కోరారు. బుధవారం బోధన్ మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీ కవితతో పాటు ఎమ్మెల్యే షకీల్, ఎమ్మెల్సీ వీజీగౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యా శాఖ, వైద్యశాఖ, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ పథకాలపై సమీక్షా కొనసాగింది. మూడున్నర ఏళ్ల కాలంలో ఎంపీటీ సీలు, జడ్పీటీసీ వ్యవస్థ నిర్వీర్యమైందని నిధులు లేవని ఎంపీపీ గంగాశంకర్ ఎంపీకి విన్నవించారు. మండలంలోని విద్యాశాఖ పనితీరుపై ఇన్‌చార్జ్ ఎంఈవో శాంత కుమారి ప్రగతి నివేదిక అందజేశారు. మిషన్ కాకతీయ కింద ఖండ్‌గావ్ చెరువు ప్రారంభం కాకపోవడంపై సర్పంచ్ ఫిర్యాదు చేయగా కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఎంపీ కవిత సబ్‌కలెక్టర్‌ను ఆదేశించారు. మిషన్ భగీరథపై నియోజకవర్గస్థాయిలో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని ఎంపీ కవి త అన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాల్లో సబ్‌సెంటర్‌లో అందుబాటులో ఉండాలని ఎంపీ సూచించారు. పెగడాపల్లి పీహెచ్‌సీ నిర్మాణం జరిగిన వైద్యులు లేరని ఎంపీపీ ఎంపీకి ఫిర్యాదు చేశారు. సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్, జడ్పీటీసీ లావణ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.